# మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు

తటవర్తి వీరరాఘవరావు



బ్రహ్మర్షి పత్రీజీ దివ్య ఆశీస్సులతో....

# మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు



**రచన & ప్రచురణ : బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు**

మొదటి ముద్రణ : జూన్, 2025

ప్రతులు : 2,000

**వెల : రూ.100/-**

**పుస్తకముల కొరకు :-**

**తటవర్తి వీరరాఘవరావు,**


**తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.**

**సెల్ : 94901 71853, 9440309812**

# తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) జ్ఞానమాల | - | రూ.70/- |
| 3) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 4) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 5) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 6) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 7) పంచకోశాలు | - | రూ.60/- |
| 8) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 9) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 10) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |

పుస్తకముల కొరకు : **తటవర్తి వీర రాఘవరావు**, తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్: 9440309812,



# ధ్యానం చేసే పద్ధతి
# శ్వాస మీద ధ్యాస



ఎవరికి తగిన సుఖాసనంలో వారు హాయిగా కూర్చుని... చేతులు రెండూ కలిపి... కళ్ళు రెండూ మూసుకుని... ప్రకృతి సహజంగా జరుగుతోన్న ఉచ్ఛ్వాస, నిశ్వాసలను గమనిస్తూ వుండాలి!

మధ్యమధ్యలో అనేకానేక ఆలోచనలు వస్తున్నా వాటిని ఎప్పటికప్పుడు 'కట్' చేస్తూ... మళ్ళీ, మళ్ళీ శ్వాస మీదకే... ధ్యాస మరల్చుతూ వుంటే.. క్రమక్రమంగా... ఆలోచనా రహిత స్థితి కలుగుతుంది.... చిత్తవృత్తులు నిరోధించబడతాయి... మనస్సు నిర్విషయం, శూన్యం అయిపోతుంది. మనస్సు శాంతిస్తుంది. ఇదే ధ్యాన స్థితి.

ఈ ఆలోచనా రహిత స్థితిలో కలిగే అనేకానేక శారీరక, నాడీ మండల, ఆత్మానుభవాలను గమనిస్తూ వుండాలి. ఆ స్థితిలో విశ్వమయ ప్రాణశక్తి. అపారంగా శరీరంలోకి ప్రవేశించి నాడీమండలాన్ని శుద్ధి చేస్తుంది. ఆ శక్తి వల్ల రోగాలన్నీ తగ్గుతాయి. నాడీమండలశుద్ధి వల్ల కర్మలు పోతాయి.

ప్రతిరోజూ ఎవరి వయస్సు ఎంతుంటుందో... కనీసం అన్ని నిమిషాలు... తప్పనిసరిగా... రోజుకి రెండు సార్లుగా... ధ్యానం చెయ్యాలి.

# "కబీర్ సందేశం"

కబీరు ఏమన్నారంటే **"జీవించడం కంటే మరణించడం మేలు. ఎవరైతే మరణించక ముందే మరణిస్తారో వారే అమరులు".** అని చెప్పడం జరిగింది.

ఎవరు మరణించక ముందే మరణిస్తారు అంటే? ఆత్మ జ్ఞానే మరణించక ముందే మరణిస్తాడు. అంటే మరణించిన తర్వాత ఏం జరుగుతుందో తెలుసుకుంటాడు. మరణించిన తర్వాత ఏం జరుగుతుందో తెలుసుకోకపోతే జ్ఞానం లేనట్టే లెక్క. జ్ఞానం ఉన్నవాడు కనిపించని వాటి గురించి తెలుసుకోవడానికే ఎక్కువ ప్రయత్నం చేస్తాడు. జీవించి వున్నప్పుడు కనిపించేవే తెలుస్తాయి కాని కనిపించనివి తెలియవు. కనిపించనివి అంటే?

- మరణించిన తర్వాత శరీరం ఉండదు, ఆత్మ ఉంటుంది. కానీ ఆత్మ కనిపించదు.
- ఆ లోకాలు కనిపించవు.
- అక్కడ ఉండే మాస్టర్లు కనిపించరు.
- ఆ లోకాల్లో జరిగేది కనిపించదు.
- అక్కడ జరిగే కౌన్సిలింగ్‌లు తెలియవు.
- జీవించి ఉన్నప్పుడు మానవులు చేసిన కర్మలన్నీ ఆకాశిక్ రికార్డ్స్‌లో రికార్డు అయి ఉంటాయి, అవీ కనిపించవు.
- మళ్లీ  కొత్త జన్మ ఎలా తీసుకుంటారు? అన్నది తెలియదు.
- జన్మ తీసుకునేటప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారో! అవీ తెలియవు.
- అంతేకాదు ఎటువంటి కర్మలు చేసినవాడు ఎటువంటి లోకానికి చేరుకుంటాడో తెలియదు.

అంతేకాదు సృష్టి సిద్ధాంతాలైన 1) ఆత్మ సిద్ధాంతం, 2) పునర్జన్మ

సిద్ధాంతం, 3) కర్మ సిద్ధాంతం, 4) పురోగమన సిద్ధాంతం, 5) యోగ సిద్ధాంతం, 6) అనేకానేక సిద్ధాంతాలు తెలియవు.

అలాగే జ్ఞానికి సృష్టి ధర్మాలు తెలుస్తాయి, ధర్మంగా జీవిస్తారు.

"జీవించి ఉన్నప్పుడు దేహం నేను అనుకుంటూ దేహ సంబంధమైన పనులే చేస్తాడు. కానీ చనిపోయినప్పుడు స్పష్టంగా తెలుస్తుంది దేహం నేను కాదని". కారణం దేహాన్ని ఇక్కడే వదిలేస్తాడు, దేహాన్ని కుటుంబ సభ్యులు దహనం చేస్తారు. అప్పుడు సహాయకుల కూడా ఆత్మ అయిన వీడు పైలోకానికి వెళ్తాడు. అప్పుడు బాగా అర్థమవుతుంది, **"ఇప్పటి దాకా ఏ దేహం నేనని భావించాడో ఆ దేహం నేను కాదు అన్నది చాలా స్పష్టంగా అర్థమవుతుంది".**

అప్పుడు అనుకుంటాడు "ఈ దేహం కోసం నా జీవితాన్ని వృధా చేసుకుని ఆస్తులు, భూములు, డబ్బు, బంగారం సంపాదించుకున్నాను. పిల్లల్ని, బంధువుల్ని, స్నేహితుల్ని, ఎంతో మందిని సంపాదించుకున్నాను, ఎన్నో వ్యాపారాలు చేసి సంపాదించుకున్నాను కానీ చనిపోయాక ఒక్కటి కూడా.. కూడా రాలేదు అని ఆశ్చర్యపోతాడు".

ఇన్ని సంవత్సరాలు రాత్రి, పగలు కష్టపడి సంపాదించినవన్నీ వదిలేయవలసిందేనా? ఒక్కటీ నా కూడా రాదా? ఎంత నష్టపోయాను? ఎంత జీవితం వృధా చేసుకున్నాను? ఒక జన్మే వృధా చేశాను అనుకుంటాడు. పొందిన అవకాశాన్ని చేయి జార్చుకున్నానే! ఎంత తెలివి తక్కువ వాడిని అని పైన ఎంతో బాధపడతాడు.

22 సంవత్సరాల క్రితం పత్రి గారి పరిచయం అయినప్పుడు ఆయన నువ్వు దేహం కాదు ఆత్మ అన్నారు, అప్పుడు అర్థం కాలేదు. కానీ ఆయన గొప్పవాడు  కాబట్టి దాన్ని బాగా అధ్యయనం చేశాను. ఆయన చెప్పింది కరక్టా? కాదా? అని. ఎన్నో పుస్తకాలు, ఉపనిషత్తులు భగవద్గీత లాంటివి చదివాను, ఇంకా కొంతమంది గొప్పవాళ్ళ సందేశాలు విన్నాను. అప్పుడు పత్రిగారు చెప్పింది సత్యము అన్నది అర్థమైంది.

మరి నేను ఆత్మ అవుతే నాకు ఉపయోగపడేది ఏంటి అని ఆలోచిస్తే! జ్ఞానమే నాకు లాభిస్తుంది అని అర్థమైంది. అప్పటి నుంచి జ్ఞానం సంపాదించు కోవడం మీద దృష్టి పెట్టాను. పత్రిగారు ఇంకొకటి చెప్పారు "పంచింది పెంచబడుతుంది అని". అంటే నేను సంపాదించుకున్న జ్ఞానాన్ని పంచుతూ ఉంటే ఆ జ్ఞానం ఇంకా బాగా పెరుగుతుంది అని అర్థం చేసుకున్నాను. అప్పటినుంచే ఈ ధ్యానాన్ని, జ్ఞానాన్ని పంచడం మొదలుపెట్టాను.

పత్రిగారు ఈ ధ్యానాన్ని, జ్ఞానాన్ని పంచుతున్నారు కాబట్టే ఆయన అంత గొప్పవాడయ్యాడు అన్నది అర్థం చేసుకున్నాను. నేను కూడా ఈ రెండు పనులు చేస్తే చాలా గొప్పవాడిని కావచ్చు అన్నది అర్థమై అప్పటి నుంచి ధ్యానం, జ్ఞానం ప్రచారం చేస్తున్నాను.

అందుచేత ఆత్మ జ్ఞాని యొక్క ప్రవర్తన ఎలా ఉంటుంది? అన్నది తెలుసుకుందాం.

❊ ఆత్మజ్ఞాని జీవించి ఉన్నప్పుడు శరీరం కంటే ఆత్మకు ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తాడు. అంటే ఈ దేహాన్ని దేహ సుఖాలకు, దేహ లాభాలకు ఉపయోగించడు. దేహాన్ని ఆత్మకు లాభించే పనులు చేయడానికి అంటే ధ్యాన సాధన చేయడానికి, జ్ఞాన సంపాదనకు, ఆత్మజ్ఞానం సంపాదించుకునే పుస్తకాలు చదవడానికి, అలాగే ఆత్మజ్ఞానులతో సాంగత్యం చేయడానికి ఉపయోగిస్తాడు.

ఇప్పుడు నేను అన్ని ఊళ్ళు తిరగడంలో ఇంకో ఉద్దేశం ఉంది. జ్ఞానాన్ని పంచడం వల్ల పెంచబడుతుంది అన్నది ఒక ఉద్దేశ్యం అయితే, రెండో ఉద్దేశ్యం అలా తిరిగేటప్పుడు ఎంతో మంది సీనియర్ మాష్టర్లని కలవడం, వాళ్ళతో మాట్లాడడం వల్ల నేను ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు అన్నది అర్థమయింది. ప్రతి ఒక్కరి నుంచి నేర్చుకోవాలి అని పత్రి గారు చెప్పారు. అందుకే వాళ్ళ అనుభవాల నుండి కూడా ఎన్నో నేర్చుకుంటూ ఉంటాను.

❊ ఆత్మజ్ఞాని తన దేహాన్ని ఆత్మ సేవలు చేయడానికే ఉపయోగిస్తాడు. ప్రతి ఒక్కరికీ ఎన్నో వనరులు ఉన్నాయి. డబ్బే కాదు  సమయం, వాక్కు, పని చేసే శక్తి, ఆలోచించే శక్తి ఇలాంటి విలువ కట్టలేని శక్తులు ఎన్నో ఉన్నాయి.

**"మరి మరణించక ముందే మరణించినవాడు ఇవన్నీ దేహానికి కాకుండా ఆత్మ లాభం కోసం ఉపయోగిస్తాడు".**

అదే పని మేము చేస్తున్నాం. మీరు గమనిస్తే నేను యాసిడ్ నోట్లో పోసుకున్నప్పుడు ఎంతో దారుణమైన పరిస్థితిలో ఉన్నాను. అయినా కూడా నెలలోనే మళ్లీ క్లాస్ చెప్పాను. నా వాయిస్ కూడా ముందులా రాలేదు. అయినా సరే భీమవరం 3 రోజుల క్లాస్ చెప్పాను. ఎందుచేతంటే! వచ్చిన అవకాశాన్ని వృధా చేసుకోకూడదు. ఎంతో కొంత ఆత్మ లాభానికి ఉపయోగించాలి అనే ఉద్దేశ్యమే.

నాకు ఓపిక లేదు, వయసు పెరిగిపోయింది, హాయిగా రెస్ట్ తీసుకుంటాను అంటే కుదరదు. నేను రెస్ట్ తీసుకోవడానికి భూమి మీదకి రాలేదు. పత్రిగారు ఆఖరి క్షణాల్లో కూడా లధక్ వెళ్లి వచ్చారు. అందరూ ఈ పరిస్థితిలో ఎలా వెళ్తారు? అన్నా వినలేదు. చెయ్యవలసింది చేయాల్సిందే అని చెప్పి వెళ్ళి వచ్చారు. కొద్ది రోజులకే ఆయన నిష్క్రమించారు. అందుకే అందరికీ ఆయనే ఆదర్శం. శరీరంలో ఓపిక ఉన్నంతవరకు ఆత్మకు లాభించే పనులే చేయాలి.

అందుచేత ముందు నేను దేహం కాదు, నేను ఆత్మను అన్నది నిర్ధారణ చేసుకోవాలి. ఇది ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ వుండాలి. ఎందుకంటే అందరూ మాయా ప్రపంచంలో ఉన్నారు.  మాయా ప్రభావం మీ మీద పడితే దారి తప్పుతూ ఉంటారు, ఎన్నో చేయకూడని పనులు చేస్తూ ఉంటారు. కనుక ఆ మాయ నుండి బయట పడాలి అంటే దానికి ధ్యాన సాధన ఒక్కటే మార్గం.

## మరణించిన తరువాత జరిగేది తెలుసుకుంటే?

- **ముఖ్యంగా నేను మరణించను, నాకు చావు లేదన్నది స్పష్టంగా అర్థమవుతుంది.**
- **మరణించిన తర్వాత కూడా నేను వుంటాను అన్నది అర్థమవుతుంది.**
- **అందువల్ల మరణ భయం పోతుంది. మరణించిన వారి గురించి కూడా బాధపడరు, ఏడవరు.**

**శ్రీ కృష్ణ భగవానుడు గీతలో చెప్పినది అర్థం చేసుకుంటారు.**

**శ్లో॥ అశోచ్యా నన్వశోచ స్త్వాం ప్రజ్ఞావాదాంశ్చ భాషచే ।**
**గతాసూ నగతాసూశ్చ నానుశోచన్తి పండితాం ॥ (భ.గీ.2-11)**

తా:- ఓ అర్జునా! నీవు శోకింప తగని వారిని గూర్చి శోకిస్తున్నావు. పైగా తెలివైన వాడిలా మాట్లాడుతున్నావు. పండితులు మరణించినవారి గురించి కానీ, జీవించి వున్న వారి గురించి గానీ ఎప్పుడూ దుఃఖించరు.

మరణించిన తర్వాత ఏమి జరుగుతుందో తెలుసుకుంటే వారి జీవితం పూర్తిగా మారిపోతుంది. వారి ప్రవర్తన, పనులు, మాటలు అన్ని మారిపోతాయి. వారు సరైన జీవితం జీవిస్తారు, భూమి మీద ఎలా జీవించాలో అలా జీవిస్తారు.

**"మరణించక ముందే మరణించిన వారు సమయాన్ని వృధా చేయరు",** ఎందుకంటే? **"వారు ఈ భూమి మీద ఉండే జీవితం చాలా స్వల్పమని తెలుసుకుంటారు".**

మరణించిన తర్వాత జరిగేది మనం తెలుసుకోవడానికే పూర్వీకులు కొన్ని ఆచారాలు ప్రవేశ పెట్టారు. వాళ్లు ప్రవేశపెట్టిన ప్రతి దానికి కూడా ఒక అంతరార్థం ఉంటుంది. దాన్ని మనం తెలుసుకునే ప్రయత్నం చెయ్యాలి. మీరు చూడండి క్రైస్తవులు కానీ, మహమ్మదీయులు కాని చనిపోతే ఇంక జీవితం లేదనుకుంటారు, ఇంక జన్మలు లేవు అనుకుంటారు. కానీ హిందూ మతంలో అలా కాదు.

మనిషి చనిపోయాక, శరీరాన్ని దహనం చేసినా కూడా వాడింకా ఉంటాడు, వాడికి ఇంకా జీవితం ఉంది, నశించింది శరీరమే కాని ఆత్మ ఉంటుంది అని తెలియచేయడానికి కర్మకాండలు ప్రవేశపెట్టారు. అందుకే చూడండి ఎవరినైనా

ఈ కర్మ కాండలు, దానధర్మాలు ఎందుకు చేస్తున్నారు అంటే? ఇవన్నీ చేస్తే చనిపోయిన వాడి ఆత్మ ఊర్ధ్వ లోకాలకు చేరుకుంటుందని చెప్తూ ఉంటారు.

అంటే ప్రతి ఒక్కరూ కూడా ఊర్ధ్వ లోకాలు చేరుకోవాలి. వారు చేసే కర్మలను బట్టే గొప్ప లోకాలు చేరుకుంటారు అని అర్థం అవడం కోసమే అటువంటి ఆచారాన్ని పూర్వీకులు ప్రవేశపెట్టారు.

కనుక అసలు ఊర్ధ్వ లోకాలు అంటే ఏంటి? ఊర్ధ్వ లోకాలకి వెళ్తే ఏం జరుగుతుంది? అక్కడికి వెళ్ళాలంటే అసలు భూమిమీద ఏం చేయాలి? అన్నది తెలుసుకోవాలి. అంతేకానీ దాన్నేదో ఆచారంగా ఆచరించి వదిలేయడం కాదు.

ఇది చనిపోయిన తర్వాత వాళ్ళకి స్పష్టంగా అర్థమవుతుంది. **"ముఖ్యంగా చేసిన కర్మలను బట్టే వాళ్ళని తీసుకు వెళ్ళబడే లోకాలు ఆధారపడి ఉంటాయని తెలుసుకుంటారు"**. మరి ఇవన్నీ మనకి జీవించి ఉన్నప్పుడే అర్థం కావడానికే ఇటువంటి ఆచారం ప్రవేశపెట్టారు.

అందుకే పత్రి గారు కర్మకాండలు చేయడం వల్ల వచ్చేది ఏమీ లేదు. కానీ మరణించిన తర్వాత జరిగేది తెలుసుకొని, దానికి అనుగుణంగా నీ జీవితం మార్చుకుంటే అప్పుడు ఊర్ధ్వలోకాలు అంటే జనాలోకం పైన ఉండేటువంటి మహాలోకము, తపోలోకము, సత్యలోకం చేరుకుంటావు అని చెప్పారు. దానికి ధ్యాన సాధన, జ్ఞాన సంపాదన రెండు చెయ్యాలి. అలా చేసినవాడు గొప్ప లోకాలకు వెళ్తాడు, గొప్ప స్థితి పొందుతాడు అన్నారు. అంతేకాదు వారు చేసే సాధనల వల్ల అమరత్వం కూడా పొందుతారు.

అంతే కాదు ఆలోచిస్తే మీకు బాగా అర్థమవుతుంది. భూమ్మీద జీవితకాలం కష్టపడి సంపాదించింది ఒక్కటి కూడా చనిపోయిన తరువాత రాదు, ఒక్కటి కూడా మీకు ఉపయోగపడదు. పదవులు, సంపదలు, భోగ భాగ్యాలు ఏవీ కూడా రావు, మిమ్మల్ని ఊర్ధ్వ లోకాలు చేర్చగలిగేది ఆత్మజ్ఞానం ఒక్కటే. అది ఒక్కటే కూడా వస్తుంది అన్నది తెలుసుకోవాలి.

మానవులు ఎంతసేపు ఎలా సంపాదిద్దాం? ఎంత సంపాదిద్దాం? ఎలా ఎంజాయ్ చేద్దాం? ఎంత దర్జాగా గడుపుదాం? అది చూద్దామా? ఇక్కడికి వెళ్లి ఇది చూద్దామా? ఏ పుణ్యక్షేత్రానికి వెళ్దాం? అని ఆలోచిస్తారు. కానీ ఇవన్నీ కాదు. ముందు మరణించిన తర్వాత ఏం జరుగుతుందో తెలుసుకోవాలి.

**“మరణించిన తరువాత జరిగేది తెలుసుకుంటే తాను దేహం కాదు ఆత్మ అని తెలుస్తుంది”.**

నేను ఆత్మ అని తెలియగానే చేసే పనులన్నీ మారిపోతాయి. అలా మారి పోవడం వల్ల ఆత్మైన తనకి ఎంతో లాభం కలుగుతుంది. మరి ఎలాంటి లాభాలు కలుగుతాయి? వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పులు వస్తాయి? అన్నది తెలుసుకుందాం.

ఇప్పుడు భూలోకంలో జీవించే వారంతా కూడా ఇప్పుడు జీవిస్తున్నదే జీవితం, అలాగే చనిపోయిన తర్వాత ఇంక జీవితం ఉండదు అనే భావంతో జీవిస్తారు. ఎంతసేపు బాగా సంపాదించుకోవాలి, బాగా ఎంజాయ్ చెయ్యాలి, ఎంత ఎంజాయ్ చేయగలిగితే అంత గొప్పగా జీవించినట్టు అని భావిస్తూ ఉంటారు. తాను చేసేవన్నీ సరైనవే అనుకుంటారు. తాను చేసే పనులు, సేవలు, కార్యక్రమాలు, మాట్లాడే మాటలు, అన్నీ సరైనవే అనుకుంటారు.

కానీ మరణించిన తర్వాత ఏం జరుగుతుందో తెలుసుకుంటే తాను ఆత్మ అని తెలియడమే కాదు, ఇప్పటి వరకు తాను చేసినవన్నీ పూర్తిగా భిన్నమైనవని, విరుద్ధమైనవని అర్థమవుతుంది. కారణం అన్నీ దేహానికి లభించేవే చేశారు కాబట్టి.

**మరణించక ముందే మరణిస్తే "నేను ఆత్మను అని తెలుసుకోవడం వల్ల, నేను ఆత్మను అన్నట్టుగానే జీవిస్తారు".**

జీవించి ఉన్నప్పుడు శరీరం ఒకటే కనిపిస్తుంది. అజ్ఞానంలో ఉన్నవాళ్ళు ఆ శరీరమే నేను అనుకుంటారు. కానీ కొంతమందికి సద్గురువు లభించడం వల్ల ఆ సద్గురువు ద్వారా తాను దేహం కాదు ఆత్మ అని, కొన్నాళ్ళకి ఈ శరీరం ఉండదు అని తెలుసుకుంటారు.

గురువు నువ్వు ఆత్మవు, అందుచేత ఆత్మ అన్నట్టుగా జీవించు, ఆత్మకి ప్రాముఖ్యమివ్వు, ఆత్మ లాభం కోసం కష్టపడు, నీకున్న వనరులన్నీ ఆత్మ లాభం కోసం ఖర్చుపెట్టు అని చెబితే తెలుసుకుంటారు కాని ఇంకా పూర్తిగా నేను ఆత్మ అన్నట్టు ప్రవర్తించరు, అంటే వాళ్ళకి అర్థం కాలేదు అని అర్థం.

ఏమిటి ఈయన ఇలా చెప్తున్నారు? శరీరం నేను కాదంటాడేంటి! అనుకుంటారు. త్కాలికంగా దేహాన్ని ఉపయోగించుకోవడం కోసం నువ్వు ఆ దేహంలోకి ప్రవేశించావు. అంతే తప్ప ఆ దేహం నువ్వు కాదు అని సద్గురువులు చెప్పినా అర్థం కాక దేహానికే ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు.

కానీ మరణించిన తర్వాత జరిగేది తెలుసుకున్న వాళ్ళకి సద్గురువు చెప్పింది కరెక్టే. **"నేను దేహం కాదు ఆత్మను అని బాగా అర్థం అవుతుంది, అప్పుడు ఆత్మకు ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు, ఆత్మగా జీవిస్తారు"**.

మీరు ఆత్మ జ్ఞానం పొందారా? లేదా? అన్నదానికి నిదర్శనం ఏమిటంటే! నేను ఆత్మను అన్నట్టుగా జీవించగలగడం. ఎంత ఎక్కువ ఆత్మ అన్నట్టుగా జీవిస్తే మీరు అంత ఆత్మ జ్ఞానం పొందినట్టు.

మీరు పూర్తిగా ఆత్మ అన్నట్టు జీవిస్తే మీ జ్ఞానం పరాకాష్టకు వెళ్ళినట్టే. అలా 100% మీరు అలా జీవించగలిగితే అదే మీకు ఆఖరి జన్మ. పత్రిగారిని కాని, ఎవరిని అయితే గొప్ప వాళ్ళు అనుకుంటున్నామో వాళ్ళందరిని ఉదాహరణగా తీసుకుంటే మీకు అర్థమవుతుంది.

మీ కంటికి కనిపించని జ్ఞానాన్ని పెంచుకోవడానికే మీకు శక్తులు,

ఈ సిద్ధులు ఇవ్వబడుతూ ఉంటాయి. మీ గతం గుర్తు లేకపోవడం వల్ల మీరు ఇంతకుముందు ఏ శక్తులు పొందలేదేమో అని అనుకుంటారు.

ఎందుచేతనంటే నా జీవితంలో జరిగింది చెప్తాను. 18 ఏళ్ల క్రితం ఎవరో ఒకతను వాళ్ళ చిన్నబాబుని భీమవరం తీసుకొచ్చాడు. ఆ అబ్బాయి ఎన్నో చెప్పేస్తున్నాడు. ఎవరైనా ఉంటే వాళ్ళని చూసి జరిగేది చెప్తున్నాడు. వాళ్ళ అబ్బాయి ఎంతో గొప్పవాడు అని అలా అందరికీ తెలియపరుస్తున్నాడు. అది చూసి నేను పత్రి గారితో ఒక చిన్న అబ్బాయి అలా ఎలా చెప్తున్నాడండి? చాలా విచిత్రంగా అనిపిస్తుంది అంటే!

అవన్నీ నీకు అయిపోయాయి లేవయ్యా అన్నారు. అప్పుడు అర్థమైంది నేను ఆ శక్తులతో నేర్చుకోవాల్సింది నేర్చుకున్నాను. దానికి మించిన పనులు ఇప్పుడు చేస్తున్నాను, అందుకే ఇప్పుడు వచ్చాను అన్నది అర్థమైంది. అందుచేత ఈ జ్ఞానాన్ని అందరికీ అందించడం అన్నిటికంటే గొప్పపని అని నాకు తెలిసింది.

ఆ శక్తులు, సిద్ధులు అన్నీ కూడా క్రింది స్థాయిలోనివే. అందుకే పత్రి గారు కూడా అవి ఏవీ నాకు లేవు అంటారు, ఉన్నా కూడా లేవు అని అంటారు. ఆయన ప్రణాళిక అందరిలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించి, ప్రతి ఒక్కరిని జ్ఞానులుగా చేయడమే. దాని మీదే ఎక్కువ దృష్టి పెడతారు, ఆయన తరించాడు ఇంకా కొంతమంది తరింప చేయడానికే ఆయన జన్మ తీసుకున్నాడు, జన్మ అనేకంటే అవతరించాడు అనొచ్చు.

అప్పుడు అర్థమైంది నాకు, వాటి మీద దృష్టి పెట్టక్కర్లేదని. మనం చేసేది చేస్తూ ఉంటే ఏ సందర్భంలో ప్రకృతి మనకి ఏది ఇవ్వాలో అది ఆటోమేటిక్ గా ఇస్తూ ఉంటుంది. దాన్ని గొప్పల కోసం, పేరు ప్రఖ్యాతుల కోసం ఉపయోగించడం కాదు. అలా ఉపయోగిస్తే మళ్ళీ కోల్పోవాల్సి వస్తుంది. వాటిని జ్ఞానాన్ని పెంచుకోవడానికి ఉపయోగించాలి అన్నది అర్థం చేసుకోండి. పూర్ణజ్ఞానం పొందినపుడే పూర్ణాత్మ కాగలరు.

ఆంజనేయ స్వామికి ఎన్నో సిద్ధులు ఉన్నాయి. కానీ రాముడికి బంటుగానే ఉన్నాడు, అంటే ఆంజనేయ స్వామి కంటే రాముడు గొప్పవాడే

కదా? శ్రీరాముడు శక్తులు ఏమి ప్రదర్శించలేదు. కానీ ఆంజనేయ స్వామి తన శక్తులను ప్రదర్శించాడు. కానీ ఎన్ని శక్తులు ఉన్నా, ఎన్ని ఉన్నా ఆంజనేయస్వామి ఏదో కలత తోటే ఉండేవాడు.

శ్రీరామ పట్టాభిషేకం అయ్యాక రాముడిని ఆంజనేయస్వామి నాలో ఇంకా ఏదో వెలితి వుంది అని అన్నాడు. అప్పుడు శ్రీరాముడు ఆత్మ జ్ఞానం బోధించిన తర్వాత ఆయన పరిపూర్ణుడు అయ్యాడు. అందుచేత ఆత్మజ్ఞానం పొందితేనే ఎవరైనా పరిపూర్ణులు కాగలరు అని తెలుసుకోవాలి.

లోకంలో ఎవరు ఏ స్థితిలో ఉంటే దానికి ప్రాముఖ్యం ఇస్తారు. దేహ స్థితిలో ఉంటే దేహానికి ప్రాముఖ్యం ఇస్తారు, మనోస్థితిలో ఉంటే మనసుకు ప్రాముఖ్యం ఇస్తారు, బుద్ధి స్థితిలో ఉంటే బుద్ధికి ప్రాముఖ్యం ఇస్తారు, ఇవన్నీ అయిన తర్వాత ఆత్మ స్థితిలోకి వస్తారు.

ఆత్మ స్థితిలోకి వచ్చిన వాళ్ళలో కూడా గ్రేడ్లు ఉంటాయి. ఇప్పుడు మనమంతా కూడా ఆత్మ స్థితిలోకి వచ్చిన వాళ్ళమే. ఒక్కొక్కరు ఒక్కో స్థాయిలో ఉన్నాం, మొత్తం మీద ఆత్మ స్థితిలోకి వచ్చాం. అందుకే వీటి మీద అంత ఆసక్తి చూపిస్తున్నాం, శ్రద్ధగా అన్ని నేర్చుకుంటున్నాం.

అందుచేత ఎవ్వరైనా చివరికి ఈ పనులన్నీ చేసి చేసి నేను ఆత్మ అన్నట్టుగా జీవించగలుగుతారు. చాలామంది గొప్పగా ఎదిగిపోయాను అనుకుంటారు. ఇంకా కొంతమంది ఈ ధ్యానం క్లాసులు పెట్టి అమ్మో చాలా గొప్ప పని చేస్తున్నాను అని పొంగిపోతూ ఉంటారు.

కొంతమంది క్లాసులు చెప్తూ పొంగిపోతూ ఉంటారు. మరి కొంతమంది ఈ మార్గంలో సేవలు చేస్తూ ఉంటారు. అవి ఎదుగుదలలో రకరకాల దశలు. ఏ దశలో ఉంటే ఆ రకమైన సేవలు చేస్తూ ఉంటారు. ఈ ఆధ్యాత్మిక మార్గంలో గొప్పదశ ఏమిటంటే! ఆత్మ జ్ఞానాన్ని పొందడం, దాన్ని పది మందికి బోధించడం.

అందుచేత జ్ఞానాన్ని పెంచుకోండి. నేను ఆత్మను అన్నట్టుగా మీరు ఎంత జీవిస్తే మీరు అంత ఎదిగినట్టు. ఎప్పుడైనా సరే ఏ పని చేస్తున్నా సరే ఆత్మ అన్నట్టుగా చేయాలి, ఆత్మకు ప్రాముఖ్యం ఇవ్వాలి, ఆత్మ లాభం కోసం

కృషి చేయాలి. అందుకే మీరు ఒక పని చేస్తున్నప్పుడు ఈ పని దేహానికి లాభమా? ఆత్మకు లాభమా? అని ప్రశ్న వేసుకోవాలి.

అది దేహానికి లాభం అయితే తక్కువ ప్రాముఖ్యం ఇవ్వండి. శరీరం ఉంది కాబట్టి అవసరాలు ఉంటాయి, అందుచేత తక్కువ ప్రయారిటీ అంటే అవసరాలకు పరిమితం అవ్వండి, ఆత్మకు ఎక్కువ ప్రయారిటీ ఇవ్వండి. అలా చేయగా చేయగా చేయగా చివరికి నేను ఆత్మ అన్నట్టుగానే మీ ప్రవర్తన మారిపోతుంది.

పూర్తిగా మీరు ఎప్పుడైతే 100% ఆ స్థాయికి వస్తారో ఇంక మీరు పరిపూర్ణ స్థితికి ఎదిగినట్టే లెక్క. అందుచేత పత్రి గారు కనీసం 50% ఆత్మకి, 50% దేహానికి ప్రాముఖ్యం ఇవ్వండి అన్నారు. అలా ఈ జన్మలో ప్రయత్నిస్తే మరుజన్మకి ఇంకా మీరు పెంచుకుంటారు అని చెప్పి అన్నారు. నేను ఏమంటానంటే మీరందరూ సామాన్యులు కాదు, చాలా గొప్ప స్థితికి వచ్చిన వాళ్ళు. ఇంతకుముందు జన్మల్లో ఆత్మ కోసం చాలా కృషి చేసిన వారు. అందుచేత 75% ఆత్మకి 25% శరీరానికి ప్రాముఖ్యం ఇవ్వండి. మరుజన్మకి మీరు ఖచ్చితంగా పరిపూర్ణ స్థితికి వస్తారు అంటాను.

అందుచేత మీరు ఆత్మను అన్నట్టుగా ఎంతవరకు జీవిస్తున్నారో తెలుసుకోండి. రాత్రి నిద్రపోయేటప్పుడు ఒక్కసారి మీరు ఈ రోజు చేసిన పనుల గురించి రివ్యూ చేసుకోండి. ఎన్ని పనులు నేను ఆత్మ అన్నట్టుగా చేశాను? ఎన్ని పనులు దేహం అన్నట్టుగా చేశాను? ఎంత సమయం ఆత్మకు కేటాయించాను? ఎంత సమయం దేహానికి కేటాయించాను? అవన్నీ ఒక్కసారి గమనించుకుంటే అర్థమవుతుంది.

అందుచేత మరణించిన తర్వాత జరిగేది ముందుగానే తెలుసుకుంటే మీ ప్రవర్తనలో చాలా మార్పు వస్తుంది, ఆత్మ అన్నట్టుగా జీవించగలుగుతారు, ఆత్మ లాభం కోసమే ఎక్కువ కృషి చేస్తారు, ఆత్మ అయిన మీరు ఎంతో లాభం పొందుతారు. కబీరు చెప్పినట్టుగా అమరులు అవుతారు. అంటే ఇంక జన్మ లేని స్థితి పొందుతారు.

## మరణించక ముందే మరణిస్తే "మీ సమయాన్ని పూర్తిగా మీ అంటే ఆత్మ లాభం కోసం వినియోగించుకుంటారు".

సహజంగా మరణించిన తర్వాత ఏం జరుగుతుందో ప్రతి ఒక్కరు చనిపోయాక తెలుసుకుంటారు. అలా తెలుసుకున్నా కూడా ఏమీ ఉపయోగం ఉండదు, అందుచేత మరణించిన తర్వాత జరిగేది జీవించి ఉండగానే తెలుసుకోగలగాలి.

దానికి మీరు కొన్ని నెలల పాటు దీక్షగా కష్టపడి సాధన చేస్తూ, ఆహార నియమాలు పాటిస్తే ఖచ్చితంగా మీ బుద్ధిని బ్రహ్మాండంగా తయారు చేసుకుంటారు. అప్పుడు చదివింది కానీ, విన్నది కానీ బాగా అర్థమవుతుంది, అప్పుడు వాటిని ఆచరిస్తారు.

దానికి భీమవరం ఖచ్చితంగా మానకుండా రావాలి. నేను పత్రి గారి పరిచయం కాకముందు వ్యాపారం చేసుకునేవాడిని, మరి ఇప్పుడు ఈ స్థాయికి రాగలిగాను, మీరైనా రాగలరు. ఒక్క విషయం గుర్తుంచుకోండి, ఎవరికి అసాధ్యం అన్నది ఏదీ లేదు, ఒక మానవుడికి సాధ్యమైనది ఇంకో మానవుడికి కచ్చితంగా సాధ్యమవుతుంది.

నా విషయం ప్రక్కన పెడితే మా మేడంని గమనిస్తే ఆవిడ ఎంతలా మారిపోయింది. ఇంత జ్ఞానం అంతకు ముందు లేదు, ఇప్పుడు అపారంగా సంపాదించింది. ఎందుకంటే సమయాన్ని బాగా ఉపయోగించుకుంటుంది, ఖాళీ దొరికితే ధ్యానం చేస్తుంది, పుస్తకాలు చదువుతుంది, అన్నో చోట్లకి తిరిగి క్లాసులు చెప్తుంది.

మొదట్లో ఆవిడ నా వల్ల కాదు మీరు చెప్పుకోండి అనేది. ఇప్పుడు అలా కాదు, నేనే చెప్తాను అని నాకు పోటీ వస్తుంది. ఆవిడలో అంత మార్పు వచ్చింది. ఎక్కడికైనా వెళ్ళమంటే నేనెక్కడ వెళ్తాను నేను వెళ్ళలేను అనేది, ఇప్పుడు నాకంటే ఎక్కువ తిరుగుతుంది. ఈ మార్పు నాకు ఆశ్చర్యం

కలిగిస్తుంది.

అంటే ఇది ఎవరికైనా సాధ్యమవుతుంది. అందుచేత కనీసం ముందు బుద్ధి వికసింప చేసుకోండి. మరణించిన తర్వాత జరిగే దాని గురించి అనుభవపూర్వకంగా తెలుసుకున్న వాళ్ళు ఎన్నో విషయాలు చెప్పారు, పత్రి గారు చెప్పారు, నేను కూడా చెప్తున్నాను. మీరు ఈ రకంగా కూడా తెలుసుకోగలుగుతారు.

ఎప్పుడైతే మీరు మరణించిన తర్వాత ఏం జరుగుతుందో తెలుసు కుంటారో **"అప్పటిదాకా జీవించిన విధానం మారిపోతుంది, మీకు అంటే ఆత్మకు లాభం కలిగించే పనులే చేస్తారు".**

ఆ పనులన్నీ చేయడం వల్ల మీరు చాలా గొప్ప లోకాలకు చేరుకుంటారు, అది మీకు ఎంతో తృప్తినిస్తుంది. ఓ నేను చేయవలసిన పనులు చేశాను, అందుకే చేరవలసిన లోకాలకు నేను చేరుకున్నాను అని ఎంతో సంబర పడతారు, అప్పుడు మీకు చావు సంబరం అవుతుంది.

అందుకే ఆ జ్ఞానం ఉన్నవారికి పుట్టుకా సంబరమే, చావూ సంబరమే అని పత్రి గారు అన్నారు. మీరు జీవించి ఉన్నప్పుడు ఆత్మకు లాభం కలిగించే పనులు మీరు చేసుకుని వెళ్ళిపోవడానికి కూడా సిద్ధంగా ఉంటారు, సహాయకులు వస్తే వాళ్ళ కూడా సంతోషంగా వెళ్ళిపోతారు. ఎవరైనా సరే చనిపోయిన తర్వాత లాభం కలగాలి. అలాంటి వారు గొప్పవారు, వారు అదృష్టవంతులు.

ఇది అవగాహన ఉంటే ఆ లోకాలకు వెళ్ళడమే కాదు, అక్కడ కూడా సమయం వృధా చేయరు. తర్వాత తాను చేసే దాని గురించి ఆలోచిస్తూ అనుకూలమైనటువంటి జన్మ కూడా తొందరగా తీసుకుంటారు. భూమి మీదకు వచ్చి ఇంకా సాధించవలసింది సాధించే ప్రయత్నం చేస్తారు, ఇదంతా లాభమే. అందుచేత సహాయకుల కూడా వెళ్ళిపోవడం వల్ల వీళ్ళు కొన్ని వందలు కాదు వేల సంవత్సరాల సమయం వృధా కాకుండా చేసుకుంటారు. చాలామంది

వందల సంవత్సరాలు వృధా అయితే ఏముంది? వేల సంవత్సరాలు వృధా అయితే ఏముంది? అని అనుకోవచ్చు. కానీ పత్రి గారు ఒక టెన్త్ క్లాసు పూర్తి చేయడానికి ఐదేళ్ళు తీసుకుంటే అది తెలివి తక్కువతనం అంటారు.

అలాగే జీవితంలో చాలామంది మూర్ఖత్వంతో, అజ్ఞానంతో, బుద్ధి లేమితో ఎన్నో వందల వేల సంవత్సరాలు వృధా చేసుకుంటారు. కానీ ఎవరైతే తన లక్ష్యాన్ని తొందరగా పూర్తి చేసుకుంటారో వారు గొప్పవారు, వారు అదృష్టవంతులు. ఇక్కడ ఉన్నవారు కానీ ఇక్కడ ఉన్నవి కానీ ఏది శాశ్వతం కాదు. "ఎవ్వరితోనూ వేటితోనూ ఆత్మ అయిన మీకు సంబంధం లేదు", ఎప్పుడూ ఇది దృష్టిలో ఉండాలి.

నాకు ఆ ఇబ్బంది వచ్చిందండి, ఈ ఇబ్బంది వచ్చిందండి అంటే ఎవడేం చేస్తాడు? నువ్వు ఎవరో తెలుసుకో! **"ఏ సమస్య వచ్చినా నేను దేహం అన్నట్టుగా ఆలోచిస్తే ఒక రకమైనటువంటి అభిప్రాయం ఏర్పడుతుంది. కాని నేను ఆత్మ అన్నట్టుగా ఆలోచిస్తే దానికి అసలైన పరిష్కారం తెలుస్తుంది".**

అందరూ చనిపోతారు, ఎవ్వరైనా అందరిని, అన్నిటిని వదిలిపెట్టి వెళ్ళవలసిందే. ఈ జీవిత ప్రయాణం రైలు ప్రయాణం లాంటిది, నాది అనుకున్నటువంటి సీటు గమ్యం చేరగానే మాట్లాడకుండా వదిలేసి దిగిపోతారు, గమ్యం వస్తూ వుంటేనే దిగడానికి సిద్ధంగా వుంటారు.

అలాగే మీరు కూడా చావు వస్తే భయపడకుండా వెళ్ళడానికి సిద్ధంగా వుండాలి. పత్రిగారు చావుకి ఎప్పుడూ సిద్ధంగా వుండాలి అంటారు. ఈ లోకంలో ఉన్న వాటిని వదలడానికి ఇష్ట పడకపోతే ఏమవుతుంది? తీసుకువెళ్ళడానికి వచ్చినోళ్ళు వెళ్ళిపోతారు, తర్వాత ఉంటాయి పాట్లు.

గమ్యం దాటిపోయాక రైలులోనే కూర్చుంటే ఆ సీటు గలవాడు ఇంకొకడు వస్తాడు. మిమ్మల్ని కూర్చోనివ్వడు. మీరు దిగాలన్నా ఎక్కడో రెండు మూడు గంటల తర్వాత ఆగుతుంది. మళ్ళీ అక్కడి నుంచి ఇంకొక ట్రైన్ పట్టుకొని వెనక్కి రావాలి, ఎన్ని తిప్పలో చూడండి.

మనల్ని తీసుకెళ్లడానికి వచ్చిన సహాయకులతో వెళ్ళకపోతే మీ బ్రతుకూ అంతే, ఏం చేయాలో తెలియదు, ఎక్కడికి వెళ్ళాలో తెలియదు. ఆ సీటు మీద మమకారంతో అలా కూర్చుండి పోతే మీ బ్రతుకు ఎలా ఉంటుందో... నా కూతురు, నా కొడుకు, నా ఆస్తులు అని మమకారంతో భూమి మీద ప్రేతాత్మలా వుండిపోతే మీ బ్రతుకు అంతే. తెలివైన ప్రయాణికుడిలా ఉండాలి, మీరు వందే భారత్ ట్రైన్ చూడండి. టైం అయిపోగానే గంట మోగిస్తాడు, డోర్లు అన్నీ మూసుకుపోతాయి. అలాగే సహాయకులు కూడా 11 రోజులు చెప్తారు, వినకపోతే వాళ్ళ దారిన వాళ్ళు వెళ్ళిపోతారు, మీరు పైలోకాలకు వెళ్ళే ఆత్మ ద్వారాలు మూసుకు పోతాయి.

అందుచేత రైలు ప్రయాణాన్ని గుర్తు తెచ్చుకోండి. ఇది జీవిత ప్రయాణం, అది రైలు ప్రయాణం. జీవిత ప్రయాణంలో శాశ్వతం కాని వాటితో జీవిస్తున్నారు, మాయా ప్రపంచంలో జీవిస్తున్నారు, వుండని వాటితో జీవిస్తున్నారు, ఉండని వారితో జీవిస్తున్నారు, సంబంధం లేని వారితో జీవిస్తున్నారు.

చూడండి రైలు ప్రయాణంలో కొంచెం దూరం ప్రయాణం చేశాక ఎదురుగా కూర్చున్న వాళ్ళతో స్నేహం ఏర్పడుతుంది. మీరు తెచ్చుకున్నవి వాళ్ళకి ఇస్తారు, వాళ్ళు తెచ్చుకున్నవి మీకు ఇస్తారు, ఆ కాసేపట్లోనే ఇద్దరికి ఎంతో అనుబంధం ఏర్పడుతుంది.

మీ స్టేషన్ వచ్చింది వాళ్ళని వదిలిపెట్టాలా? అక్కర్లేదా? వదిలి పెడతారు కదా? వదిలి పెట్టకపోతే ఏమవుతుంది? ఆలోచించండి. ఇదీ అంతే, ఆ భార్య, భర్త, పిల్లలు, బంధువులతో ఈ మజిలీలో అనుబంధం ఏర్పడింది, కానీ వదిలేయవలసిందే. నా వాళ్ళు నా వాళ్ళు అనుకుంటే కుదరదు, గమ్యం రాగానే అంటే మరణం రాగానే వారిని వదిలి వెళ్లిపోవాల్సిందే.

**మరణించిన తరువాత జరిగేవి తెలుసుకుంటే, "శరీర అవసరాలు చూసుకుంటూ, ఉన్న ధనం, సమయం, శక్తి జీవితం అన్నీ ఆత్మ లాభం కోసం, ఆత్మోన్నతి కోసం ఉపయోగిస్తారు".**

మరణించిన తరువాత జరిగేది తెలుసుకుంటే అంతకు ముందులా జీవితం వుండదు. జీవితం పూర్తిగా మారిపోతుంది. అంతేకాదు వెళ్ళే ఫంక్షన్లు, పార్టీలు, వెళ్ళే కార్యక్రమాలు పూర్తిగా మారిపోతాయి.

కారణం అప్పటి దాకా దేహం కోసం, దేహ లాభాల కోసం చేసేవారు, మరణించిన తర్వాత ఆత్మ నేను అని తెలుసుకోవడం వల్ల ఆత్మలాభం కోసమే చేస్తారు.

ఆత్మ లాభానికి అవసరమైన జ్ఞానం సంపాదించుకోవడానికి కృషి చేస్తారు. చేసే ఖర్చులు, దానాలు, ధర్మకార్యాలు పూర్తిగా మారిపోతాయి. అన్నీ ఆత్మ లాభం కలిగించే పనులే చేస్తారు.

అలాగే అంతకు ముందు వేటి కోసం తాపత్రయపడ్డారో! అవి ఏవీ కూడా రావన్న సంగతి తెలుస్తుంది. అందుచేత అటువంటి వాటికి పూర్తిగా ప్రాముఖ్యం తగ్గిస్తారు. అలా అన్నీ మారిపోతాయి. అప్పుడు అనుకుంటారు. ఏమిటి ఇలా మారిపోయాను, నా జీవితం ఇంతకు ముందు కంటే పూర్తిగా భిన్నంగా వుందే అనుకుంటారు. అందరికీ పిచ్చివారిలా కనిపిస్తారు.

అందుకే కబీర్ ఏమన్నారంటే? మరణించక ముందే మరణిస్తే అమరులవుతారు అన్నారు.

**మరణించక ముందే మరణిస్తే "ఎంతసేపు ఆత్మ అయిన తాను చేయవలసిన పని మీదే దృష్టి ఉంటుంది అంటే లక్ష్యం మీదే దృష్టి ఉంటుంది".**

ఎందుచేతనంటే మరణించిన తర్వాత ఏం జరుగుతుందో జ్ఞానం ఉన్నవారు, బుద్ధి బాగా వికసించిన వాళ్ళు తెలుసుకోగలరు. వాళ్ళకి తాను పై లోకాల నుంచి వచ్చాను అన్నది అవగాహన ఉంటుంది. పై లోకాల నుంచి వచ్చేటప్పుడు ఒక ప్రణాళిక వేసుకున్నాను, ఆత్మకు లాభం కలిగించే పనులు భూమి మీద చేసి పూర్ణాత్మ స్థితికి చేరుకోవడమే తన లక్ష్యం అని తెలుసుకుంటారు.

అంతేకాదు వీళ్ళు చనిపోయాక ఆ పిల్లలు చేసే కర్మకాండల వల్ల కానీ, వాళ్ళు పెట్టే పిండాల వల్ల కానీ ఏమి ప్రయోజనం వుండదు అన్నది బాగా అర్థమవుతుంది. వాళ్ళు చేసిన కర్మలను బట్టి వాళ్ళు సంపాదించుకున్న జ్ఞానాన్ని బట్టే వాళ్ళని తీసుకు వెళ్లే లోకాలు ఆధారపడి ఉంటాయి. అందుచేత ఎంత ఉన్నతమైన లోకానికి చేరుకుంటే వారు అంత గొప్పవారు అవుతారు అన్నది అవగాహన కలుగుతుంది.

నేను దేహం అనే భావనలో ఉన్నవారు దేహాన్ని సుఖ పెట్టడం కోసం రాత్రి పగలు కష్టపడి డబ్బు సంపాదించి, మరి ఆ డబ్బుతో సుఖాలు సమకూర్చుకొని ఆ సుఖం అనుభవిస్తూ వుంటారు.

కానీ ఎప్పుడైతే మరణించిన తర్వాత జరిగేది తెలుస్తుందో తాను చేయవలసిన పని అది కాదు, ఆత్మ అయిన తాను సంపాదించుకోవాల్సింది జ్ఞానము అన్నది అర్థమవుతుంది. మరి ఆ జ్ఞానం ఎప్పుడు లభిస్తుంది అంటే? ఎవరైతే జ్ఞానం పొందాలనే తపన పడతారో వారి జీవితంలోకి ఖచ్చితంగా

ఒక సద్గురువు వస్తాడు.

నా జీవితంలో కూడా ఇదే జరిగింది. నాకు ఇంచుమించు 53 సంవత్సరాల దాకా ధన సంపాదన మీదే ఎక్కువ దృష్టి ఉండేది. కానీ ఎందుకో తెలీదు పత్రి గారి పరిచయం అవ్వడానికి ఒకటి రెండు సంవత్సరాల ముందు నుంచి నేను ఎక్కడికి వెళ్ళినా అంటే హిమాలయాలు, హరిద్వార్, ఋషికేష్ లాంటివి ఎక్కడికి వెళ్ళినా అక్కడ ఉండే ధ్యాన కేంద్రాలు గురించి, ధ్యానం చెప్పే గురువుల గురించి  అన్వేషించే వాడిని.

మా మేడంకి అర్థం కాలేదు, ఈయన ఇటువంటి చోట్ల తిరుగు తున్నాడు ఏమిటి అనుకునేది. అలా తిరగ్గా తిరగ్గా మొత్తం మీద భీమవరంలోనే నేను వ్యాపారం చేసుకునే స్థలంలో ఉన్నప్పుడు ఒక ఆవిడ వచ్చి పత్రి గారు అనే ఆయన ధ్యానం చెప్తారు. మీ ధ్యాన కేంద్రంలో ఒక క్లాస్ ఏర్పాటు చేయండి అని అడిగింది. అప్పటికే మాకు ధ్యాన కేంద్రం ఉంది.

అప్పుడు ఒకటే అడిగాను డబ్బులు ఏమైనా తీసుకుంటారా? లేకపోతే వచ్చిన వాళ్ళ దగ్గర డబ్బులు కలెక్ట్ చేస్తారా అంటే? ఏమీ చేయరు, ఉచితంగానే చెప్తారు అంది. అప్పుడు తప్పకుండా ఏర్పాటు చేస్తా అన్నాను. మరి ఆయన ఎవరో తెలియదు కాస్త పరిచయం చేయమంటే ఫోన్ లో మాట్లాడించింది. ఆయనతో కొన్ని నిమిషాలే మాట్లాడటం జరిగింది కానీ ఎందుకో తెలీదు మంచి అనుబంధం ఏర్పడింది.

ఎప్పటి నుంచో పరిచయం ఉన్నవారిలా ఆకర్షితుణ్ణి అయ్యాను. ఆయన తిరుపతిలో ఉన్నానని చెప్పారు. మేము అంతకు ముందే తిరుపతి ప్రయాణం ఏర్పాటు చేసుకున్నాము. అందుచేత మర్నాడు తిరుపతి వెళ్ళి ఆయన కోసం చూస్తే దొరకలేదు. ఆయన శిష్యుడు శివప్రసాద్ దగ్గరికి వెళ్లి ధ్యానం ఎలా చేయాలో తెలుసుకుని అక్కడ ఉన్న పుస్తకాలు, క్యాసెట్లు మొత్తం

తీసుకున్నాము.

ఆ క్యాసెట్లు, పుస్తకాలు చదివి చాలా విషయాలు తెలుసుకున్నాను. అంతకు ముందు ఎన్ని పుస్తకాలు చదివినా నాకు తృప్తికరమైనటువంటి సందేశాలు గాని అందులో నుంచి సమాధానాలు గాని దొరకలేదు. ఎప్పుడైతే పత్రి గారి యొక్క పుస్తకాలు చదివానో నాకు చాలా ఆసక్తి వచ్చింది. నా సందేహాలు చాలా మటుకు నివృత్తి అయ్యాయి. అప్పుడు నాకు కావాల్సింది ఈ గురువే అని బాగా అర్థమైంది.

నేను ఆత్మను అన్నది అర్థమైంది. ఇప్పుడు నాకు కావాల్సింది జ్ఞానము అని కూడా తెలుసుకున్నాను. జ్ఞానం ఎలా వస్తుంది అంటే?

1) తీవ్ర సాధన చేయాలి. సాత్వికమైన శాఖాహారం తీసుకోవాలి.

2) ఆత్మ జ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు చదవాలి.

3) ఆత్మ జ్ఞానం గురించి బోధించే సందేశాలు వింటూ ఉండాలి.

4) ఈ మార్గంలో సేవలు చేయాలి.

అప్పటినుంచి ఇప్పటి వరకు పత్రిగారు చెప్పిన ఈ నాలుగు ఆచరిస్తున్నాము. ఇవన్నీ ఆచరించడం, అందరికీ బోధించడం చేసాము, ఇప్పటికీ అదే చేస్తున్నాము.

ధనం సంపాదించేటప్పుడు ఒక పూట ఇంటి దగ్గర కూర్చున్నా, ఏదైనా ఊరు వెళ్ళినా వ్యాపారంలో ఎంతో నష్టపోతాను అని వెళ్ళడానికి ఇష్టపడేవాడిని కాదు ఎప్పుడూ అక్కడే ఉండి కష్టపడేవాడిని. అలాగే ఇందులోకి వచ్చిన తర్వాత కూడా ఇంటి దగ్గర కూర్చోవాలంటే నేను ఎంతో నష్టపోతున్నాను, నేను జ్ఞానం సంపాదించుకోలేకపోతున్నాను అని లోపల ఆత్మఘోషించేది.

వెంటనే బ్యాగ్ తీసుకుని ఏదో ఒక చోటికి బయలుదేరేవాడిని. అప్పుడప్పుడు పత్రి గారు ఊరికే అంతలా తిరగడం కాదయ్యా! శరీరానికి

కూడా కొంత విశ్రాంతి ఇవ్వాలి అని చెప్పేవారు. ఒక్కోసారి పత్రి గారు మా ఇంటికే వచ్చేవారు. ఆయన మా ఇంటికి వచ్చినా కూడా నేను నా ప్రోగ్రామ్‌లోనే వుండేవాడిని.

ఒకసారి పత్రిగారు ప్రోగ్రాం క్యాన్సిల్ చేయడం కూడా నేర్చు కోవాలయ్యా అన్నారు. ఎందుకంటే ఎక్కడైనా నేను కమిట్ అయితే అది ఎంత కష్టమైనా, ఎటువంటి పరిస్థితులలోనైనా వెళ్ళేవాడిని. క్యాన్సిల్ చేసేవాడిని కాదు. ఎందుకంటే వాళ్ళని నిరుత్సాహ పరచకూడదు, మాటిస్తే ఖచ్చితంగా వెళ్ళాలని అనుకునేవాడిని. ఆ రకంగా చేయవలసిన పని మీద, నా లక్ష్యం మీదే దృష్టి పెట్టేవాడిని.

ఇది ఎప్పుడు జరుగుతుంది అంటే? మరణించిన తర్వాత జరిగేది జీవించి ఉండగానే తెలుసుకున్న వారు చెయ్యగలరు.కారణం జ్ఞానం పొందితే ఇంత లాభం ఉంటుందని తెలుసుకోబట్టే! వ్యాపారం చేసుకునే నేను ఇంత జ్ఞానం ఎలా సంపాదించగలిగాను? ఇన్ని విషయాలు ఎలా తెలుసుకోగలిగాను? ఇన్ని పుస్తకాలు ఎలా వ్రాశాను? ఇన్ని సందేశాలు ఎలా ఇస్తున్నాను? అంటే నేనెవరో తెలుసుకున్నాను కాబట్టి, అవగాహన చేసుకున్నాను కాబట్టి ఈ పనులన్నీ చేయగలుగుతున్నాను.

మా పిల్లల అభిరుచులు సరదాలు వేరే ఉంటాయి, మా అభిరుచులు వేరే ఉంటాయి. వాళ్ళందరికీ టూర్లు తిరగడం, ఎంజాయ్ చేయడం, రకరకాలు తినడం సరదా! మాకు మీ అందరితో గడపడమే సరదా, జ్ఞానాన్ని బోధించడం, పుస్తకాలు చదవడం, పుస్తకాలు వ్రాయడం, ఆ పుస్తకాలు రిలీజ్ చేయడం మాకు సరదా.

ఈ రకంగా ఎన్నో వేల మందికి, లక్షల మందికి ఈ జ్ఞానాన్ని అందించగలుగుతున్నాం. ఆ తృప్తే వేరండి. అది అనుభవిస్తే తెలుస్తుంది,

ఒక్కొక్కరికి ఒక్కొక్క సరదా. నువ్వు ఆత్మ అని తెలుసుకున్నప్పుడు నీ సరదాలు, నీ బాధ్యతలు అన్నీ మారిపోతాయి. నువ్వు దేహం అన్న భావంలో ఉన్నంత కాలం ఈ సుఖాలు, భోగాలు మీదే ఉంటుంది.

ఎప్పుడు ఇది మీకు బాగా అవగాహనలోకి వస్తుంది అంటే? మీరు తీవ్ర సాధన చేసి బుద్ధి బాగా వికసింప చేసుకున్నప్పుడు ఉంటుంది. అప్పుడు బాగా గ్రహిస్తారు. పత్రి గారు మనసు 50% బుద్ధి 50% ఉంటే పరవాలేదని చెప్పారు. అంటే ఆధ్యాత్మికంలో సగం, ప్రాపంచికంలో సగం ఉంటారు. అవీ చూస్తారు, ఇవీ చూస్తారు. కానీ మనసు పర్సెంటేజ్ తగ్గి అంటే 30% లోకి వచ్చి, బుద్ధి 70% లోకి వస్తే బుద్ధి ఆత్మ వైపు ఎక్కువ ఉంటుంది. అంటే ఆధ్యాత్మిక కార్యక్రమాల మీద ఎక్కువ ఆసక్తి చూపిస్తారు, ప్రాపంచిక విషయాల మీద ఆసక్తి తగ్గిపోతుంది అన్నారు.

బుద్ధి పర్సెంటేజ్ ఇంకా మారినప్పుడు ప్రాపంచిక విషయాల పట్ల విరక్తి, ఆత్మ విషయాల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. ఆ శాతం 10% మనసు, 90% బుద్ధి లోకి వస్తే ఇంకా చాలా మారిపోతుంది. అలా సాధన పెంచుతూ శాతాన్ని మార్చుకోవడమే ఎవరైనా చేయవలసింది.

తీవ్ర సాధన చేస్తూ, ఈ ఆత్మ జ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు చదవడం వల్ల, గొప్పవాళ్ళ సందేశాలు వినడం వల్ల ఆత్మ మీద ఆసక్తి కలుగుతుంది. అప్పుడు ఆత్మ మీద దృష్టి పెట్టి చేయవలసిన పనులే చేస్తారు. చివరకు కబీర్ చెప్పినట్టు అమరులు అవుతారు.

**మరణించక ముందే మరణిస్తే "ఏ విషయాల్లో తాను జీవితంలో నష్టపోతున్నాను అన్నది బాగా తెలుస్తుంది".**

అంటే తన సమయాన్ని, ధనాన్ని, వాక్కుని ఎంతో వృధా చేస్తున్నాను అన్నది తెలుస్తుంది. అలాగే తన ఇంద్రియాల శక్తులను, తన జీవితాన్ని ఎంతో వృధా చేస్తున్నాను అన్నది కూడా తెలుస్తుంది.

ఈ విషయాలన్నీ అర్థమైతే సరైన విధంగా జీవించగలుగుతారు, అమరత్వానికి దగ్గర అవుతారు, ఈ బాదర బంధీలకి దూరమైపోతారు, దుఃఖానికి దూరం అవుతారు, జన్మ లేని స్థితి పొందుతారు.

ఈ జన్మలో ఎన్ని వృధా చేస్తున్నారో మీకు తెలుస్తుంది. పత్రి గారు చెప్తారు కదా ఎందుకు వృధాగా మాట్లాడతావు! ఆ ప్రక్క వాళ్ళతో, ఈ ప్రక్క వాళ్ళతో ఊసిపోని కబుర్లు ఎందుకు? ఫోన్ చేసి అక్కర్లేని కబుర్లు ఎందుకు అంటారు? ఖాళీగా ఉంటే హాయిగా ధ్యానం చేసుకో.

మీ చూసే శక్తిని ఆధ్యాత్మిక కార్యక్రమాలు చూడడానికి, యోగీశ్వరులు చెప్పిన సందేశాలు చూడడానికి ఉపయోగించాలి, సీరియల్స్ చూడడానికి కాదు. మీ జీవితంలో ఎన్ని సీరియల్స్ చూశారో అంత జీవితాన్ని మీరు నష్టపోయినట్టే. ఇంకా కొంతమంది వాటికి బాగా అలవాటు పడి సీరియల్ తర్వాత సీరియల్, రెండు మూడు సీరియల్స్ చూస్తే గాని నిద్రపోరు.

అలాగే కొంతమంది పనికిరానివన్నీ వింటారు, ఇంద్రియాలను వీటికే ఉపయోగిస్తున్నారు, కాని వాటి బదులు చక్కగా మంచి సందేశాలు వినండి. అమరత్వం పొందడానికి కావలసినవి, మోక్షం పొందడానికి కావలసినవి వినండి, అటువంటి సాంగత్యం చేయండి.

అలాగే జీవితాన్ని ఎంతో వృధా చేస్తున్నారు. దేనికి ఉపయోగించాలో

దానికి ఉపయోగించకుండా పనికిరాని వాటికి ఉపయోగిస్తున్నారు. లేకపోతే ఇన్ని జన్మలు ఎందుకు? గమనిస్తే మానవులు ఒక జన్మలో ఎన్ని సంవత్సరాలు బ్రతికినా ఆత్మ కోసం వెచ్చించే సమయం బహు స్వల్పం మాత్రమే వుంటుంది.

అలాగే తన కుటుంబం అంటే భార్య, భర్త, పిల్లలు, దగ్గర బంధువుల కోసం ఎంతో సమయాన్ని వెచ్చిస్తున్నారు! అవసరాలు కోసం తప్పదు, కాని సరదాల కోసం, విలాసాల కోసం సమయం వృధా చేస్తున్నారు.

అలాగే ధన సంపాదనకి ఎంతో సమయాన్ని కేటాయిస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఒక జీవితమే వెచ్చిస్తున్నారు. ధనం లేనివారు ధన సంపాదనకి బాగా కష్టపడాలి తప్పదు. కానీ కొంతమంది అవసరానికి మించి ఉన్నా ఇంకా సంపాదిస్తూనే ఉంటారు, ఎందుకంటే నా పిల్లల కోసం అంటారు, వాళ్ళకి సరిపడా ఉన్నా మళ్ళీ సంపాదిస్తూనే ఉంటారు. ఏమిటంటే? మనవల కోసం అంటారు. అలా పిల్లల కోసం, మనవల కోసం కష్టపడుతున్నారు మరి తన కోసం? అంటే ఆత్మకోసం ఏమి చేస్తున్నారు? అన్నదే తెలుసుకోవడంలేదు.

నా జీవితంలో చూసుకుంటే అవసరానికి మించి ఉన్నా ఇంకా సంపాదించడానికి 50 సంవత్సరాల పైనే వృధా చేశాను. ఇది పత్రి గారి పరిచయం వల్ల తెలుసుకున్నాను. అందుకే వెంటనే వ్యాపారాలన్నీ మానేసి, సమయాన్ని వృధా చేయడం మానేసాను.

అలాగే ఇంకా కొంతమంది ఈ ధన సంపాదనకి అధర్మంగా వ్యవహరిస్తున్నారు. అంటే తప్పులు, పాపాలు, మోసాలు, దౌర్జన్యాలు చేసి అధర్మంగా సంపాదిస్తున్నారు, జన్మను నష్టపెట్టుకుంటున్నారు. ఇలాంటి పనుల వల్ల తర్వాత జన్మల్లో అంతు లేని కష్టాలు అనుభవించి ఆ జన్మలు కూడా వృధా చేసుకుంటున్నారు.

అవసరాలకు సరిపడా సంపాదించాలంటే అధర్మంగా వ్యవహరించ వలసిన అవసరం లేదు. మరి ఎందుకు చేస్తున్నారు అంటే? మమకారమే

దానికి కారణం, కుటుంబం సుఖపడాలి అంటారు, ఆ డబ్బు ఉంటే గౌరవం, విలువ ఉంటుంది అంటారు.

ఇలా ఎన్నో కారణాల రీత్యా అవసరానికి మించి సంపాదించడానికి చేయకూడని పనులు చేస్తూ పాపాన్ని సంపాదించుకుంటున్నారు. ఎంత తెలివి తక్కువతనం! ఎంత సమయం వృధా అయిపోతుంది! ఆ సమయాన్ని బుద్ధి పెంచుకోడానికి, సద్గురువులు సందేశాలు వినడానికి, మరణం తర్వాత జరిగే విషయాలు అవగాహన చేసుకోడానికి ఉపయోగిస్తే జీవితాన్ని ఎంతో సరిచేసుకుంటారు, ఎన్నో జన్మలు తగ్గించుకుంటారు.

అలాగే కొంతమంది పదవుల కోసం, పేరు ప్రఖ్యాతల కోసం జీవితాన్నే పణంగా పెడుతున్నారు. ఇంకా కొంతమంది గొప్పల కోసం ఎంతో సమయాన్ని వెచ్చిస్తున్నారు. యవ్వనంలో అయితే ఎంటర్టైన్మెంట్, ఎంజాయ్మెంట్ కోసం జీవితాన్ని వెచ్చిస్తున్నారు, ఇంకా కొంతమంది ఫంక్షన్లు, పార్టీలు అంటూ ఎంతో టైం వృధా చేస్తున్నారు.

రమణ మహర్షి జీవితాన్ని మనం చూసుకున్నట్లయితే ఆయన ఆత్మకు తప్ప దేనికి ప్రాముఖ్యం ఇవ్వలేదు. ఆయన జీవితాన్ని పూర్తిగా ఆత్మకే కేటాయించారు. ఆయన శరీరాన్ని ఆత్మకు లాభం కలిగించే ఈ ధ్యాన సాధనకు కేటాయించాడు. ఆయన మొదట్లో తన వాక్కులు ఈ జ్ఞానాన్ని బోధించడానికే ఉపయోగించాడు, ఆయన ఇంద్రియాలు, ఆయన సమయం అన్నీ ఆత్మ కోసం కేటాయించాడు, అందుకే అంత గొప్పవాడు అయ్యాడు.

అందుచేత మీరైనా సరే ఇది దృష్టిలో పెట్టుకొని కొంతైనా ఆత్మ గురించి ఆలోచించండి, అంతే కానీ జీవితాన్ని వృధా చేయొద్దు. మీరు బుద్ధి బాగా పెంచుకుంటే ఆ బుద్ధే మిమ్మల్ని ఆత్మ వైపు నడిపిస్తుంది, ఎవ్వరు చెప్పనక్కర్లేదు. ఆ స్థితిలో మీరు ఉన్నారు కాబట్టే ఇంత ఆసక్తి చూపిస్తున్నారు. దాన్ని బాగా పాలిష్ పెట్టుకుంటే ఎన్నో జన్మలు తగ్గిపోతాయి.

ఇప్పుడు వచ్చిన అవకాశాన్ని వృధా చేసుకోకండి. ఇంకా మీరు ఈ ప్రాపంచికం వైపు ఆకర్షితులు అవుతున్నారు అంటే ఖచ్చితంగా బుద్ధి ఇంకా మార్చుకోవాలని తెలుసుకోండి, సాధన పెంచండి, ఆహార లోపాలు కానీ, ఇంకేమైనా లోపాలు కాని ఉంటే వాటిని సరిచేసుకునే ప్రయత్నం చేయండి, ఖచ్చితంగా సక్సెస్ అవుతారు.

ఖచ్చితంగా కబీర్ చెప్పినట్టు అమరులు అవ్వటానికి ప్రయత్నించాలి. లేకపోతే ఒక్కొక్క జన్మలో ఎన్ని బాధలండి! అందుచేత రమణ మహర్షి లాంటి వారు ఎంతో మంది ఉన్నారు, అలాంటి వాళ్ళని ఆదర్శంగా తీసుకోండి.

అందుచేత ఎవ్వరైనా సరే బుద్ధి పెంచుకోవడం చాలా చాలా ముఖ్యం. దానికి కొన్నాళ్ళు తీవ్ర సాధన చేయండి. బుద్ధి బాగా పెరిగితే అదే మిమ్మల్ని నడిపిస్తుంది. ప్రొద్దున్నే మిమ్మల్ని ఎవరు లేపక్కర్లేదు, పుస్తకాలు చదవమని ఎవరు చెప్పక్కర్లేదు, ఈ వీడియోలు వినమని ఎవరు చెప్పక్కర్లేదు మీ బుద్ధే లోపల నుంచి మీకు చెప్తూ ఉంటుంది.

## YouTube ఛానెల్‌లో ప్రసారమయ్యే తటవర్తి దంపతుల కార్యక్రమాలు

a) Channel Name : Tatavarthy Veera Raghava Rao. ఇందులో 2500 పైగా వీడియోలలో తటవర్తి దంపతుల సందేశాలు ఇవ్వడం జరిగింది.

b) అలాగే PMC వారు కూడా బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు గారి యొక్క YouTube Channel ప్రారంభించారు. Channel Name : Brahmarshi Tatavarthy Veera Raghavarao

c) తటవర్తి దంపతుల దగ్గర ట్రైనింగ్ అయిన మాస్టర్ల సందేశాల కొరకు Tatavarty Spiritual Trainees ఛానెల్‌లో చూడండి.

d) Direct గా YouTube app లోకి వెళ్ళి search bar లో Tatavarthy Veera Raghava Rao అని టైపు చేస్తే తటవర్తి దంపతుల అన్ని వీడియోలు చూడవచ్చు.

**మరణించిన తర్వాత జరిగేది జీవించి వుండగానే తెలుసుకుంటే? "భూలోకంలో ఉన్నంత కాలమే మాయలో వుంటారని, పైలోకాలకి వెళ్ళిన తర్వాత మాయలో వుండరు వాస్తవంలో ఉంటారని తెలుస్తుంది".**

మాయలో ఉండడము అంటే లేనివన్నీ ఉన్నట్టుగా అనిపిస్తాయి, మళ్లీ మాయమైపోతాయి, అంటే అదృశ్యమైపోతాయి... ఇదే మాయ.

మీరు గమనించండి మీ తండ్రులు, తాతలు, ముత్తాతలు ఒకప్పుడు ఉన్నారు, ఇప్పుడు లేరు, దీన్నే మాయ అంటారు. అలాగే సృష్టిలో మీకు కనిపించేది ఏది తీసుకున్నా అన్నీ కొంతకాలమే ఉంటాయి తర్వాత అదృశ్యమైపోతాయి. అలాంటి ప్రపంచంలో జీవిస్తూ అన్నీ ఉండేవే, అన్నీ ఉంటాయనే భావిస్తున్నారు, అదే మాయలో జీవించడమంటే.

ఏది ఉంటుందో, ఏది ఉండదో భూలోకంలో ఉన్న వాళ్ళకి తెలీదు, చూస్తున్నా కూడా వాళ్ళకి అర్థం కాదు, అదే విచిత్రం. అందుకే మీరు చూడండి, ఈ భూలోకంలో వున్నవారు ఈ శరీరం నేను అనుకుంటారు. కానీ శరీరం వుంటుందా? ఉండదు, బూడిద అయిపోతుంది. కానీ శరీరం వుండేదన్నట్టుగానే జీవిస్తూ వుంటారు. అదే మాయలో జీవించడమంటే?

ఎవరైనా సరే ఎన్ని సార్లు చెప్పినా, గురువులు ఎన్ని సార్లు మీతో అనిపించినా మళ్లీ దేహం అనే భావంలోకి వచ్చేస్తారు, అదే మాయ. అందుచేత భూలోకంలో ఉన్నంత కాలమే మాయలో ఉంటారు, కానీ చనిపోయి పైలోకాలకి వెళ్ళిన తర్వాత మాయలో ఉండరు వాస్తవంలో వుంటారు, అంటే అప్పుడు వుండేది ఆత్మే కాబట్టి.

భూమిమీద ఉన్నప్పుడు శరీరం వుంది, ఆత్మ వుంది కాని ఆత్మ కనిపించదు, శరీరం కనిపిస్తుంది. అందుచేత కనిపించే శరీరం నేననే భావంలో ఉంటారు, కనిపించని ఆత్మ గురించి పట్టించుకోరు. ఈ మాయలో ఉండడం వల్ల చేయవలసిన దానికి భిన్నంగా చేస్తారు. ఎందుచేతంటే ఈ కనిపించే

దేహం నేను అనుకోవడం వల్ల. అందుచేత దేహ సుఖము, దేహ ఆరోగ్యము, దేహ అందం చూసుకుంటారు. దేహం కోసమే సంపాదిస్తారు, దేహం కోసమే ఖర్చు పెడతారు.

కానీ మరణించిన తర్వాత ఏం జరుగుతుందో తెలుసుకుంటే తాను దేహం కాదు, ఆత్మ అన్నది అర్థం కావడం వల్ల ఆత్మకే ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు, ఆత్మ లాభాల కోసం చూస్తారు. ఆత్మ పై లోకాల్లో ఉన్నతి పొందాలని చూసుకుంటారు, ఆత్మ సేవలే చేస్తారు. అందుకే మీరు చూడండి ఈ దేహం నేను అనుకుని ఈ భూమ్మీద ఉన్నంత కాలం దేహ సేవలు అంటే పుణ్యకర్మలు చేస్తారు. కానీ ఇది తెలుసుకున్న తర్వాత ఆత్మ సేవలు అంటే ముక్తి కర్మలు చేస్తారు.

ఆత్మ సేవల్లో అంటే ముక్తి కర్మల్లో కూడా చాలా రకాలు ఉన్నాయి. ఈ ధ్యాన మార్గంలో చేసేవన్నీ ఆత్మ సేవలే. ధ్యానయజ్ఞాల్లో చేసే సేవలు కానీ, శాఖాహార ర్యాలీలలో పాల్గొనడం కానీ, అటువంటి వాటికి సహకరించడం కానీ, ధన రూపేణ సహాయం చేయడం కానీ ఇవన్నీ ఆత్మ సేవలే. కానీ ఇవన్నీ ప్రారంభ స్థాయిలో చేసేవి, వీటి ఫలితం చాలా తక్కువ ఉంటుంది. ఇది అర్థమైనవాడు ఏం చేస్తాడంటే? ఈ ఆత్మ సేవల్లో అన్నిటికంటే ఉత్తమమైన గొప్పదైన సేవ చేస్తాడు.

అంటే? ఆత్మజ్ఞానాన్ని సంపాదించుకోండం, ఆ జ్ఞానాన్ని అందరికీ బోధించడం, అలా బోధించి అందరిలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించడం, అందరి ప్రవర్తనలో మార్పు తీసుకురావడం లాంటి సేవలు ఆత్మ సేవలలో అత్యున్నతమైన గొప్ప సేవ. ఎందుచేతంటే అజ్ఞానంలో ఉంటే చేయకూడని పనులు, తప్పులు, పాపాలు చేస్తారు, కష్టాలు తెచ్చుకుంటారు, వాళ్లు నష్టపోతారు, ఇతరులకు నష్టం కలిగిస్తారు. అలాంటి వారిని జ్ఞానవంతుల్ని చేస్తే వాళ్ళు చేయవలసినవే చేస్తారు, చేయకూడనివి చేయరు. అందుచేత వారు లాభం పొందుతారు ఇతరులకు కూడా లాభం కలిగిస్తారు.

అందుచేత జ్ఞానాన్ని పంచడమే అన్నిటికంటే చాలా ఉత్తమోత్తమమైన సేవ. మిగతా వాటికి రూపాయి ఫలితం వస్తే దీనికి వంద రూపాయల ఫలితం

వస్తుంది. మిగతా వాటి వల్ల జ్ఞానం రాదు, అజ్ఞానం పోదు.

రమణ మహర్షి, రామకృష్ణ పరమహంస, శంకరాచార్యులు, పత్రీజీ లాంటి వారు ఎంతో అద్భుతమైన జ్ఞానాన్ని బోధించారు. అలా బోధించడమే అన్నిటికన్నా గొప్ప సేవ.

మరణించిన తర్వాత జరిగేది తెలుసుకుంటే ఈ భూమిమీద ఉన్నవన్నీ ఉండనివే అనేది అర్థమవుతుంది, వాటికి ప్రాముఖ్యం ఇవ్వరు. ఈ భూమ్మీద ఉన్న వాటిని ఉపయోగించుకొని జ్ఞానాన్ని పెంచుకుంటారు. అందరూ ఆత్మలే కానీ జ్ఞానం పెంచుకోవడానికి భూమి మీద ఒక దేహం తీసుకుంటారు. ఆ దేహంతో ధ్యాన సాధనలు చేసి, జ్ఞానవంతమైన పుస్తకాలు చదవి, సందేశాలు విని, సేవలు చేస్తారు.

అందుచేత దేహ అవసరాలు చూసుకుంటూ శరీరాన్ని ఉపయోగించు కుంటూ జ్ఞానాన్ని పెంచుకుంటారు. ఆ జ్ఞానం పెంచుకోవడం వల్ల వాళ్ళకి మరణించిన తర్వాత ఏం జరుగుతుందో అన్నీ తెలుస్తాయి.

అప్పుడు ఇంకా ఎక్కువ దృష్టి పెడతారు. ఒక రకంగా మరణించిక ముందే మరణించిన వారు మాయలో నుంచి బయట పడతారని చెప్పుకోవచ్చు. పైకి వెళ్ళిన తర్వాత ఈ మాయకి సంబంధించినవేమి ఉండవు, వాస్తవమే ఉంటుంది. అక్కడి వాళ్ళని కలుస్తారు, వాళ్ళు చెప్పే సందేశాలు కూడా ఆత్మకు సంబంధమైనవే ఉంటాయి, ఆత్మకు లాభించేవే ఉంటాయి. అక్కడ వీళ్ళు తీసుకునే నిర్ణయాలు కూడా ఆత్మ గురించే తీసుకుంటారు.

అప్పటిదాకా వీళ్లు నా పిల్లలు, ఈవిడ నా భార్య, ఆయన నా భర్త అనుకుంటారు. పైలోకాలకి వెళ్ళినప్పుడు అంతా వేరే వేరే లోకాల నుంచి వచ్చారు, అంతా ఒకటే అని తెలుసుకుంటారు. ఉన్నంత కాలం జ్ఞానం సంపాదించుకోవడానికి ఇవన్నీ అవసరం కాబట్టి ప్రకృతి ఈ ఏర్పాటు చేసింది అని అర్థమవుతుంది. అందుచేత అవసరాలు చూసుకుంటూ జ్ఞానాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తారు.

అలాగే చేసిన కర్మలను బట్టే మరణం తర్వాత తీసుకువెళ్ళబడే లోకాలు ఆధారపడి ఉంటాయి. పాప కర్మలు చేయడం వల్ల ఈ లోకానికి

వచ్చాను ఈసారి వెళ్ళినప్పుడు ఇంక పాప కర్మలు చేయకూడదు అని నిర్ణయించుకుంటారు. పుణ్య కర్మలు చేసి స్వర్గ లోకం లాంటి లోకానికి వెళ్తారు. అప్పుడు అనుకుంటారు ఓ నేను పుణ్యకర్మలు చేసి రావడం వల్లే ఈ లోకానికి రాగలిగాను అని.

అలాగే జ్ఞానం సంపాదించుకున్న వాడు ఊర్ధ్వ లోకాలకి అంటే జనాలోకం పైన ఉన్నటువంటి లోకాలకి చేరుకున్నప్పుడు అనుకుంటాడు! ఓ.. నేను భూమిమీద ఉన్నప్పుడు జ్ఞానం సంపాదించుకోవడం వల్లే ఇప్పుడు ఇంత గొప్ప లోకానికి చేరుకోగలిగాను అని.

అంటే భూమ్మీద ఉన్నప్పుడు పాప కర్మలు, పుణ్యకర్మలు కాదు ఆత్మ కర్మలే చేయాలి. అందులోనూ చాలా గొప్ప ఫలితం ఇచ్చేటువంటి జ్ఞానాన్ని సంపాదించుకోవాలి, అప్పుడే పై లోకాలలో వారు గొప్పవారుగా భావించ బడతారు అన్నది అర్థమవుతుంది.

అందుచేత భూలోకంలో ఉంటే ఉండని వాటికి ప్రాముఖ్యం ఇస్తారు. కానీ పైలోకాలకి వెళ్ళినా, పైలోకాల్లో ఏం జరుగుతుందో తెలుసుకున్నా ఉండే వాటికే ప్రాముఖ్యం ఇస్తారు. మీరు ఎంత జ్ఞానం సంపాదించుకుంటే అంత ఉన్నతమైన స్థితికి ఎదుగుతారు, అందుకే జ్ఞానం మీద దృష్టి పెట్టండి. ఎంత జ్ఞానం పెరిగితే మీ జన్మలు అంత తగ్గిపోతాయి, జ్ఞానం పెరగకపోతే జన్మలు పెరుగుతూ ఉంటాయి.

జ్ఞానం పొందాలంటే చేయవలసిన “శ్వాస మీద ధ్యాస” ధ్యానం చేయాలి, ఆహార నియమాలు పాటించాలి, జ్ఞానవంతమైన పుస్తకాలు చదవాలి. మీరు మీ జ్ఞాన పరిధిని పెంచుకోవాలంటే మీరు తెలుసుకున్న జ్ఞానపరమైన విషయాలు అన్నీ కూడా ఒక పుస్తకంలో వ్రాసుకుంటూ వుండాలి.

అందుచేత తెలుసుకోండి మీరు భూలోకంలో ఉన్నంత కాలమే మాయలో ఉంటారు. మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే మాయలో ఉండరు వాస్తవంలో ఉంటారు. చేయవలసినవే చేస్తారు, పొందవలసినవన్నీ పొందుతారు, అద్భుతంగా ఎదుగుతారు, కబీర్ చెప్పినట్టు అమరులవుతారు.

**మరణం తర్వాత జరిగేది మీరు తెలుసుకుంటే "మీరు సంపాదించుకున్న జ్ఞానమే మీకు లాభిస్తుందని తెలుసుకుంటారు".**

పై లోకాల్లో ఉన్నత స్థితి పొందాలంటే జ్ఞానం పెంచుకోవాలని తెలుస్తుంది. ఎందుచేతంటే పైకి వెళ్ళిన తర్వాత జ్ఞానం ఉన్నవాడికి ఎక్కువ విలువ ఉంటుంది. జ్ఞానం లేని వాడికి అక్కడ పెద్ద విలువ ఉండదు. అదే భూమ్మీద అయితే డబ్బు ఉన్నవాడికి ఎంతో గౌరవము, విలువ ఇస్తారు, డబ్బు లేని వాడిని చాలా హీనంగా చూస్తారు.

అలా పైకి వెళ్ళాక భూమ్మీద ఎన్ని కోట్లు ఉన్నా సరే, ముకేష్ అంబాని లాంటి వాడైనా సరే జ్ఞానం పొందకపోతే చాలా తక్కువగానే చూస్తారు. అక్కడ అసలు భూమ్మీద మనకి ఏముంది? అన్నది వాళ్ళెవరు పట్టించుకోరు, చేసే పనులను బట్టే గౌరవం ఉంటుంది కాని ధనాన్ని బట్టి ఉండదు.

అందుచేత మరణించక ముందే మరణిస్తే పైలోకాల్లో ఉన్నత స్థితి పొందడానికి, అక్కడ గౌరవం, విలువ పెరగడానికి జ్ఞానం పెంచుకోవాలని తెలుస్తుంది. కాబట్టి మరణించిన తర్వాత జరిగేది తెలుసుకున్నవారు జ్ఞానానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు, జ్ఞానం పొందడానికి ప్రయత్నిస్తారు, దానికి కావలసిన కృషి చేస్తారు.

కానీ లోకంలో ఎక్కువ శాతం మంది జ్ఞానం మీద దృష్టి పెట్టట్లేదు, జ్ఞానం యొక్క విలువ తెలుసుకోవట్లేదు. ఎంతసేపూ సంసారము, పిల్లలు, మనవలు, డబ్బు మీదే దృష్టి పెడతారు. దానికి కారణం మరణించిన తర్వాత జరిగే దాని గురించి అవగాహన లేకపోవడమే.

**ఎవరైనా మరణానంతర జీవితం గురించి తెలుసు కున్నప్పుడు "ఆత్మ బంధువులతో గడపడానికే ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు, వాళ్ళతో మాట్లాడడానికే ఆసక్తి చూపిస్తారు".**

సహజంగా ఎవరైనా దేహ బంధువులతో ఎక్కువ గడుపుతారు, అంటే రక్త సంబంధీకులు, కనిపించినా, ఫోన్ చేసినా ఎంతో ఆసక్తిగా మాట్లాడతారు, పలకరిస్తారు.

కానీ మరణానంతర జీవితం గురించి తెలుసుకున్నప్పుడు, ఆత్మ మీద ఆసక్తి పెరుగుతుంది. అప్పుడు ధ్యానులు కనిపించినా, ధ్యానులు ఫోన్ చేసినా వాళ్ళతో గంటలు గంటలు మాట్లాడతారు. ఆసక్తి చూపిస్తారు. ట్రైన్‌లో ప్రయాణం చేసినా అంతే, ఏమి చేసినా సరే ఆత్మసంభంధమైన సంభాషణలే ఉంటాయి.

నేను ఆత్మ అన్నది అవగాహన కలిగినప్పుడు అటువంటి ఆసక్తి తెలియకుండానే పెరుగుతుంది, పెరగాలి కూడా. అలా పెరగడమే నేను ఆత్మ అన్నట్టుగా జీవించడం, ఇది ఒక గొప్ప మార్పు. ఇటువంటి లక్షణం మీలో కనిపిస్తే కచ్చితంగా మీరు నేను ఆత్మ అన్నట్టుగా జీవిస్తున్నట్టే లెక్క. అలాగే ఫంక్షన్స్ కి వెళ్ళడం మీద అంత ఆసక్తి ఉండదు. కానీ ఈ ఆత్మ కార్యక్రమాలకి, ధ్యాన కార్యక్రమాలకి చాలా ఆసక్తితో వెళ్తూ ఉంటారు.

ఈ మార్గంలో మీరు ఎంత ఎదిగితే మీకంత జ్ఞానం పెరుగుతున్నట్టు లెక్క, జ్ఞానం ఎంత పెరుగుతూ ఉంటే మీ దుఃఖం అంత తగ్గుతూ ఉంటుంది. ఒక రకంగా చెప్పాలంటే! దేహ బంధువుల కంటే, ఆత్మ బంధువులలో గపడడానికి, మాట్లాడటానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తారు.

**మరణించిన తర్వాత జరిగేది తెలిస్తే! కుటుంబంలోని వారంతా అంటే నా భార్య, నా భర్త, నా పిల్లలు అనుకునే వారంతా నా వాళ్ళు కాదు అని తెలుస్తుంది.**

ఎందుచేతనంటే తాను ఆత్మను అని ఎలా తెలుసుకుంటారో తన వారు అనుకునేవారు కూడా ఆత్మలే! తాను ఏదో ఒక లోకం నుంచి వచ్చి దేహం ఎలా తీసుకున్నాడో! వారంతా ఇతర లోకాల నుంచి వచ్చి దేహాలు తీసుకున్న వారే అని అర్థమవుతుంది.

తన పని పూర్తి అయితే తాను ఎలా నిష్క్రమిస్తాడో వారు కూడా వారి పని పూర్తి అయితే అలా నిష్క్రమించవలసిన వారే అని అర్థమవుతుంది.

అందుచేత భార్య మీద, భర్త మీద, పిల్లల మీద మమకారం వుండదు, ధనం మీద వ్యామోహం పోతుంది. అందుచేత కుటుంబంలోని వారి కోసం తప్పులు, పాపాలు చేయరు. అధర్మంగా సంపాదించరు. పాపాలు మూట కట్టుకోరు. ఇవన్నీ అమరులు కావటానికి ఎంతో ఉపకరిస్తాయి.

అలాగే మరణించిన తరువాత జరిగేది తెలుసుకుంటే! "కుటుంబ సభ్యులకు, బంధువులకు ఎవరికి ఏమైనా అంటే దూరమైనా, చనిపోయినా ఏడవరు, బాధపడరు. కానీ వారికి అవసరమైన సహాయం చేస్తారు, సేవలు చేస్తారు, కావలసినవన్నీ చూసుకుంటారు.

అందరి మీద మమకారం లేకపోవడం వల్ల మరణించిన తరువాత వచ్చిన సహాయకులు కూడా పైలోకాలకు వెళ్ళిపోతారు. ప్రేతాత్మలు కారు, ఎంతో సమయాన్ని ఆదా చేసుకుంటారు.

**మరణించిన తర్వాత జరిగేది తెలిస్తే! ప్రస్తుత భార్యా, పిల్లలే కాదు, అంతకు ముందు కూడా ఎంతోమంది భార్యలు, భర్తలు, పిల్లలు వున్నారని తెలుస్తుంది.**

సహజంగా ప్రస్తుతం వున్న భార్యనే భార్య అనుకుంటారు. భర్తనే భర్త అనుకుంటారు. పిల్లలనే పిల్లలు అనుకుంటారు. కానీ మరణించిన తరువాత జరిగేది తెలుసుకుంటే అంతకుముందు జన్మలలో ఎంతోమంది భార్యలు, భర్తలు, పిల్లలు వున్నారని తెలుస్తుంది.

ఇది మనకి బాగా అర్థం కావాలంటే మహాభారతంలో అభిమన్యుని విషయంలో జరిగింది తెలుసుకుంటే తెలుస్తుంది. మహాభారత యుద్ధంలో అభిమన్యుడు పద్మవ్యూహంలో చిక్కుకుని మరణించాడు. అర్జునుడు యుద్ధం నుండి తిరిగి వచ్చేసరికి ఈ విషయం తెలిసింది.

అప్పుడు అర్జునుడు తన కొడుకు అభిమన్యుడు చనిపోయాడని విపరీతంగా ఏడ్చాడు. నీ వల్లే ఇదంతా జరిగిందని శ్రీ కృష్ణుడిని నిందించాడు. అప్పుడు శ్రీ కృష్ణుడు అర్జునుని సూక్ష్మ శరీరంతో అభిమన్యుడు వుండే లోకాలకు పంపించాడు.

అక్కడ అభిమన్యుని చూసి అర్జునుడు పలకరించాడు. అప్పుడు అభిమన్యుడు ఎవరు నువ్వు అన్నాడు. అర్జునుడు ఆశ్చర్యపోతాడు. నీ తండ్రిని అని అర్జునుడు బదులు ఇచ్చాడు. అప్పుడు అభిమన్యుడు ఏ తండ్రివి అని ప్రశ్నిస్తే అర్జునుడు ఆశ్చర్యపోయాడు. అప్పుడు అర్థమైంది. వాడితో తన అనుబంధం తీరిపోయిందని తెలుసుకున్నాడు. తిరిగి శ్రీ కృష్ణుని వద్దకు వచ్చాడు, జరిగింది చెప్పి మరలా యుద్ధానికి సిద్ధమయ్యాడు.

దీనిని బట్టి ప్రతీ ఒక్కరికి ఇంకా ఎంతోమంది భార్యలు, భర్తలు, పిల్లలు, తల్లులు, తండ్రులు వున్నారని తెలుసుకోవచ్చు. ఇదంతా మరణించిన తరువాత జరిగేదని తెలుసుకోవడం వల్ల తెలుస్తుంది. అందువల్ల వారందరి మీద ఉన్న మమకారం, వ్యామోహం పోతుంది!

**మరణించిన తర్వాత జరిగేది తెలుసుకుంటే? "తాను సంపాదించినవి ఏవీ మరణించిన తర్వాత కూడా రావు అని తెలుసుకుంటారు".**

**"మరణించిన తర్వాత జరిగేది తెలుసుకుంటే తాను సంపాదించినవి కానీ, నావి అనుకున్నవి కానీ, నా వాళ్ళు అనుకున్న వాళ్ళు కానీ, పదవులు కానీ, హోదా, బిరుదులు, అవార్డులు, ఉన్నతమైన ఉద్యోగాలు కానీ ఎంత గొప్ప వైనా సరే కూడా రావు అని, పైకి వెళ్ళేటువంటి తనకు అంటే ఆత్మకు ఉపయోగపడవని తెలుసుకుంటారు".**

తాను కష్టపడి సంపాధించినవి, కూడబెట్టినవి, నావి అనుకున్నవి అంటే ధనం, సంపదలు, ఆస్తులు, భూములు అన్నీ తనవి కావని, తన కూడా రావని తెలుసుకుంటారు.

మరణించిన తరువాత జరిగేది తెలుసుకుంటే **"ధన సంపాదన మీద ఆసక్తి తగ్గుతుంది, ఉన్నదానితో తృప్తిగా జీవిస్తారు".** అందుచేత ఎప్పుడూ కూడా ఉన్నదానితో తృప్తిపడండి, మీకు అర్హత పెరిగితే మీరు ప్రయత్నించకపోయినా ఆటోమేటిక్‌గా అన్నీ వస్తాయి. ఈ విషయం గుర్తించకుండా ఆశపడి చెయ్యకూడని పనులు చేస్తే ఉన్నవి పోతాయి. అందుచేత ఉన్నదానితో తృప్తిగా జీవించండి. అవసరాలకు పరిమితం అయితే మీరు చాలా తృప్తిగా ఉంటారు, జీవితంలో ఏ లోటు రాదు.

నా జీవితంలో అదే జరిగింది. నేను 2002 నవంబర్లో పత్రిగారి పరిచయం అయ్యాక వ్యాపారాలు మానేశాను. 2003 ఫిబ్రవరిలో మేడంకి అగ్ని ప్రమాదం జరిగింది. దానికి లక్షల మీదే డబ్బు ఖర్చు పెట్టాల్సి వచ్చింది.

అంతే కాకుండా పిల్లల్ని బయటికి పంపేశాను. వాళ్ళకి ఇవ్వాల్సింది అంటే డబ్బు, ఆస్తులు వాళ్ళకి ఇచ్చేసాను. అప్పుడు ఉన్న పరిస్థితి చూస్తే ఆస్తులు కోట్ల మీద ఉన్నాయి, ధన పరంగా చూస్తే చాలా తగ్గిపోయింది.

ఇందులోకి వచ్చాక ఈ సేవల నిమిత్తం కొన్ని ఖర్చులు పెరిగాయి. మూడు రోజుల క్లాసులు పెట్టడం, దాని మెయింటనెన్స్, ప్రచారం కోసం అన్ని చోట్లకి తిరగడం, అలాగే సహజ సిద్ధంగా ఉండే అవసరాల వల్ల ఖర్చు పెరిగింది, కొంచెం ఇబ్బంది పడ్డాను. నాలుగేళ్ళు అయ్యే సరికి ఈ పుస్తకాలు ప్రింట్ చేయడానికి మళ్లీ ఎంతో డబ్బు అవసరం అయ్యింది.

ఒక రకంగా ఆ టైంలో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాను. అయినా సరే అవసరాలకు పరిమితమై ఎక్కడికక్కడ కక్కుర్తిగానే జీవించాను. అలా 2012 దాకా ఒక రకంగా చెప్పాలంటే 10 సంవత్సరాలు అంత ఇబ్బందిగా ఉన్నా మరల వ్యాపారం చేసి సంపాదించే ప్రయత్నం చేయలేదు. ఎందుకో తెలియదు ఈ మార్గంలో తిరగడము, ఈ జ్ఞానాన్ని అందించడము, ఈ సేవల్లో పాల్గొనడమే చేశాను.

అప్పుడు కడ్తాల్ కి డొనేషన్ ఇవ్వాలంటే మూడు నాలుగు నెలల నుంచి ఆదా చేసి ఆ డబ్బు మేడంకి ఇచ్చేవాడిని. ఆవిడ ఒక లక్ష, రెండు లక్షలు అయ్యాక పట్టుకెళ్లి సార్ చేతికి ఇచ్చేది. అప్పుడు పరిస్థితి అలా ఉండేది. మేము చేసిన సేవల వల్లో, పుణ్యం వల్లో 2013 నుంచి చాలా మార్పులు వచ్చాయి, వ్యాపారం చేయకపోయినా ఆర్థికంగా చాలా పుంజుకోవడం జరిగింది.

అందుచేత వున్న దానితో తృప్తిగా వుండండి, అత్యాశకు పోకండి. మీకు యోగ్యత వుంటే, అంటే అర్హత ఉంటే ఆటోమేటిక్ గా ఏదో ఒక రూపంలో వస్తుంది. ఏదో సంపాదించేద్దాం అని చెయ్యకూడని పనులు చేస్తే ఉన్నవి పోతాయి, అర్హత ఎంత ఉంటే అంతే వస్తుంది. అర్హతను బట్టి అలాంటి

కుటుంబంలో పుట్టారు, అలాంటి కుటుంబంలో జీవిస్తున్నారు, అందుచేత ఉన్న దానితో తృప్తి పడాలి.

మీకున్న ధనాన్ని ఆత్మ కోసం అంటే మీకోసం ఖర్చు పెడితే కచ్చితంగా మీరు లాభం పొందుతారు. ఇది నా జీవితంలో జరిగింది. నా మొత్తం జీవితంలో కక్కుర్తిగా బ్రతికిన సమయం ఆ 10 సంవత్సరాలు. ఎప్పుడూ అలా బ్రతకలేదు, అది ప్రకృతి పరీక్ష అనుకున్నాను.

ఉన్న డబ్బు ఆత్మ కార్యాలకి, ఆత్మ సేవలకే ఖర్చు పెట్టాను, వినోదాలు, ఆడంబరాలు ఇలాంటివి ఏమీ లేవు. అందుచేత ధనాన్ని భౌతిక సుఖాలకు కాకుండా ఆత్మ ఉన్నతికి, ఆత్మ లాభాలకు ఉపయోగించాలి, అంటే ఆత్మ సేవలు చేయాలి.

## తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము

website address : www.tst.org.in

a) తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు Google Maps Location తెలుసుకోవచ్చు.

b) తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు PDF రూపంలో కలవు. వాటిని ఉచితంగా Download చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.

c) తటవర్తి దంపతుల సందేశాలు Concept వారీగా YouTube Play lists రూపంలో ఇవ్వడం జరిగింది.

d) తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.

e) తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.

5. భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణా తరగతుల రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర, 8555995217**

**మరణానంతరం గురించి తెలుసుకుంటే? "ఉండని వాటికి ప్రాముఖ్యం ఇవ్వరు, ఉండే వాటికే ప్రాముఖ్యం ఇస్తారు".**

మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే తాను అప్పటిదాకా చేసినవి, సాధించినవి, పొందినవి, సంపాదించినవి, సమకూర్చుకున్నవి, గొప్పలు చెప్పుకున్నవి, సంపాదించుకుని మురిసిపోయినవి ఏవీ ఉండవు, కూడా రావు అన్నది తెలుస్తుంది. ఏమీ ఉపయోగపడవు, పడిన కష్టమంతా వృధా అని తెలుస్తుంది.

మరి నేను కూడా పత్రిగారు పరిచయం కాక ముందు ఈ శరీరం శాశ్వతం అనుకున్నాను, ఈ శరీర సుఖమే నా సుఖం అనుకున్నాను. ఈ శరీరానికి కలిగే లాభమే నా లాభం అనుకున్నాను. సంపాదించినవన్నీ చూసుకుని అహంకరించాను. ఎప్పుడైతే పత్రిగారు పరిచయమయ్యారో ఏ శరీరం కోసం 53 సంవత్సరాలు నేను కష్టపడ్డానో ఆ శరీరం నేను కాదు అన్నాడాయన.

పత్రి గారు మనందరికీ దిక్సూచి లాంటి వారు. దిక్సూచి ఎప్పుడూ కూడా ఉత్తరం వైపుకే చూపిస్తూ ఉంటుంది. అలాగే పత్రిగారు మన గమ్యాన్నే చూపిస్తారు. ఏం చేయాలో? ఏం చేయకూడదో? ఎలా నడుచుకోవాలో? ఎలా నడుచుకోకూడదో? ఎలా మాట్లాడాలో? ఎలా మాట్లాడకూడదో? అర్థమయ్యే రీతిలో బోధిస్తారు.

పత్రి గారు మీ జీవితంలో ప్రవేశించకముందు మీ జీవితాలు ఒక రకంగా ఉన్నాయి, ఆయన ప్రవేశించిన తర్వాత పూర్తిగా మారిపోయాయి. అంతకు ముందు అంతా అర్థం లేని జీవితం జీవించాం, కానీ ఇప్పుడు అర్థవంతమైన జీవితం జీవిస్తున్నాం.

పత్రి గారు శరీరం బూడిద అయిపోయినా, ఆత్మ ఉంటుందని

చెప్పారు. అంటే ఉండేది ఆత్మ, ఉండనిది శరీరము అన్నది నాకు అర్థమైంది. ప్రతి విషయం బాగా లోతుగా ఆలోచించేవాడిని గుడ్డిగా నమ్మేవాడిని కాదు, పూర్వం నుంచి వస్తుందని గుడ్డిగా అనుసరించేవాడిని కాదు, ఎవరైనా పెద్దలు చెప్తే కొంచెం ఆలోచించే వాడిని. అలాగే పత్రిగారు చెప్పగానే ఆలోచనలో పడ్డాను. నాకు తెలుసున్నది కొంతే, వారికి ఎన్నో తెలుసు. అసలు ముందు అంతటి గొప్పవాళ్ళు చెప్పినప్పుడు ఆచరించాలి అనే అభిప్రాయం కూడా ఉండేది.

కనుక ఇక్కడ ఉండేది ఆత్మ, ఉండనిది శరీరం అన్నది అర్థమైంది. అందుకే కొంచెం అధ్యయనం చేశాను. కూడా రాని ధనాన్ని సంపాదించడానికి ఎందుకు ఇంత కష్టపడడం? అనిపించింది. ఆ ధనం అధర్మంగా సంపాదిస్తున్నానని నాకు తెలుసు. వుండని ధనాన్ని అధర్మంగా సంపాదించడం, తప్పులు చేసి సంపాదించడం ఏమిటి? అని అనిపించింది, వెంటనే వ్యాపారాలు మానేశాను.

ఇప్పుడు నేను సంపాదించకపోతే నాకు గాని నా కుటుంబానికి గాని ఏ లోటు లేదు. ఇంకా ఎందుకు నేను కష్టపడడం? ఈ ఉండని వాటి కోసమా? ఈ దేహం కోసమా? అని చెప్పి అవన్నీ పూర్తిగా మానేసాను. ఉండే ఆత్మ గురించే ఆలోచించాను, ఆత్మకే ప్రాముఖ్యం ఇచ్చాను. ఆత్మకు లాభించేవి, ఆత్మ ఉన్నతి కలిగించేవి సంపాదించడం మొదలుపెట్టాను.

ఆత్మకు నష్టం కలిగించే అధర్మమైన పనులు, పాపపు పనులు, అన్యాయపు పనులు అన్నీ మానేసాను. అలాగే నాకున్న ధనాన్ని ఆత్మ ఉన్నతి కోసం వెచ్చిస్తే ఎంత లాభం పొందుతానో తెలిశాక అప్పటివరకు దేహ లాభాల కోసం, దేహ సుఖం కోసం, దేహం కోసం అనవసరంగా ఖర్చు పెట్టేవాటిని ఆత్మ సేవలకి ఉపయోగించడం మొదలుపెట్టాను.

మాకున్న ధనాన్ని ఆత్మకు లాభించే జ్ఞానాన్ని పెంచుకోవడానికి ఉపయోగించుకుంటున్నాం. అందుకే ఈ స్థాయికి రాగలిగాం.

అందుచేత  ఆత్మకు లాభించే కర్మలే అంటే ముక్తి కర్మలే చేయడం మొదలుపెట్టాం.

ఇంతకు ముందు అలవాట్లు, ఇష్టాలు దేహానికి లాభించేవే ఉండేవి. ఇప్పుడున్న అలవాట్లు, ఇష్టాలు ఆత్మకు లాభించేవే వున్నాయి. అందుచేత మీరైనా సరే, ఇవ్వబడిన దానితో తృప్తిగా జీవించాలి. మీకున్న దాంట్లో  కొంత ఆత్మ లాభానికి, ఆత్మ సేవలకి, ఆత్మోన్నతికి ఖర్చు పెట్టాలి.

మీ సమయాన్ని కూడా వృధా చేయకూడదు. మీ మాటలు కూడా ఆత్మకు లాభం కలిగించే విధంగా ఉండాలి. ఆవేశాలు, కోపాలు, పంతాలు, పట్టింపులు ఏమీ వద్దు. అంతా ఒకటే అన్నది మర్చిపోకండి. వాళ్ళు అజ్ఞానంలో ఉన్నారు, మీరు జ్ఞానం పెంచుకుంటున్నారు. వాళ్ళు ఆవేశపడినా మీరు ఆవేశపడకూడదు, వాళ్ళు కంగారుపడినా మీరు కంగారు పడకూడదు.

అందుచేత మరణించిన తర్వాత జరిగేది మీరు తెలుసుకున్నట్లయితే **“ఉండే దానికి అంటే మరణించిన తర్వాత ఉండే వాటికి ప్రాముఖ్యం ఇస్తారు, ఉండని వాటికి ప్రాముఖ్యం తగ్గిస్తారు”.**

ఇలాంటి మార్పు మీలో కనిపిస్తుంటే, మీకు ఇక్కడ ఎలాంటి జీవితం ఉన్నా, ఎలాంటి పరిస్థితిలో మీరు ఉన్నా, శరీరం వదిలిన తర్వాత అద్భుతమైన లోకాలకు చేరుకుంటారు, అద్భుతమైన భవిష్యత్తు ఉంటుంది.

కానీ భూమి మీద చూసుకుంటే నా జీవితం ఇలా మారిపోయింది ఏమిటి? అని అనుకుంటారు. ఇంతకు ముందుకంటే పూర్తిగా భిన్నంగా, విరుద్ధంగా ఉందేమిటి? అని అనుకుంటారు. ఖచ్చితంగా ఇతరులకి మీరు పిచ్చివారిలా కనిపిస్తారు.

**మరణం తర్వాత జరిగేది జీవించి ఉండగానే తెలుసుకుంటే "దేహం కోసం చేసే చాలా ఖర్చులు వృధా అని తెలుసుకుంటారు".**

జీవించి ఉన్నప్పుడు దేహానికి కలిగే లాభాలన్నీ తనకు కలిగే లాభాలు అనుకుంటారు. కానీ **"మరణించిన తర్వాత నేను దేహం కాదు ఆత్మ అని తెలుసుకుంటారు".** దేహం కోసం, దేహ లాభం కోసం కష్టపడి సంపాదించు కున్నవి ఏవీ కూడా రావు, వాటి వల్ల ఆత్మైన నాకు ఏ ఉపయోగం లేదు అన్నది తెలుస్తుంది.

ప్రతి ఒక్కరు ఎంతో కష్టపడి డబ్బు సంపాదిస్తున్నారు. ఈ సంపాదించిన డబ్బుని దేహం కోసం, దేహ అవసరాల కోసమే ఖర్చు పెడుతున్నారు, ఎవరి ఆర్థిక స్థితిని బట్టి వాళ్ళు ఖర్చు పెడుతున్నారు. వేలు ఖర్చు పెట్టేవాళ్ళు ఉన్నారు, లక్షలు ఖర్చు పెట్టేవాళ్ళు ఉన్నారు, కోట్లు కూడా ఖర్చు పెట్టేవాళ్ళు ఉన్నారు.

మరణించిన తర్వాత జరిగేది ఎప్పుడైతే తెలుసుకుంటారో అప్పుడు అవన్నీ వృధా అన్న సంగతి తెలుస్తుంది. వారు చేసే ఖర్చులు మారిపోతాయి. తనకున్న ధనాన్ని ఆత్మ కోసం, ఆత్మ లాభాల కోసం, ఆత్మ జ్ఞానం సంపాదించు కోవడం కోసం వినియోగిస్తారు.

నా విషయానికి వస్తే నేను బాగానే సంపాదించేవాడిని, అప్పుడున్న అవగాహనతో ఏదో పుణ్య కార్యాలు చేస్తే భోగాలు వస్తాయి, దేహంతో సుఖ పడొచ్చు అనే భావంతో ఆ డబ్బుని దేహ సేవలకే ఎక్కువ ఉపయోగించేవాడిని. అటువంటి కార్యక్రమాలు నిర్వహించేవాడిని. ఫ్రీగా హోమియోపతీ హాస్పిటల్ మెయింటైన్ చేసేవాళ్ళం. మా మేడం 25 సంవత్సరాలు ఆడవాళ్ళకి చేతి వృత్తుల్లో ఫ్రీగా ట్రైనింగ్ ఇచ్చేది. ఇలా కొన్ని సేవలు చేసేవాళ్ళం.

పత్రిగారు పరిచయం అయ్యాక 'నువ్వు దేహం కాదు ఆత్మ' అన్నారు. ఆశ్చర్యమేసింది! తర్వాత ఇంకోటి చెప్పారు "మానవ సేవే మాధవ సేవ" అంటారు కాని కాదు, "మాధవ సేవే మానవ సేవ" అని చెప్పారు. ఆయన మానవుడికి అంటే దేహానికి చేసే సేవ వల్ల ఆత్మకు లాభం లేదు, ఆత్మకు చేసే సేవే మానవుడికి లాభించేది అని చెప్పారు.

**"మరణించిన తర్వాత జరిగేది జీవించి వుండగానే తెలుసుకుంటే ఆత్మ సేవలు చేస్తారు".**

ఆత్మ సేవలు చెయ్యాలని తెలిసిన వెంటనే మేమిద్దరం దేహానికి లాభించే సేవలు ఆపేసి, ఆత్మకు లాభించే మూడు రోజుల ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం ప్రారంభించాము. అప్పుడు దేహ సేవలకు ఖర్చు పెట్టే ఆ డబ్బుని, ఆత్మ సేవలకు ఖర్చు పెడుతున్నాం. అంతకుముందు సరదాలకి కొన్ని ఖర్చులు చేసేవాళ్ళం, కానీ ఇది అర్థమైన తర్వాత ఆ ధనాన్ని జ్ఞానం సంపాదించడానికి ఖర్చు పెడుతున్నాం. మనసును సంతోష పరచడానికి చేసే వినోదాలు వల్ల ఏ ప్రయోజనం లేదు అని తెలుసుకున్నాం.

నేను ఖర్చుల విషయంలో చాలా కక్కుర్తిగా ఉండేవాడిని. ఎందుకంటే వృధాగా ఖర్చు పెట్టే బదులు ఆ డబ్బుని ఏదో పుణ్య కార్యాలకి, లోక కళ్యాణానికి ఉపయోగిస్తే మంచిది అనే భావంలో ఉండేవాడిని. ఇందులోకి వచ్చాక కూడా అదే అలవాటు కొనసాగింది.

మీరు నా చెప్పులు చూస్తే 100 రూపాయల లోపే ఉంటాయి. అవే వాడతాను. 3000, 4000 రూపాయలవి కూడా ఉన్నాయి. నా ఆలోచన ఏమిటంటే? ఇవి ఎంత కాలం మన్నుతాయో, అవీ అంత కాలమే మన్నుతాయి. ఆ 3000, 4000 ఎందుకు వృధా చేయాలి? ఆ ధనం లోక కళ్యాణకరమైన పనికి ఉపయోగిస్తే ఆ ఫలితం నాకు ఎంతో లాభం కలిగిస్తుంది కదా అని ఆలోచించేవాడిని.

అలాగే నా బట్టలు చూస్తే వెలిసిపోయి, పొట్టిగా ఉండేవి. ఆ బట్టలు వేసుకుని క్లాస్ చెప్పడానికి వెళ్తే వీడా క్లాస్ చెప్పేది? అనే భావంతో ఉండేవారు. సబ్జెక్ట్ విన్న తర్వాత మధ్యాహ్నానికి నా మీద నమ్మకం వచ్చేది. ఓ... ఈయన దగ్గర చాలా సబ్జెక్ట్ వుంది, చెప్పగలడు అని.

తర్వాత అర్థమైంది, క్లాసులు చెప్పాలి అంటే డ్రస్ కోడ్ కూడా బాగుండాలి అని. 'First Impression is the Best Impression' అంటారు కదా? అందుకే నేను ఇప్పుడు అదే ఆచరిస్తున్నాను, అందరికీ అదే చెపుతున్నాను. ముందు మన మాటలు వినాలంటే డ్రెస్ కోడ్ బాగుండాలని మార్చుకున్నాను.

అలాగే రైల్లో ప్రయాణించినప్పుడు స్లీపర్లోనే వెళ్ళేవాడిని ఆస్తి చూస్తే కోట్ల మీదే ఉండేది. ఎందుకు కక్కుర్తి? దానికి ఖర్చు పెట్టే బదులు ఆ డబ్బుని ఆదా చేస్తే క్లాసులో పుస్తకాలు ఫ్రీగా ఇవ్వచ్చు, పుస్తకాలకి మంచి డిస్కౌంట్ ఇవ్వచ్చు అని ఆలోచించేవాడిని.

ఆ డబ్బుని ఆత్మ లాభాల కోసం ఉపయోగించడం వల్ల మరణించిన తర్వాత ఎంతో లాభిస్తుందని తెలుసుకున్నాను. అందుచేత ఆత్మ అవసరాలకు ధనాన్ని ఖర్చు పెట్టేవాడిని. ఆత్మ లాభం కోసం చేసే ఖర్చులన్నీ ఎలా లభిస్తాయో! మరణించిన తర్వాత మనల్ని సహాయకులు గొప్ప లోకాలకు తీసుకు వెళ్తున్నప్పుడు అర్థమవుతుంది.

ఓ పెద్ద ప్యాలస్‌లో ఉండడం, బిల్డింగ్‌లో వుంటే ఎలా వుంటుంది? ఏదో పెంకుటింట్లోనో, ఓ రేకుల షెడ్‌లోనో వుంటే ఎలా వుంటుంది? ఆలోచించండి. అలాగే చనిపోయిన తరువాత అధో లోకాలకి చేరుకోవడం వేరు, గొప్ప ఊర్ధ్వ లోకాలకి చేరుకోవడం వేరు. అధో లోకాలకి కర్మలను బట్టి వెళ్తారు, ఊర్ధ్వ లోకానికి ఆత్మజ్ఞానం ఉన్నవారు, ఆత్మకు లాభించే సేవలు చేసిన వారు చేరుకుంటారు.

అధోలోకాలకి చేరుకున్న వాళ్ళకి కర్మలను బట్టే జన్మ ఉంటుంది. ఊర్ధ్వ లోకాలు చేరుకున్న వాళ్ళకి ఎలాంటి జన్మ కావాలంటే అలాంటి జన్మ ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. స్త్రీ గానా? పురుషుడి గానా? ధనవంతుడి గానా? పేదవాడి గానా? ఎలాంటి కుటుంబంలో పుట్టాలి? అన్న ఛాయిస్ ఉంటుంది. అప్పుడు ఇంకా చాలా తొందరగా ఈ జన్మలు పూర్తి చేసుకుంటారు.

అందుచేత ఈ మార్గంలోకి వచ్చిన మీరు ఇది అర్థం చేసుకుని మీకున్న సమయాన్ని, ధనాన్ని, శక్తిని, వాక్కుని, ఏ వనరులు ఉంటే ఆ వనరుల్ని ఆత్మ లాభానికి, ఆత్మ ఉన్నతికి, ఆత్మ ఎదుగుదలకి ఆత్మజ్ఞానం పొందడానికి ఉపయోగించండి. కబీర్ మహాశయుడు చెప్పినట్టు అమరులు అవ్వండి.


## తటవర్తి దంపతుల Zoom కార్యక్రమాలు చూడాలంటే?

a) ప్రతిరోజూ ఉదయం Zoom లో 4 to 6.30 a.m. Silence Meditation మరియు 6.30 to 7.30 a.m. వరకు **ఆత్మజ్ఞాన సందేశాలు**

Zoom I.D. :2413823868, Password : RAO

b) పై కార్యక్రమము 6.30 to 7.30 a.m. వరకు Youtubeలో కూడా Live ఇవ్వబడుతుంది.

c) ఎవరైతే TVR & TRL Whatsapp గ్రూపులో వుంటారో వారికి Zoom Link & You Tube Links మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా save చేసుకోవాలి.

d) తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే www.tst.org.in Open చేసిన తర్వాత Join in Whatsapp group లింక్ మీద నొక్కండి.

**మరణించక ముందే మరణించిన వారికి "జరుగుతున్న జీవితం శాశ్వతం కాదు అని తెలుస్తుంది".**

ఈ జీవితం శాశ్వతం అనుకుంటూ.. తాను సంపాదించుకున్నవి, తాను పెంచుకున్నవి పర్మనెంట్ గా తనతో ఉండిపోతాయి అనుకుంటూ.. వాటి కోసం ఎన్నో తప్పులు, పాపాలు, ఘోరాలు, నేరాలు చేస్తున్నారు. చెయ్యకూడని పనులు చేస్తూ సృష్టి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. వాటి ఫలితంగా భవిష్యత్తులో ఘోరమైన నరకాన్ని కూడా అనుభవిస్తున్నారు.

మీరు చూడండి కొంతమంది రాజకీయ నాయకులు ఎంత సంపాదిస్తారో వాళ్ళకే తెలీదు. ఎన్ని కోట్లు సంపాదించినా తృప్తి ఉండదు. సంపాదించింది అక్కడా ఇక్కడా దాయడానికి, దాన్ని కాపాడుకోవడానికి తిప్పలు పడతారు. అన్ని సంపాదించుకున్నా సొంత వాళ్ళని అన్యాయం చేస్తారు. ఇదంతా ఎందుకు చేస్తున్నారు? జరుగుతున్న జీవితం శాశ్వతం అనుకోవడం వల్ల.

అందుచేత ఎవ్వరైనా సరే ఈ జీవితం శాశ్వతం కాదు, ఈ జీవితంలో ఉన్నవి శాశ్వతం కాదు, ఏవి తన కూడా రావు అని తెలుసుకోవాలి. అంతేకాదు వేటి కోసం వారు తాపత్రయ పడ్డారో అవి ఏవి కూడా రావన్న సంగతి తెలుసుకోవాలి.

ఇది అర్థమైన వాడు కూడా వచ్చేవి ఏమిటో తెలుసుకుంటాడు. వాటికి ప్రాముఖ్యం ఇస్తాడు. మరణించిన తర్వాత కూడా వచ్చేవి వాసనలు, సంస్కారాలు, కర్మలు, జ్ఞానం. ఇవి తప్ప ఇంకేవీ కూడా రావు అని తెలుసుకున్న వాడు, ఈ కూడా వచ్చే వాటికి ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తాడు, కూడా రాని వాటికి ప్రాముఖ్యం తగ్గిస్తాడు అంటే అవసరాలకు పరిమితం అవుతాడు.

ఈ ఆధ్యాత్మిక మార్గంలోకి వచ్చాక కోరికలు అదుపు చేసుకోవాలి, వ్యామోహాలు తగ్గించుకోవాలి. రాని వాటికోసం సమయం, శక్తి, తమ జీవితం,

వాక్కు వృథా చెయ్యకూడదు.

చాలామంది ఇవ్వబడిన అవకాశాన్ని "నిరుపయోగం" అంటే ఏమి ఉపయోగం లేకుండా పూర్తిగా వృథా చేసుకుంటున్నారు. ఇంకా కొంతమంది "దుర్వినియోగం" చేస్తున్నారు, అంటే నష్టం కలిగించే పనులు చేస్తున్నారు. ఈ నిర్వినియోగం, దుర్వినియోగం చేయడం వల్లే మానవుడు ఇన్ని జన్మలు తీసుకోవాల్సి వస్తుంది.

కానీ ఎవరైతే సద్వినియోగం చేసుకుంటారో వారు జీవితంలో లాభం పొందుతారు, సక్సెస్ అవుతారు, గొప్పవారు కాగలుగుతారు. ఎవరైతే ఆత్మకు ప్రాముఖ్యం ఇచ్చే పనులే చేస్తారో, ఆత్మ ఉన్నతికి తోడ్పడే పనులు చేస్తూ ఉంటారో వారు సద్వినియోగం చేసుకున్నట్టు లెక్క.

కొంతమంది జీవితమంతా ధనం సంపాదించడానికే వెచ్చిస్తారు. చివరికి శరీరం వదిలేస్తారు. జీవితమంతా కష్టపడి సంపాదించినవి ఒక్కటి కూడా రావు. పై లోకాలకు చేరుకున్నాక ఏం సంపాదించారంటే ఏమీ వుండదు. నిజంగా ఆ టైంలో వారు ఆత్మకు లాభం కలిగించే పనులు చేస్తే జన్మని ఎంతో సద్వినియోగం చేసుకున్న వారు అవుతారు!

ఇప్పుడు మీరు ఆత్మ కోసం, ఆత్మ లాభం కోసం ఎంత కృషి చేస్తే ఈ జన్మను అంత సద్వినియోగం చేసుకున్నట్టు లెక్క. భూమి మీదకి వచ్చిన పనిని మీరు నెరవేర్చుకున్నట్టే లెక్క. ఇప్పుడు మీరు యోగ మార్గంలో వున్నారు. ఈ మార్గం చాలా గొప్పదని శ్రీకృష్ణులవారు కూడా చెప్పడం జరిగింది.

అన్ని రకాల పనులు చేసేవాడికంటే యోగి గొప్పవాడు. కారణం ఏమిటంటే? యోగే ఆత్మ లాభం కోసం కృషి చేస్తాడు. మిగతా వాళ్ళంతా దేహ లాభాలు, మనో లాభాలు కోసం కృషి చేస్తారు. అందులో వాళ్ళు రికార్డులు సాధించొచ్చు, అవార్డులు పొంది ఉండొచ్చు, గొప్పవాళ్ళు అవ్వచ్చు, ఎంతో మందిని వాళ్ళు ఆకర్షించొచ్చు. కానీ రికార్డులు బద్దలగొట్టకపోయినా, అవార్డులు పొందకపోయినా యోగ మార్గంలో కొనసాగేవాడు ఎంతో గొప్పవాడు.

మనమంతా ఆ పనే చేస్తున్నాము, కాని కొద్దిగా భయాన్ని తొలగించుకోండి. నేను చూస్తున్నాను  ఎంతో మంది కొన్ని నెలల నుంచి భీమవరం వచ్చేవాళ్ళు ఉన్నారు కానీ ఎక్కడో వెనకాల కూర్చుంటారు. అన్నీ వింటారు, అన్నీ చేస్తారు  పరిచయం చేసుకోరు, ఎదురు పడకుండా వెళ్ళిపోతారు.

అలాగే జూమ్ లోకి కూడా వస్తారు జాయిన్ అవుతారు, వీడియో ఆన్ చేయరు, మాట్లాడడానికి ప్రయత్నించరు. భయపడితే ఎవరు నష్టపోతారు? గురువు చెప్పకుండా మీలో చిన్నచిన్న లోపాలు, పొరపాట్లు ఎలా తెలుస్తాయి? ఎలా సరిచేసుకుంటారు? అందుచేత ముందు భయం వదిలించుకోండి. ఇప్పుడు మీరు సాధించే దానికి రెట్టింపు సాధిస్తారు. అలా ధైర్యంగా మాట్లాడినోళ్ళు ఇప్పుడు ఎంతో షైన్ అయ్యారు.

నేను కూడా పత్రి గారి దగ్గర ఉన్నప్పుడు తప్పు చేయకూడదు, ఆయనతో ఏమి అనిపించుకోకూడదు అనుకునే వాడిని. విచిత్రం ఏమిటంటే? ఎంత ప్రయత్నించినా ఏదో ఒక రకంగా ఆయనకు దొరికేవాడ్ని, తిట్లు తినేవాడిని. కానీ తప్పు చేయకుండా ఎలా ఎదుగుతాం?

చాలామంది ఏమనుకుంటారంటే? వాళ్ళు ఎదిగిన వాళ్ళు వాళ్ళకేం ఫర్వాలేదు, నేను ఇంకా ఎదగలేదు. అందుచేత మేము తప్పులు చేస్తున్నాం అని అనుకుంటారు. ఒక సందర్భంగా పత్రి గారు అన్నారు ఎవరు ఏ స్థాయిలో ఉంటే ఆ స్థాయిలో తప్పులు చేస్తారు అని అన్నారు.

పత్రి గారి లాంటి వాళ్ళకి అందరి తప్పులు కనిపిస్తూ ఉంటాయి. కారణం తప్పులు చేయకుండా ఎవరు ఉండరు. 'ఏ' స్థాయిలో ఉన్నవాడు 'ఏ' స్థాయిలో తప్పులు చేస్తాడు. 'ఎఫ్' స్థాయిలో ఉన్నవాడు 'ఎఫ్' స్థాయిలో తప్పులు చేస్తాడు. 'వై' స్థాయిలో ఉన్నవాడు ఆ స్థాయిలో తప్పులు చేస్తాడు. అలా ఏ స్థాయిలో ఉన్నవాళ్ళు ఆ తప్పులు చేస్తారు.

పత్రి గారు షిరిడీ బాబా, సత్య సాయిబాబా, రామకృష్ణ పరమహంస లాంటి వారిలో ఉండే చిన్న చిన్న లోపాలు చెప్పేవారు. అంటే సృష్టిలో ఏ

స్థాయిలో ఉంటే ఆ రకమైన తప్పులు చేస్తారు. అందుచేత అటువంటి వాటిని సరిచేసుకోవడానికి భయపడవలసిన పనిలేదు. నేను తప్పులు చేస్తున్నాను అనే న్యూనత భావం, తక్కువ భావం లేకుండా ఉండాలి.

తప్పులు సరిచేసుకోవడానికే వచ్చారు కానీ, తప్పులు దాచుకోవడానికి రాలేదు, ధైర్యంగా ముందుకి రావాలి. ఒక సద్గురువును ఆశ్రయించినప్పుడు నిర్భయంగా వారి దగ్గర ప్రవర్తించినప్పుడు మీ ఎదుగుదలకు వాళ్ళు కృషి చేస్తారు. మీకు జ్ఞానం పెంచడానికే వాళ్ళు ఉన్నారు, జ్ఞానం పెరిగితేనే మీ దుఃఖం పోతుంది.

ఆ దుఃఖం పోగొట్టుకునే జ్ఞానాన్ని పెంచుకోవడానికి మీరు వెనకాడితే ఎలాగ? అందుచేత జరుగుతున్న ఈ జీవితం శాశ్వతం కాదని తెలుసుకోవాలి. వేటికోసం మీరు తాపత్రయ పడుతున్నారో అవి ఏవి కూడా రావన్న సంగతి తెలుసుకోవాలి.

## తటవర్తి దంపతుల YouTube ఛానెల్ Subscribe చేసుకోవాలంటే

a) Whatsapp group లో మీకు పంపబడుతున్న Youtube లింక్ మీద నొక్కినప్పుడు Tatavarthy Veera Raghava Rao ఛానెల్ open అవుతుంది. Open అవ్వగానే subscribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే www.tst.org.in/videos/ ఓపెన్ అయిన తరువాత I లో Tatavarthy Veera Raghava Rao పేరు మీద నొక్కండి. II & III లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ Open అవుతాయి. Open అవ్వగానే subcribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

## మరణించక ముందే మరణిస్తే "పై లోకమే నా అసలు లోకం, భూలోకం నాకు పరలోకం అని తెలుసుకుంటారు".

ప్రతి ఒక్కళ్ళు భూలోకమే నా అసలు లోకం అన్నట్టుగానే జీవిస్తున్నారు. అందుకే భూలోకంలో గొప్పవాళ్ళు అవ్వడానికే ప్రయత్నం చేస్తున్నారు. భూలోకంలో ధనం సంపాదించుకుంటే నేను గొప్పవాడినని భావిస్తారు? అలా ఒక్కొక్కళ్ళు ఒక్కొక్క రకంగా ఆలోచించి అందులో మేధావులు అవ్వడానికి, నిష్ణాతులు అవ్వడానికి, గొప్పవాళ్ళు అవ్వడానికి కృషి చేస్తున్నారు.

నేను దేహమని, నా లోకం భూలోకమని భావించడం వల్ల దేహ సుఖమే తన సుఖం అనుకుంటారు. ఆ దేహాన్ని సుఖ పెట్టడానికి, డబ్బు సంపాదించడానికే ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు. అందుకే ఎవ్వరైనా సరే తన జీవితంలో ఎక్కువ సమయం డబ్బు సంపాదనకే కేటాయిస్తూ ఉంటారు. కొంతమందికి డబ్బు అవసరాలకు మించి ఉంటుంది, అయినా సరే ఇంకా సంపాదిస్తూ ఉంటారు.

ఇంకా కొంతమంది రిటైర్ అయ్యాక ఏం చేయాలో తెలియక, ఓపిక ఉన్నంత వరకు డబ్బుంటే దేనికో దానికి ఉపయోగపడుతుంది అని మళ్లీ ఏదో ప్రైవేట్ జాబు చేస్తారు.

కొంతమంది ఆటల్లో గొప్పవాళ్ళు కావాలని ప్రాక్టీస్ చేస్తూ ఉంటారు. కొంతమంది పెద్ద పదవి సంపాదిస్తే అదే గౌరవం అనుకుంటారు. కొంతమంది సినీ రంగంలో డైరెక్టర్ అవ్వాలని, యాక్టర్ అవ్వాలని, కొంతమంది పాటల్లో గొప్పవాళ్ళు కావాలని, అలాగే కొంతమంది సాహసాలు చేసి గిన్నీస్ బుక్‌లో ఎక్కాలని అనుకుంటారు. అంటే ఎవరైనా ఈ భూలోకంలో గొప్పవాడిగా పేరు సంపాదించుకోవాలనే చూస్తారు.

ఇవన్నీ ఎందుకు చేస్తున్నారు? ఎందుకు ఇంత కష్టపడుతున్నారు? అంటే భూలోకమే తన అసలు లోకం అనుకోవడం వల్ల. ఇంకా కొంతమంది

చెయ్యకూడని పనులు చేస్తారు, తప్పులు, పాపాలు చేస్తారు. తాను దేహం అనుకుంటూ, తను సుఖం పొందాలనుకుంటూ, ఆ జంతువుల్ని, పక్షుల్ని చంపుతారు, హింసిస్తారు. వాటి ఫలితంగా కష్టాలు అనుభవిస్తారు.

డబ్బు కూడా అడ్డ మార్గాల ద్వారా, అధర్మ మార్గాల ద్వారా సంపాదించే ప్రయత్నం చేస్తారు. ఎందుకు ఇలాంటి పనులు చేస్తున్నారు? అంటే ఈ దేహం నేను, ఈ భూలోకం నా అసలు లోకం అనుకోవడం వల్ల. కానీ ఎప్పుడైతే మరణానంతర జీవితం గురించి తెలుసుకుంటారో వాళ్ళకి స్పష్టంగా అర్థమవుతుంది. **"నేను దేహం కాదు నేను ఆత్మను, నా లోకం భూలోకం కాదు, పరలోకమే నా అసలు లోకం"** అని తెలుసుకుంటారు. అంతేకాదు భూలోకం నాకు పరలోకం అని తెలుసుకుంటారు.

ఇది ఎప్పుడైతే తెలుసుకుంటారో వారిలో ఎన్నో మార్పులు వస్తాయి. ఎందుచేతనంటే మీరు భూమ్మీద ఉన్నప్పుడు భారతదేశంలో ఉండేవాళ్ళు అయితే ఇతర దేశాలకు వెళ్లి బాగా సంపాదించి, ఆ ధనాన్ని భారతదేశానికి తీసుకొచ్చి ఆస్తులో, పొలాలో సంపాదించుకుని హాయిగా జీవించవచ్చని ప్రయత్నిస్తారు.

అందుకే మీరు అమెరికా వెళ్ళినా, ఆస్ట్రేలియా వెళ్ళినా, ఇంగ్లాండ్ వెళ్ళినా, అరబ్ దేశాలకు వెళ్ళినా, ఎక్కడికి వెళ్ళినా, అక్కడ ఎన్నాళ్ళ నుంచి ఉన్నా 20 ఏళ్ల నుంచి 30 ఏళ్ల నుంచి ఉన్నా కూడా అది పరదేశం అనే భావిస్తారు, నా స్వదేశం భారతదేశం అని భావిస్తారు. అందుచేత స్వదేశంలో బాగుండడానికే ప్రయత్నిస్తారు.

అలాగే భూలోకం స్వలోకం అనే భావంతో ఉన్నంతకాలం భూలోకంలో గొప్పవాళ్ళు కావడానికే ప్రయత్నిస్తారు. కానీ ఎప్పుడైతే పరలోకమే మీ స్వలోకం అని అర్థమవుతుందో, పరంలో గొప్పవాళ్ళు కావడానికే మీరు ప్రయత్నిస్తారు.

అందుకే మీరు చూడండి ఏ దేశం వెళ్ళినా అక్కడ ఆస్తులు కొనడానికి ఇష్టపడరు. అలాగే భూలోకం పరలోకం అని మీకు అర్థమైనప్పుడు ఇక్కడ ఏమీ సంపాదించడానికి కానీ, ఏమీ చేయడానికి కానీ ప్రాముఖ్యం ఇవ్వరు.

ఇక్కడ ఏమి సమకూర్చుకున్నా, ఏమి పొందినా ఏదీ ఉండదు, ఒక్కటీ తీసుకెళ్ళలేము అని మీకు అర్థమవుతుంది.

అప్పుడు కూడా తీసుకు వెళ్ళే జ్ఞానాన్ని సంపాదించుకునే ప్రయత్నం చేస్తారు. పరలోకం వెళ్ళాక ఎంత జ్ఞానం ఉంటే వాడు అంత ఉన్నతమైన లోకాలు చేరుకుంటాడు, ఉన్నతమైన స్థితికి చేరుకుంటాడు, అక్కడ గొప్పవాడిగా కీర్తించబడతాడు అన్నది అర్థమవుతుంది. భూమి మీద ఏమున్నా అదేమి శాశ్వతం కాదు, అన్నీ వదిలేసేవే, అన్నీ పోయేవే అన్నది అర్థమవుతుంది.

అందుకే చూడండి మరణించిన తరువాత జరిగేది తెలుసుకుంటే చేసే సేవలు మారిపోతాయి, పనులు మారిపోతాయి. ఇక్కడ ఉన్నవాళ్ళు ఎవరూ నా వాళ్ళు కాదు అన్నది కూడా తెలుస్తుంది. అందుచేత వాళ్ళతోటి ఉంటారు కాని మమకారం పెంచుకోరు. ఎవరైనా విదేశాలకి వెళ్ళినప్పుడు అన్నీ ఉంటాయి అన్నీ చూసుకుంటూ ఉంటారు కానీ ఇది పరదేశమే అనే భావంతో ఉంటారు.

మరణానంతర జీవితం తెలుసుకున్న వారు భూమి పరలోకమనే భావంతో వుంటారు. స్వలోకమైన ఆ పరలోకంలో సాధించిన గొప్ప గాని ఈ భూలోకంలో ఉండే గొప్ప.. గొప్ప కాదు అని అర్థం చేసుకుంటారు, ఎన్ని ఉన్నా ఉండేవి కావు. వాటిని చూసి మురిసిపోయేవాడు చాలా అజ్ఞాని అని అర్థమవుతుంది.

అలాగే పరలోకం నా స్వలోకం అనుకున్నప్పుడు ఆత్మ ఉన్నతే నా బాధ్యత అనుకుంటాడు. భూమి మీద గొప్పవాడు అవ్వడానికి కాదు, పైలోకాల్లో గొప్పవాడు అవ్వడానికి ప్రయత్నిస్తాడు. ఎంత జ్ఞానం సంపాదించుకుంటే అక్కడ అంత గొప్పవాళ్ళు అవ్వొచ్చు అనుకుంటాడు.

పత్రి గారు కూడా ఇంకా ఇంకా గొప్పవాడు అవ్వడానికే అంతలా కృషి చేశారు. ఈ జ్ఞానాన్ని అందరికీ బోధిస్తూ, తన జ్ఞానాన్ని ఇంకా పెంచు కోవడానికి ప్రయత్నం చేసేవారు, ఎంతో కష్టపడేవారు. ఆయన భూమిమీద వచ్చిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకున్నారు.

అలాగే రమణ మహర్షి, షిరిడీ బాబా, అలా ఎవరిని తీసుకున్నా

వాళ్ళంతా ఆత్మ కోసమే కృషి చేశారు. అందుచేత పైలోకమే నా అసలు లోకం, భూలోకం నాకు పరలోకం అని ప్రతి ఒక్కళ్ళు తెలుసుకోవాలి. అందుచేత ఎవరికో ఏదో ఉందని మీరేమీ బాధ పడక్కర్లేదు, అసూయ పడక్కర్లేదు, వాళ్ళతో పోటీ పడక్కర్లేదు. కానీ జ్ఞాన సంపాదనలో పోటీ పడాలి, ధన సంపాదనలో పోటీ అనవసరం. మీ అవసరాలకు సరిపడా ఉందా? లేదా? అన్నది చూసుకోండి చాలు.

ధనాన్ని సరిపడా సంపాదించుకుంటూ ఉన్న సమయాన్ని, ఉన్న అవకాశాల్ని పూర్తిగా ఆత్మకు లాభించే, ఆత్మోన్నతి కలిగించే, ఆత్మకు ఊర్ధ్వలోక ప్రాప్తి కలిగించే పనుల మీద దృష్టి పెట్టండి. దానికి ఏం చేయాలో? అవన్నీ చేయండి. భూమి మీద గొప్ప వాళ్ళు అయినంత మాత్రాన ప్రయోజనం లేదు.

భూమి మీద అందరికంటే తక్కువగా ఉన్నామని మీరు ఏమి భాధపడనవసరం లేదు. అద్భుతమైన జ్ఞానం మీరు సంపాదించుకుంటున్నారు కనుక గర్వంగా ఫీల్ అవ్వొచ్చు. భూలోకంలో డబ్బున్నవాడే గొప్పవాడు కానీ పైలోకాల్లో జ్ఞానం ఉన్నవాడు గొప్పవాడు.

ఎందుచేతంటే అజ్ఞానికి ఏది?ఎందుకు? జరుగుతుందో తెలీదు. వాడికి ఏ కష్టం? ఎందుకు వచ్చిందో? తెలియదు, కష్టం వస్తే ఏం చేయాలో తెలియదు. కానీ జ్ఞానికి అన్నీ తెలుస్తాయి, ధీమాగా ఉంటాడు, ధైర్యంగా ఉంటాడు. అందుచేత మీ స్వలోకం పరలోకమే కానీ భూలోకం కాదు అని ప్రతి ఒక్కరు ఖచ్చితంగా తెలుసుకోవాలి. అప్పుడు మొత్తం మీ పనులన్నీ మారిపోతాయి.

ఈ లోకంలో ఒక రమణ మహర్షిలా, ఒక పత్రిగారిలా మీరు జీవించి పైలోకానికి వెళ్ళినప్పుడు ఎంతో గొప్ప స్థితి పొందుతారు, ఎంతో సంతోషిస్తారు, నేను చాలా అదృష్టవంతుడిని అని ఖచ్చితంగా అనుకుంటారు.

**మరణించిన తర్వాత జరిగేది తెలుసుకుంటే "భూమ్మీద ఈ జీవితం చాలా స్వల్పము అన్నది అర్థమవుతుంది".**

చూడండి ప్రతిరోజు మూడు పూట్ల భోజనం చేస్తారు. కానీ గమనిస్తే చనిపోయిన వాడి పేరుతో సంవత్సరానికి ఒకసారే పిండం పెడతారు. మరి ఈ ఆచారం ద్వారా పూర్వీకులు మనకి ఏం తెలియజేశారంటే? భూమి మీద ఒక సంవత్సరం పై లోకాల్లో ఒక రోజుతో సమానం అని తెలియజేశారు. 100 సంవత్సరాలు బ్రతికితే అబ్బా! 100 సంవత్సరాలు బ్రతికాడు అనుకుంటాం. కానీ పై లోకాల్లో ఉన్నవాడికి అది 100 రోజులు మాత్రమే.

అందరూ భూమిమీద ఉన్నప్పుడు చాలా జీవితం ఉందనుకుంటారు. కాని వున్నది స్వల్ప జీవితమే! 60 ఏళ్ళు వచ్చేసరికే రిటైర్ అయిపోతున్నారు, శక్తి కోల్పోతున్నారు, అనారోగ్యాల పాలవుతున్నారు. ఉన్న యవ్వనంలో సగం నిద్రకే సరిపోతుంది, మిగతా సగంలో సంపాదించడానికి కొంత, అవసరాలు అంటే తిండి, బట్ట, ఇల్లు సమకూర్చుకోవడానికి కొంత సమయం పోతుంది. అలాగే ఇంటి పనులు, వంట పనులన్నీ చేసేసరికి ఉన్న జీవితంలో ఎంత పోతుంది? ఆలోచించండి!

పిల్లల్ని పోషించడానికి, చదివించడానికి, తీర్చిదిద్దడానికి ఎంతో సమయం కేటాయించాలి. ఇవన్నీ చేయగా మిగిలేది చాలా స్వల్ప సమయం. ఆ సమయాన్ని కూడా సరదాలని, షికార్లని వృధా చేస్తే , అమరులు అవ్వడానికి వీరికి టైం ఏది? మీరు చేయవలసింది ఎప్పుడు చేస్తారు? అసలు మీరు ఎవరు? దేనికి భూమి మీదకి వచ్చారు? ఏం సంపాదించు కోవడానికి వచ్చారు? ఇవన్నీ ఆలోచించాలి.

ఆ ఏముంది కొన్నాళ్ళు హాయిగా జీవించి వెళ్ళిపోవడమే కదా అనుకుంటారు. గుర్తుపెట్టుకోండి ఎవ్వరూ వెళ్ళిపోవడానికి భూమి మీదకు

రాలేదు. ఈ విషయం మీరు చనిపోయిన తర్వాత తెలుస్తుంది. మీరు ఒక ప్రణాళికతో వచ్చారు. ఆత్మైన మీరు సత్యలోకం చేరుకోవాలి అదే మీ లక్ష్యం, అప్పుడే అమరులు అయ్యేది. దానికి అవసరమైన జ్ఞానం సంపాదించు కోవడానికే భూమి మీదకు వచ్చారు.

మరి జ్ఞానం సంపాదించుకోవాలంటే ఉన్న ఈ స్వల్పాతి స్వల్ప సమయంలో ఎంత కష్టపడాలి? ఎంత కృషి చేయాలి? దాని మీద ఎంత దృష్టి పెట్టాలి? ఈ ధ్యాన మార్గంలోకి, జ్ఞాన మార్గంలోకి వచ్చినా కూడా మిగతా వాటి మీద దృష్టి పెడితే ఎంత నష్టపోతారు చెప్పండి!

నేను పత్రిగారిని గమనించాను, ఆయన అసలు సమయం వృధా చేయరు. ఆయన జ్ఞానం ఇంకా పెంచుకోవడానికే ప్రయత్నిస్తారు, మరి ఆయనకి జ్ఞానం లేదా అంటే! ఆయనే చెప్పాడు జ్ఞానం పెంచుకోవడానికి శివుడే ఇంకా ధ్యానం చేస్తున్నాడు మరి మనమెంత? అంటారు.

సహజంగా గురువులు వారి దగ్గరికి వచ్చే వారికే జ్ఞానం బోధిస్తారు, కానీ పత్రి గారు ఊరూరు తిరిగి జ్ఞానాన్ని బోధించారు. ఆయన బుద్ధుడిని, శంకరాచార్యుల వారిని ఆదర్శంగా తీసుకున్నారు.

ప్రతి ఊరు తిరుగుతూ, కార్యక్రమాలలో పాల్గొంటూ, ఖాళీ సమయంలో ధ్యాన జగత్, పుస్తకాలు కరెక్షన్స్ చేసేవారు. అలాగే ఒక సంవత్సరం ప్రతిరోజు మార్నింగ్ ఒక్కొక్క సందేశం తయారు చేసి ఇచ్చేవారు. ఇవన్నీ కూడా ప్రజల్ని జ్ఞానవంతుల్ని చేయడానికే. మనం కొంచెం అలిసిపోతే ఒక రెండు మూడు రోజులు విశ్రాంతి తీసుకోవచ్చు అనుకుంటాం. కానీ ఆయన విశ్రాంతి తీసుకోరు, ఆయనకి సమయం విలువ తెలుసు.

పత్రి గారు అంటారు **"భూమ్మీద ప్రణాళిక ప్రకారం జీవిస్తే జీవించినట్టు, లేకపోతే వాడు మరణించినట్టే"** అంటారు. అందుచేత నేను ఆయననే ఆదర్శంగా తీసుకున్నాను. ఆయన ఎంతో కష్టపడతారు, ఓపిక తగ్గి

నడవలేకపోయినా మనుషులని సాయం వేసుకునైనా నడుస్తారు, చేయవలసిన పని చేస్తారు. ఆయన దగ్గర అద్భుతమైన మేధస్సు ఉంది, అపారమైన జ్ఞాన సంపద ఉంది. దాన్ని అందరికీ పంచడమే ఆయన చేసే పని, అందరినీ జ్ఞానవంతుల్ని చేయడమే ఆయన యొక్క ఆశయం. అలా రాత్రి పగలు కష్టపడేవారు, మా ఇంటికి కూడా వచ్చేవారు. సాయంత్రం తిరిగి వచ్చినప్పుడు అలసిపోయి అలా వాలిపోయేవారు. అంత అలిసిపోయినా ఆయన చేయాల్సిన పని మానేవారు కాదు, అదే నాకు ఆశ్చర్యం వేసేది, అదే నాకు స్ఫూర్తి.

ఆయన అంత కష్టపడితే నేను కొంతైనా కష్టపడాలి కదా? నా సమయాన్ని ఎందుకు వృధా చేయాలి? అనిపించింది. అందుకే పిల్లలని అందరినీ బయటికి పంపేశాను, వ్యాపారాలు మానేసాను, నాకు ఉండే పదవులు కూడా వదిలేశాను, ఆఖరి ఈ సొసైటీలో పదవులు ఇచ్చినా కూడా నేను తీసుకోలేదు, ఆయనమార్గం లోనే పయనిస్తున్నాను.

పత్రి గారు ఈ జ్ఞానం బోధించడానికి ఎంతో కృషి చేశారు. మీరు గమనించండి ఆయన దగ్గర డబ్బు ఏమీ లేదు. కానీ ఆయన విమానాల్లో తిరిగేవారు, ఆఖరి రోజుల్లో కేరవాన్లో కూడా తిరిగేటువంటి అవకాశం వచ్చింది. ఎందుకు వచ్చింది? ప్రకృతి సహకరించింది, ఆయన చేసే కార్యక్రమాలు అంత గొప్పవి, అందుకే నేను కూడా ఆ పనులే చేస్తున్నాను.

అందుచేత గుర్తుపెట్టుకోండి ఎవ్వరైనా సరే ఏదో ఇంకా చాలా జీవితం ఉంది, ఆఖరిలో చూద్దాం, ఆఖరిలో చేద్దాం అనుకుంటారు. ఎప్పుడో ముసలి వయసులో ఓపిక తగ్గిపోయాక ఇంద్రియాల శక్తి కోల్పోయాక ఏం చేస్తారు? ఏం సాధిస్తారు? ఏం పొందుతారు? అందుచేత అన్నీ ఉన్నప్పుడే జీవిత లక్ష్యం అయిన అమరత్వం సాధించే ప్రయత్నం చేయండి. కబీర్ మహాశయుడు చెప్పినట్టు, మరణించక ముందే మరణించండి, పరలోక జ్ఞానాన్ని పెంచుకోండి, కష్టపడండి. సంసారాన్ని చూసుకుంటూ ఉన్న సమయాన్ని వృథా చేయకుండా జ్ఞానాన్ని సంపాదించుకునే ప్రయత్నం చేయండి.

**మరణించిన తర్వాత జరిగేది జీవించి ఉండగానే తెలుసుకుంటే "చనిపోయిన తర్వాత పైలోకాల నుంచి వచ్చిన సహాయకులతో నిశ్చింతగా వెళ్ళిపోతారు. ప్రేతాత్మలుగా అంటే దెయ్యాలుగా అవ్వరు".**

**"అందుచేత కొన్ని వందలే కాదు వేల సంవత్సరాల సమయం వృథా కాకుండా చేసుకోగలుగుతారు".**

మరణించక ముందే మరణిస్తే **"నేను దేహం కాదు ఆత్మ అన్నది అర్థమవుతుంది, నా వాళ్ళు అనుకున్న వాళ్ళంతా నా వాళ్ళు కాదు అన్నది తెలుస్తుంది, నావి అన్నవన్నీ నావి కావన్నది తెలుస్తుంది, నేను చేసేవన్నీ దండగ అని తెలుస్తుంది. ఈ జరుగుతున్నదంతా ఒక కల లాంటిదే అని తెలుస్తుంది, ఇప్పటిదాకా నేను ఒక మాయలో జీవించాను అన్న విషయం తెలుస్తుంది, చెయ్యకూడనివేవో తెలుస్తాయి, చెయ్యవలసినవి ఏవో తెలుస్తాయి".**

ఇవన్నీ తెలుసుకోవడం వల్ల మమకారాలు, వ్యామోహాలు, ఆశలు ఇవన్నీ పోతాయి. చనిపోవడానికి కూడా బాధపడరు, చావు అన్నది భయంకర మైనది ఏమి కాదు, అది లాభించేదే అన్న విషయం తెలుస్తుంది. పుట్టుక అన్నది ఎంత లాభమో! చావు అన్నది కూడా అంతే లాభం అన్న విషయం తెలుసుకోగలుగుతారు.

ఇంకా కొత్త అనుభవాలు పొందడానికి, కొత్త పాఠాలు నేర్చుకోవడానికి మరో కొత్త దేహం తీసుకోవడానికే ఈ దేహం వదిలాను అన్న సంగతి అర్థమవుతుంది. అందుచేత శరీరాన్ని వదిలాక ఆత్మైన తనను తీసుకు వెళ్ళడానికి వచ్చినటువంటి సహాయకులతో నిశ్చింతగా వెళ్ళిపోతారు, ఎవరి గురించి ఆలోచించరు.

ఎవరైతే జ్ఞానం సంపాదించుకుంటారో వారు బాధపడరు. సహాయకులతో వెళ్ళిపోయి తర్వాత చేయవలసిన పనిలో పడతారు. అలా కాకుండా మమకారంతో బాధపడుతూ వీడిని తీసుకెళ్ళడానికి వచ్చిన

సహాయకులతో వెళ్లనంటే సహాయకులు తిరిగి వెళ్ళిపోతారు. వీరిని తీసుకు వెళ్ళటానికి తెరుచుకున్న ఆత్మ ద్వారాలు మూసుకుపోతాయి. అప్పుడు వీరు ప్రేతాత్మలుగా మారి భూమి మీదే ఉండిపోతారు, తీసుకుని వెళ్ళే వాళ్ళు ఉండరు, దారి చూపించేవాళ్ళు ఉండరు, ఏం చేయాలో తెలీదు. అందుచేత కొన్ని వందల సంవత్సరాలు వృధా చేసుకున్న వారు అవుతారు, ఎంతో బాధపడతారు, ఎంతో నష్టపోతారు.

అలా సంవత్సరాలు గడిచే కొద్ది నా పరిస్థితి ఇలా అయి పోయిందే అనుకుంటారు. మరి ఈ నష్టమంతా ఎందుకు జరిగింది ? అంటే మరణానంతరం ఏం జరుగుతుందో తెలియకపోవడం వల్ల. ఉన్నవే నిజం అనుకుంటూ, ఈ ఉన్నవాళ్ళంతా నా వాళ్ళు అనుకుంటూ, నేను సంపాదించుకున్నవన్నీ నావి అనుకుంటూ, నా పిల్లలు, నా భార్య, నా భర్త అనుకుంటూ, వాళ్ళ గురించి ఆలోచిస్తూ, వాళ్ళని వదిలి పెట్టలేకపోవడం వల్ల ఎంతో నష్టపోతారు.

నేను ఆత్మను, నేను దేహం కాదు అన్న జ్ఞానం వున్న వారికి చావు అన్నది లాభమే కానీ నష్టం కాదు. జ్ఞానం లేని వాళ్ళకి దుఃఖం ఉంటుంది.

చాలామంది చనిపోతే గొడవ వదిలిపోతుంది కదా! ఇంక ఏ సమస్య వుండదు అనుకుంటారు. కానీ ఇదేనండి ముఖ్యమైన సమస్య, తాను ఎవరో? ఎందుకు వచ్చారో? ఎక్కడి నుంచి వచ్చారో? చనిపోయిన తర్వాత ఏం చేయాలో? తెలియదు. అలాంటి అజ్ఞానికి అంతా గందరగోళంగా కనిపిస్తుంది. సహాయకులు 11 రోజులు టైం ఇచ్చినా వాళ్ళ కూడా వెళ్ళరు, ఎంత నష్టపోతారో అన్నది తెలియదు.

కొంతమంది నాకు రోగాలు ఉంటే జ్ఞానం ఏం చేసుకోనండి? అంటారు. వారికి ధ్యానం విలువ తెలియదు. కొంతమంది ధ్యానం వల్ల వచ్చే భౌతిక లాభాలు, మానసిక లాభాలు కోసమే ధ్యానం అనుకుంటారు, కాని జ్ఞానం సంపాదించు కోవడానికే ధ్యానం అని తెలుసుకోరు. వారికి ధ్యానం చేయకుండా జ్ఞానం రాదు, జ్ఞానం లేకుండా దుఃఖం పోదు అన్నది కూడా

తెలియదు.

ఎవరైనా సరే జ్ఞానం యొక్క గొప్పతనం అర్థమైతేనే జ్ఞానం మీద దృష్టి పెడతారు, జ్ఞానం సంపాదించుకోవాలి అనే తపన  బయలు దేరుతుంది. కానీ జ్ఞానం సంపాదించుకోవడం వల్ల కచ్చితంగా జీవితంలో లాభం పొందడమే కాదు, మరణించిన తర్వాత కూడా లాభం పొందుతారు. ఏం చేయాలో తెలుసుకుని దాన్ని చేయడానికి ప్రయత్నిస్తారు, తాను చేసిన పనుల వల్ల మరణం కూడా లాభం కలిగిస్తుంది అన్నది తెలుసుకుంటారు.

అందుచేత భూమి నుంచి నిష్క్రమించడానికి ఏమీ బాధపడరు, ఎప్పుడైనా సరే శరీరాన్ని వదిలి పెట్టడానికి సిద్ధంగా ఉంటారు. రైలు ప్రయాణం చేయడానికి పెట్టె సర్దుకుని రెడీగా ఎలా ఉంటారో! జ్ఞాని అలా ఉంటాడు. చిన్న జబ్బు చేసినా, ఏదైనా ఇబ్బంది వచ్చినా, నేను చేయవలసిన పని ఏమన్నా ఉంటే ఉంటాను, లేకపోతే నిష్క్రమిస్తాను, నిష్క్రమించి మళ్లీ కొత్త శరీరం తీసుకుంటాను అని  అనుకుంటారు కానీ భయపడరు.

అజ్ఞానికి ఈ విషయాలన్నీ తెలియకపోవడం వల్ల ప్రేతాత్మగా మారి భూమి మీద సమయాన్ని వృథా చేసుకుంటాడు. కానీ  జ్ఞాని ధ్యానం చేసి జ్ఞానం సంపాదించుకోవడం వల్ల ఎంతో సమయాన్ని ఆదా చేసుకుంటాడు, ఎన్నో జన్మలు తగ్గించుకుంటాడు. తెలియని వాళ్ళు ఏమనుకుంటారంటే ధ్యానం చేస్తూ ఉంటే పిచ్చోళ్ళు, పనులు మానేసి ఎంతసేపూ కళ్ళు మూసుకుని కూర్చుంటారు అనుకుంటారు.

కానీ ఎంతో మంది జన్మ జన్మంతా కష్టపడి డబ్బు సంపాదిస్తూ సమయాన్ని అంతా వృథా చేస్తున్నారు. ఆ సమయంలో జ్ఞానం సంపాదించుకుని ఉంటే వారికి ఎన్నో జన్మలు తగ్గిపోయేవి!

కనుక సమయాన్ని డబ్బు సంపాదనకి కాదు, జ్ఞాన సంపాదనకి వెచ్చించండి. ఆ జ్ఞానం ఉంటే మరణించిన తర్వాత సహాయకులతో పైలోకాలకి నిశ్చింతగా వెళ్ళిపోతారు. విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా చేయ వలసినవన్నీ చేసి కబీర్ చెప్పినట్టు అమరులు అవుతారు.

**మరణించిన తర్వాత జరిగేది తెలుసుకుంటే "తాను చేసిన కర్మలను బట్టే తాను చేరే లోకాలు వుంటాయని తెలుస్తుంది".**

చూడండి ప్రతి ఒక్కరు ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు ఎన్నో పనులు చేస్తూ వుంటారు, మాట్లాడుతుంటారు, తమకు నచ్చినట్టు జీవిస్తారు. కాని వారు చేసే కర్మల యొక్క పర్యవసానం, వాటి యొక్క ఫలితం ఏలా ఉంటుందో వారికి తెలియదు. అందుకే పెద్దలు ఏమైనా చెప్తే నా ఇష్టం అంటారు.

మాంసాహారం తినొద్దు అంటే నువ్వెవడివి నాకు చెప్పడానికి? అంటారు. తప్పులు చేసినప్పుడు అది తప్పురా అంటే నాకు తెలియదా? నువ్వేంటి చెప్పేది అంటారు. కానీ మరణించిన తర్వాత జరిగేది తెలుసుకుంటే వారికి ఖచ్చితంగా అర్థమవుతుంది. **"తాను చేసిన కర్మల ఫలితమే తన కూడా వస్తాయని".**

ఎందుచేతనంటే చనిపోయినప్పుడు శరీరంలో నుంచి ఆత్మ బయటికి వస్తుంది, శరీరాన్ని తగలేస్తారు. అప్పుడు పైలోకాల నుంచి ఇద్దరు సహాయకులు వచ్చి వీడిని పైలోకాలకి తీసుకెళ్తారు. అలా తీసుకెళ్ళేటప్పుడు నన్ను ఎక్కడికి తీసుకెళ్తున్నారు? అని అడుగుతాడు. అప్పుడు వాళ్ళు నువ్వు భూమిమీద చేసిన కర్మలను బట్టి నిన్ను ఏ లోకానికి తీసుకెళ్ళాలో అక్కడికి తీసుకెళ్తాము అంటారు.

వాడు పాపాలు చేస్తే దానికి సంబంధించిన లోకాలకి తీసుకెళ్తారు, పుణ్యాలు చేస్తే దానికి సంబంధించిన లోకాలకి తీసుకెళ్తారు. అప్పుడు అర్థమవుతుంది. **"వాడు చేసిన కర్మలను బట్టే తీసుకువెళ్ళబడే లోకాలు ఆధారపడి ఉంటాయని".** అలా ఎన్నో సందేహాలు అడుగుతూ ఉంటాడు, ఎందుకంటే ఆ పరిస్థితి వాడికి ఆశ్చర్యం కలిగిస్తుంది.

తాను దేహం వదిలేయడం, తన దేహాన్ని తగలబెట్టడం, తనని సహాయకులు వచ్చి తీసుకెళ్తూ ఉండడం ఏమిటో అయోమయంగా ఉంటుంది.

అలాంటి పరిస్థితి వస్తుందని, అలా జరుగుతుందని వాడసలు ఊహించలేదు, ఆశ్చర్యపోతూ ఎన్నో అడుగుతూ ఉంటాడు.

ఇంకా కొంతమందికి కోళ్ళు, మేకలు తినడం పాపమా? అని అడుగుతారు. వాటిని తినేటప్పుడు వాడికి అది పాపమన్న సంగతి తెలియదు. అందరూ తింటున్నారు వాడు తిన్నాడు. అలాగే పాపం చేసి పైలోకాలకి వెళ్తే చాలా నరకం లాంటి పరిస్థితి వుంటుంది. అక్కడ బాధపడటమే కాదు మళ్లీ భూమి మీదకి వెళ్ళాక చాలా కష్టాలు వస్తాయి అని తెలుసుకుంటారు.

అప్పుడు “తాను చేసిన కర్మల ఫలితమే తన కూడా వస్తుంది” అని బాగా అవగాహన అవుతుంది. తాను సంపాదించిన ధనం కానీ, సంపదలు కానీ, ఏది కూడా రాదు అన్నది కూడా అర్థమవుతుంది.

అంతకు ముందు ఏదైనా కష్టం వస్తే బాధపడేవాడు. నా బ్రతుకిలా అయిపోయింది, నేను ఏం చేశానని దేవుడు నన్ను బాధ పెడుతున్నాడు? అని అనుకుంటాడు.

ఎందుచేతంటే ఇప్పుడు నేను ఎన్నో ఊళ్ళు తిరుగుతున్నాను, ఎంతో మందిని కలుస్తున్నాను. చెప్పరు గానీ ఇంచుమించు అందరికీ ఏదో ఒక సమస్య, ఏదో ఒక కష్టం, ఏదో ఒక బాధ ఉంది. అవి లేని వాళ్ళు అంటూ లేరు. కొంతమంది రకరకాల శారీరక పరమైన, కుటుంబ పరమైన, ఆర్థిక పరమైన, సమస్యలతో సతమతం అవుతూ వుంటారు. కొంతమంది తట్టుకోలేని వాళ్ళు ఏం చేయమంటారు? అని అడుగుతూ ఉంటారు.

అప్పుడు నేను మాంసం తింటున్నావా? అని అడుగుతాను. అప్పుడు లేదండి తినట్లేదు, ఎప్పుడో మానేసాను, ఐదేళ్ల క్రితమే మానేసాను, లేదా 10 ఏళ్ల క్రితమే మానేసాను అంటాడు. అప్పుడు నీ వయసు ఎంత? అని అడుగుతాను. 50 ఏళ్ళు అని చెప్తాడు, మరి 10 ఏళ్ళ క్రితం మానేశాను అంటున్నావు, ఇప్పుడు 50 ఏళ్ళు అయితే, 40 సంవత్సరాలు తిన్నావు కదా? అంటాను. అక్కడ నొప్పి, ఇక్కడ నొప్పి అంటాడు, కోడి పీక కోసినప్పుడు

దానికి నొప్పి ఉండదా? ఏది చేశావో అదే అనుభవిస్తున్నావు అని చెప్తూ ఉంటాను. ఎందుకంటే కనీసం అప్పుడైనా **"తాను చేసిన కర్మల ఫలితమే తాను అనుభవిస్తున్నాను"** అన్న విషయం వాడికి తెలియాలనే.

కొంతమందికి ఆ విషయం చెప్పకుండా ధ్యానం చేసుకో తగ్గిపోతుంది, సంకల్పం పెట్టుకో తగ్గిపోతుంది అని చెప్తూ ఉంటారు. ఎలా తగ్గిపోతుంది? చేసింది అనుభవించాలి కదా? అలా చెప్తే వాళ్ళలో పరివర్తన ఎక్కడ వస్తుంది? చేసే పాపపు పనులు ఎలా మానతారు? తాను చేసే తప్పు వాళ్ళకి అర్థమైతే ప్రవర్తన మార్చుకుంటారు.

అలా "నేను చేసిన కర్మల ఫలితమే ఇప్పుడు అనుభవిస్తున్నాను" అన్నది అవగాహన కలిగాక కష్టం వచ్చినా బాధపడరు. నేను చేసిందే నేను అనుభవిస్తున్నాను అని తెలుసుకుంటారు. అలా తెలుసుకోవడం వల్ల "నేను ఇంతకుముందు అప్పు చేశాను, ఆ అప్పు ఇప్పుడు తీర్చుకుంటున్నాను" అని ఆ కష్టాన్ని సంతోషంగా అనుభవిస్తారు. వాళ్లకి అది అంత బాధ అనిపించదు, తేలికైపోతుంది. కొన్నాళ్ళు ఓపిక పడితే కర్మ అయిపోయి దాంట్లో నుంచి బయట పడతారు.

అంటే మరణించిన తర్వాత ఏం జరుగుతుందో తెలుసుకుంటే! **"దుఃఖం నుంచి తేలిగ్గా బయటపడతారు".** అలాగే ధ్యానం తీవ్రంగా చేసి శక్తి బాగా సంపాదించుకుంటే, ఆ కష్టాన్ని, ఆ బాధని ఓర్చుకునే శక్తి, తట్టుకునే శక్తి వస్తుంది. దాని కోసం వాడి కాళ్ళు, వీడి కాళ్ళు పట్టుకోనక్కర్లేదు. ఎవరైతే మరణించకముందే మరణిస్తారో అంటే మరణించిన తర్వాత ఏం జరుగుతుందో తెలుసుకుంటారో ఒక్కళ్ళు చెప్పవలసిన అవసరం లేకుండా అన్నీ వాళ్ళకే అర్థమవుతాయి.

ఇంకొక విషయం ఏమిటంటే? కష్టాలు ఉన్నవాళ్ళు పెద్ద పాపం చేస్తే ఎక్కువ కాలం అనుభవిస్తారు, చిన్న పాపం చేస్తే తక్కువ కాలం అనుభవిస్తారు, తొందరగా బయటపడతారు. ఒకటే గుర్తుపెట్టుకోండి ఏ కష్టం

వచ్చినా కూడా ఏది శాశ్వతం కాదు, కొన్నాళ్ళు ఓపిక పడితే కష్టం నుంచి బయటపడతారు.

ఇంట్లో గొడవ జరిగినా, రోగం వచ్చినా, ఆర్థిక ఇబ్బందులు వచ్చినా ఏం జరిగినా సరే కొంచెం ఓపిక పట్టండి. ప్రతి నెల భీమవరం వచ్చి తీవ్ర సాధన చేస్తే సాధనలో పట్టు వస్తుంది, ఇంటికి వెళ్లాక కూడా ఎన్ని గంటలైనా తేలికగా కూర్చోగలుగుతారు.

అందుచేత తీవ్ర ధ్యాన సాధన చేసి శక్తిని బాగా పెంచుకోండి. ఆ శక్తి మిమ్మల్ని వజ్రకవచంలా రక్షిస్తుంది. మీరు చూడండి ఇంజెక్షన్ చేయించు కోవడం అలవాటు లేనివాడు ఇంజెక్షన్ అంటే కంగారు పడిపోతాడు, ఇద్దరు ముగ్గురు పట్టుకుని చేయవలసి వస్తుంది. కానీ కొంతమంది ఏమి మాట్లాడ కుండా చేయించుకుంటారు. ఒక ఇంజెక్షన్ చేసాక ఇంకోటి చేస్తాను అంటే సరే చేయండి అంటారు. అంటే తట్టుకోలేని వాడు అరుపులు, కేకలు వేస్తాడు, తట్టుకోగలిగినవాడు మాట్లాడకుండా చేయించుకుంటాడు. అలాగే మీరు కూడా మీ శక్తిని పెంచుకుంటే ఎంత కష్టం వచ్చినా తట్టుకుంటారు.

నేను ఈమధ్య మంచి నీరు అనుకుని యాసిడ్ నోట్లో పోసు కున్నప్పుడు భీమవరంలో ఐసీయులో ఒకరోజు ఉన్నాను. అందులోనే ఒక ఆవిడ నొప్పి తట్టుకోలేక అమ్మోయ్ బాబోయ్ అని ఏడుస్తూనే ఉంది. ఆ నర్స్‌లు.. అందరూ డిస్టర్బ్ అవుతున్నారని ఆవిడని తిట్టేవారు. మరి నాకు బాధ లేదా అంటే ఉంది, కానీ నాకు తట్టుకునే శక్తి ఉంది కాబట్టి కామ్‌గా ఓర్చుకున్నాను. అందుచేత ఎవరైనా సరే మరణించిన తర్వాత జరిగేది తెలుసు కుంటే కష్టం వస్తే బాధపడరు, చేసిన అప్పు తీరుతుందని సంతోషంగా అనుభవిస్తారు.

**మరణించిన తర్వాత జరిగేది తెలుసుకుంటే? "చనిపోయాక చేసే కర్మకాండల వల్ల ప్రయోజనం వుండదని తెలుసుకుంటాడు".**

అమరులు అవ్వాలని అందరూ కోరుకుంటారు అంటే జన్మ లేని స్థితి పొందాలని ప్రతి ఒక్కళ్ళు అనుకుంటారు కానీ ఎన్ని జన్మలెత్తినా "నేను దేహం" అని అనుకుంటూ జీవించినంత కాలం అమరులు కాలేరు. "నేను ఆత్మ" అన్నట్టుగా ఎవరైతే జీవించగలుగుతారో వారే అమరులు అవుతారు. అలా ఎవరు జీవించగలరంటే? ఎవరైతే మరణించకముందే మరణిస్తారో వాళ్ళే జీవించగలరు.

అలాంటివారికి మరణించిన తర్వాత ఆత్మైన తనకు ఉన్నత లోక ప్రాప్తి కలగాలి అన్నది అర్థమవుతుంది. మరి ఉన్నతలోక ప్రాప్తి కలగాలి అంటే భూమి మీద తనకు ఇవ్వబడిన దేహంతో జ్ఞానం సంపాదించుకోవాలి. అందుచేత ఈ విషయాలన్నీ తెలుసుకున్నప్పుడు వారిలో ఎన్నో మార్పులు వస్తాయి.

కొంతమంది డబ్బు లేని వాళ్ళు ఏమనుకుంటారంటే? నాకు ఏమీ లేదు అనుకుంటారు. కానీ గుర్తుపెట్టుకోండి డబ్బు కంటే కోట్లు విలువ చేసేవి అందరికీ ఎన్నో ఇవ్వబడ్డాయి. శరీరం, సమయం, వాక్కు, శక్తి, బుద్ధి, ఆయుష్షు ఇవ్వబడ్డాయి. మరి ఎవరైతే మరణించక ముందే మరణిస్తారో ఇవన్నీ ఆత్మ లాభం కోసం అంటే ఆత్మ ఊర్ధ్వ లోకాలు చేరుకోవడానికి, ఆత్మ ఉన్నతి కోసం అంటే గొప్పవారిగా కావడానికి ఉపయోగిస్తారు. జ్ఞానం సంపాదించుకుంటారు.

అంతకు ముందు వరకు దేహానికి లాభం కలిగించే పనులు చేసేవారు. ఇది అర్థమైతే ఆత్మకు లాభం కలిగించేవే చేస్తారు. చనిపోయిన

తర్వాత చేసే కర్మకాండల వల్ల కానీ, ఆ సందర్భంగా చేసే దానాల వల్ల కానీ ప్రయోజనం ఉండదని తెలుస్తుంది. అందుచేత వ్యర్థమైన కర్మకాండలు చేయరు. ఇది మనకి 18 ఆదర్శ సూత్రాల్లో పత్రి గారు కూడా చెప్పడం జరిగింది.

మరణించిన తర్వాత జరిగేది తెలుసుకుంటే? **"కర్మకాండల వల్ల ప్రయోజనం ఉండదని తెలుసుకుంటారు"**. అంతకుముందు వాళ్ళు చేసే కర్మలను బట్టే వాళ్ళను తీసుకు వెళ్ళబడే లోకాలు ఆధారపడి ఉంటాయి. అంతేగాని వారి కొడుకులు చేసే కర్మకాండలు, వాళ్ళు పెట్టే పిండాల వల్ల వాడు ఊర్ధ్వలోకాలకు చేరుకోలేడు అని తెలుసుకుంటారు.

మరి ఆ సమయంలో పిల్లలు చేసే దానాల వల్ల కూడా ఏం ప్రయోజనం ఉండదు. దానాలు మంచివే కానీ కబీర్ ఏమన్నారంటే? **"ఏ చెయ్యి కర్మను ఆచరిస్తుందో! ఆ చెయ్యే ఫలితాలు అనుభవిస్తుంది"** అన్నారు. అంటే "ఎవరు చేసిన కర్మ ఫలితం వారికే వస్తుంది, అంతేకానీ ఎవరికి ఆ ఫలితం రావాలని చేస్తారో వారికి మాత్రం రాదు" అన్నారు.

అందుచేత జీవించి ఉన్నప్పుడు తనకోసం అంటే ఆత్మ లాభం కోసం చేసే సాధన, సేవలు, సంపాదించుకునే జ్ఞానం వల్ల మాత్రమే ఉన్నత లోకాలు పొందగలనని తెలుసుకుంటారు. చేసే కర్మకాండలు వల్ల ప్రయోజనం వుండదని తెలుసుకుంటారు.

**మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే? "తన జీవిత ప్రణాళిక ఏమిటో తెలుస్తుంది".**

అంటే మరణించిన తర్వాత ఏం జరుగుతుందో జీవించి ఉండగానే తెలుసుకుంటే మొత్తం జీవితం మారిపోతుంది. మీ ప్రవర్తన, చేసే పనులు, మాట్లాడే మాటలు, ఆలోచనా విధానం, సమస్తమూ మారిపోతాయి. ఆ మార్పులన్నీ కూడా మీకు అంటే ఆత్మకు ఎంతో లాభం చేకూరుస్తాయి. దేహం గురించే కృషి చేసిన మీరు, నేను ఆత్మ అని తెలుసుకున్నాక ఆత్మ గురించి కృషి చేస్తారు, అందుచేత ఆత్మకు ఎంతో లాభం చేకూరుతుంది.

ఈ ఆత్మమార్గంలోకి వచ్చిన వారి ప్రవర్తనలో మార్పు వస్తుంది. మీ ప్రవర్తన ఎంత మారుతూ ఉంటే మీరు ఆత్మ పరంగా అంత ఎదుగుతున్నట్లు.

ఎప్పుడైతే మీ పనులన్నీ 100% ఆత్మ అన్నట్టుగా చేస్తూ ఉంటారో, ఆత్మకి ప్రాముఖ్యం ఇస్తూ దేహ అవసరాలకే పరిమితమవుతూ జీవిస్తారో ఈ ఆధ్యాత్మిక మార్గంలో ఎంతో ఎదిగినట్టు లెక్క.

మీరు పత్రి గారి జీవితం, ఆయన ప్రవర్తన చూస్తే ఆయన ఎప్పుడూ నేను ఆత్మ అన్నట్టుగా జీవిస్తారు. అలా జీవించడమే ఆధ్యాత్మికంగా ఎదగడం. మీ గత జన్మ సంస్కారాల వల్ల అవ్వనివ్వండి, గత జన్మలో చేసిన సాధనా ఫలితం అవ్వనివ్వండి, మొత్తం మీద ఈ మార్గంలోకి వచ్చారు కనుక జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలి, మీ ప్రణాళిక మీరు తెలుసుకోగలగాలి. మరణించిన తరువాత జరిగేది తెలుసుకుంటే మీ ప్రణాళిక కూడా మీకు తెలుస్తుంది.

పత్రిగారు స్వామి వివేకానంద గురించి చెప్తూ ఒక విషయం చెప్పారు. వివేకానంద రామకృష్ణ పరమహంస శిష్యుడు కాదు, వివేకానంద శిష్యుడే రామకృష్ణ పరమహంస అని చెప్పారు. ఆయన ప్రణాళిక పూర్తి చేసుకోవాలి.

అంటే భూమిమీదకి వచ్చాక దాన్ని గుర్తు చేసే గురువు కావాలి. అందుకనే రామకృష్ణ పరమహంసను తన కంటే ముందు పంపించి తన ప్రణాళిక గుర్తు చెయ్యమన్నారట. అందుకే వివేకానంద, రామకృష్ణకు ఆకర్షితుడు అవ్వడం, ఆయన ద్వారా తన ప్రణాళిక తెలుసుకోవడం, అతి చిన్న వయసులోనే ప్రపంచాన్ని ఉర్రూతలూగించడం జరిగింది. అందుకే రామకృష్ణ పరమహంస గురువైనా కూడా వివేకానంద చేసినంత ప్రచారం కానీ, తిరగడం కానీ చెయ్యలేదు.

ఇప్పుడు పత్రి గారి రూపంలో నా ప్రణాళిక నాకు తెలియ చేయబడింది. ముఖ్యంగా “నేను దేహం కాదు నేను ఆత్మ” అన్నది తెలియ చేయబడింది. అందుచేత ఆత్మైన నేను ఈ దేహాన్ని ఆత్మ లాభాలకే ఉపయోగించడం మొదలుపెట్టాను. అందుచేత ఎవరైనా సరే ఈ దేహాన్ని ఒక రమణ మహర్షిలా పూర్తిగా ఆత్మ కోసం వినియోగించగలగాలి.



## Tatavarthy Raghavarao Sir Books in English

| | | |
|---|---|---|
| 1. | Why is Guiding Not Meditation ? | Rs.100 |
| 2. | Die before death! | Rs.120 |
| 3. | The Law of Karma | Rs.100 |
| 4. | What is Meditation? | Rs.80 |
| 5. | True Path | Rs.80 |
| 6. | What comes after death ? | Rs.70 |
| 7. | How to improve Financial Status ? | Rs.60 |
| 8. | Wisdom is attained only through Meditation | Rs.60 |
| 9. | What is Intention? | Rs.50 |
| 10. | Why is this life? | Rs.50 |
| 11. | Vegetarian Food Is Human Food | Rs.50 |
| 12. | Meditation for the Development of Students | Rs.40 |
| 13. | Non violence and vegetarianism | Rs.40 |

## మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే “అంతా వేరు వేరు కాదు, అంతా ఒక్కటే, అంతా నేనే అన్న విషయం తెలుసుకుంటారు”

ఏ మానవుడైనా సరే మరణించిన తర్వాత పొందే లాభాల గురించే జన్మ తీసుకుంటాడు. మానవులు జన్మించక ముందు పైలోకాల్లో అంటే సూక్ష్మ లోకాల్లో ఉంటారు. అక్కడ ఉన్నంత కాలం అక్కడ లాభాల గురించే, అక్కడ గొప్ప వాళ్ళు కావాలనే, ఆలోచిస్తూ ఉంటారు. అక్కడ ఉండే సీనియర్ మాస్టర్ల ద్వారా ఆత్మలాభం పొందాలంటే ఏం చేయాలో అన్నీ తెలుసుకుంటారు. తెలుసుకుని దానికి తగ్గ ప్రణాళిక తయారు చేసుకుని భూమ్మీదకు వస్తారు.

విచిత్రం ఏమిటంటే భూమ్మీదకు వచ్చిన తర్వాత అవన్నీ మర్చిపోతారు. అసలు పైలోకం ఉంది అన్న సంగతి కూడా వాళ్ళకి తెలీదు. పైలోకంలో వున్నప్పుడు మాత్రం నేను ఆత్మ అన్నది స్పష్టంగా తెలుస్తుంది. ఈ భూమి మీదకి వచ్చాక, శరీరం తీసుకున్నాక నేను ఆత్మ అన్నది, పైలోకంలో నుంచి వచ్చాను అన్నది మర్చిపోతారు. పైలోకంలో ఈ పనులు చేయాలని నిర్ణయించుకున్న విషయం కూడా మర్చిపోతారు.

శరీరం తీసుకున్న తర్వాత కుటుంబము, సమాజము, సంఘము అని ఎంతసేపూ వీటిలో పడి అదే కరెక్ట్ అనేటువంటి ఉద్దేశంలో ఉంటారు. డబ్బు సంపాదించడం, సుఖాలు అనుభవించడం ఇదే జీవితం అని అనుకుంటారు.

తాను ఆత్మ అన్నది తెలీదు, తాను పైలోకాల్లో గొప్పవాడు కావాలి అంటే జ్ఞానం సంపాదించుకోవాలి అన్నది కూడా తెలీదు. అసలు జన్మంతా జీవించినా కూడా ఆత్మను పట్టించుకోరు. అలాంటి వారినే యోగులు “ఆత్మ

హంతకులు" అంటారు.

కానీ ఎవరైతే భూమ్మీద జ్ఞానం సంపాదించుకుంటారో వారికి అర్థం అవుతుంది. తాను దేహం కాదు ఆత్మను అని, ఆత్మ అయిన తాను పైలోకాల నుంచి జ్ఞానం సంపాదించుకోడానికి వచ్చానని, ఆ జ్ఞానం సంపాదించుకున్నాక కొంతకాలానికి మరణించి మరల పైలోకాలకి వెళ్తానని తెలుసుకుంటారు. పైలోకాలకి వెళ్ళినప్పుడు అక్కడ ఏముంటుంది? ఏం జరుగుతుంది? అక్కడ ఉన్నవన్నీ తెలుసుకోవడం మొదలు పెడతారు.

అంటే మరణించిన తర్వాత జరిగేవన్నీ జీవించి ఉండగానే తెలుసు కుంటారు. ఎప్పుడైతే ఇవన్నీ తెలుసుకుంటారో భూమి మీద జీవించే విధానం మారిపోతుంది. అప్పుడు ఆత్మైన వారికి ఎన్నో లాభాలు కలుగుతాయి. అంతకు ముందు శరీరం నేను అనే భావంతో అంతా వేరు వేరు అని అనుకునేవారు, మెల్లిగా అంతా ఒకటే, అంతా నేనే అన్న అభిప్రాయం ఏర్పడుతుంది.

ఎందుచేతనంటే శరీరాలు చూస్తే వేరు వేరుగా కనిపిస్తారు. కాని ఎవ్వరూ శరీరం కాదు అందరూ ఆత్మలే అన్న అవగాహనకు వచ్చినప్పుడు అంతా ఒకటే అంతా నేనే అన్నది అర్థమవుతుంది. అప్పుడు వాళ్ళ ప్రవర్తన ఎంతో మారిపోతుంది.

అంతకుముందు ఆవిడ స్త్రీ, నేను పురుషుడు, నాది ఒక కులము- వాళ్ళది ఇంకో కులం, మాదో కుటుంబము - వాళ్ళది ఇంకో కుటుంబం, నాదో మతం - వాళ్ళదో మతం, నేను ఈ దేశస్తుడిని - వాళ్ళు ఆ దేశస్తులు అనుకుంటారు.

అలాగే తన వాళ్ళ మీద మమకారం పెంచుకోవడం, మిగతావాళ్ళు వేరు వేరు అనుకుంటూ వాళ్ళని ద్వేషించడం, వాళ్ళని మోసగించడం, అవమానించడం, వాళ్ళ మీద కక్ష కట్టడం, ప్రతీకారం తీర్చుకునే పనులు చేయడం ఇలాంటి పనులు చేస్తారు. వాటి ఫలితంగా జీవితంలో కష్టాలు

పడుతూ దుఃఖంలో జీవిస్తారు. ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడింది అంటే? అంతా వేరు వేరు అని జీవించడం వల్ల.

అలాగే తాను మానవుడు, అది కోడి, ఇది మేక, అది చేప అనే భావంలో ఉంటారు. మానవుడైన తాను సుఖపడాలి అంటే వాటిని బాగా వండుకొని తినాలి అనే భావంతో వాటిని చంపడం, తాను చంపకపోయినా వాటిని తినడం వల్ల వాటిని చంపడానికి కారకులు అవుతారు. అందుచేత ఆ పాపం కూడా తాను అనుభవించవలసి వస్తుంది.

అలాంటి హింస చేసినప్పుడు బాగానే అనిపిస్తుంది, కాని ఆ పాప ఫలితం అనుభవించవలసి వచ్చినప్పుడు ఆ జీవితం చాలా దుర్భరంగా తయారవుతుంది, ఎంతో బాధపడతారు. ఏమిటి నా బ్రతుకు ఇలా అయిపోయింది? ఎందుకు నేను ఇన్ని కష్టాలు పడుతున్నాను? నేనేం పాపం చేశాను? అనుకుంటారు. ఎందుచేతనంటే ఆ కోళ్ళని, మేకలని తింటూ ఆహారాన్ని తింటున్నాను అనుకుంటారు, కానీ అది పాపం అనే భావం కూడా ఉండదు.

ఓ ఫైవ్ స్టార్ హోటల్లో పళ్ళెంలో పెట్టి తీసుకొస్తారు. అవి చూస్తూ ఉంటేనే నోరు ఊరిపోతూ ఉంటుంది. వీరు ఆకలి మీద ఉంటే ఇంకా ఎక్కువ నోరు ఊరుతుంది. ఎప్పుడు ఆ ముక్కలన్నీ లోపల వేసుకుందామా అని చూస్తారు. అవి నోట్లో వేసుకొని కరకర నములుతూ తింటారు, తిననివాడు ఎంత దురదృష్ట వంతుడో అనుకుంటారు.

కొంతమంది  శాఖాహారం తినేవాళ్ళని చూసి ఎవడైనా పలావ్ తింటాడు కాని, పచ్చగడ్డి తింటారా? అంటారు. పప్పుఅన్నం తింటుంటే పప్పు కూడు తింటున్నావా? అని ఎగతాళి చేస్తారు.

కానీ గుర్తుంచుకోండి శాఖాహరం తినే వాళ్ళ మీద ఇప్పుడు మాంసాహారం తినేవాళ్లు జాలి పడితే పడొచ్చు కానీ, కొన్ని రోజులు తర్వాత

మాంసాహారం తినేవాళ్ళని చూసి శాఖాహారులు జాలిపడే పరిస్థితి వస్తుంది. పిచ్చోళ్ళు వాళ్ళేదో సుఖపడుతున్నాను అనుకుంటున్నారు, ఎంత సుఖ పడుతున్నాను అనుకుంటారో అంతకు పదింతలు కష్టాలు పడవలసి వస్తుంది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా శాఖాహారులు పెరుగుతున్నారు అని యూట్యూబ్‌లో కూడా వార్తలు వస్తున్నాయి. మాంసాహారం ట్రెండ్ మారుతుంది అని చెప్తున్నారు.

అలా ఎందుకు తింటున్నారు? అంటే? అవి వేరు అనే భావం. తాను ఆత్మే, అవి కూడా ఆత్మలే, అన్ని ఆత్మలు ఒకటే అన్న విషయం తెలియక. అన్నీ ఒకే పూర్ణాత్మ నుంచి కానీ, మూలాత్మ నుంచి కానీ విడివడినటువంటి అంశలే అన్న విషయం తెలియక. చూడండి సముద్రంలో నీరు 10 గ్లాసుల్లోకి తీస్తే, 10 గ్లాసుల్లో నీరు ఒకే రకంగా ఉంటుంది కదా?

అలాగే పూర్ణాత్మ నుంచి కానీ, మూలాత్మ నుంచి కానీ విడువడినటువంటి ఆత్మలు ఏవైనా సరే అంటే పక్షులు అవ్వచ్చు, జంతువులు అవ్వచ్చు, క్రిమి కీటకాలు అవ్వచ్చు, మానవులు అవ్వచ్చు ఏదైనా అవ్వచ్చు అన్నీ కూడా ఒకే పూర్ణాత్మ నుంచి విడువడినటువంటివే. పత్రిగారు చెప్తారు మూలాత్మ కానీ, పూర్ణాత్మ కానీ వర్షంలా ఈ ఆత్మల్ని అలా సృష్టిస్తూనే ఉంటాయట. అలా సృష్టించి వాటికి మీరు ఎదిగి నా స్థాయికి రావాలి, నాలా తయారు కావాలి అని ఒక లక్ష్యాన్ని నిర్దేశిస్తాయి. ఆ లక్ష్య సాధన కోసమే ఆత్మలమైన మనమంతా ఈ జన్మలు తీసుకుంటున్నాం.

పరిణామ క్రమంలో అలా అన్ని రకాల జీవరాశుల జన్మలు అయిపోయిన తర్వాత, మానవ జన్మలోకి ప్రవేశిస్తాయి. మానవునకు బుద్ధి ఉంటుంది. అలా జన్మలు తీసుకుంటూ ఇప్పుడు మన స్థాయి దాకా రావడానికి ఇంచుమించు మానవ జన్మలోకి ప్రవేశించిన తర్వాత 350 జన్మలకు పైనే పడుతుంది. ఈ స్థాయిలో సద్గురువును ఆశ్రయిస్తారు. ఆయనవల్ల ధ్యాన సాధన చేసి, జ్ఞానం సంపాదించుకుని, ఈ దేహం నేను కాదు, నేను ఆత్మ

అని తెలుసుకుంటారు. అప్పుడు ఆలోచనలో పడతారు, అంతే కాదు ఆత్మ అయిన నేను ఇప్పుడు లాభం పొందాలి అంటే ఏం చేయాలి? అన్నది కూడా ఆలోచిస్తారు.

అంతా వేరు వేరు అనే భావంతో ఉండేవాళ్ళు. ఇప్పుడు “అంతా నేనే, నేనే అంతా” అనే భావంలోకి మెల్లి మెల్లిగా వస్తారు. కొద్ది కొద్దిగా మార్పు వస్తుంది, ప్రవర్తనలో కూడా చాలా మార్పు వస్తుంది.

ఎప్పుడైతే మార్పు వచ్చిందో చేయకూడని పనులు చెయ్యరు, చేయవలసిన పనులే చేస్తూ ఉంటారు. అవన్నీ కూడా పైలోకాలకి చేరుకున్నప్పుడు ఆత్మకు ఎంతో లాభిస్తాయి, పై లోకాల్లో ఎంతో ఉన్నత స్థితి పొందుతారు, ఉన్నత లోకాలు చేరుకుంటారు. అక్కడికి వెళ్ళాక ఎంత గొప్పవాడయ్యాడో, ఎంత గొప్ప లోకాలకి చేరుకున్నాడో తెలుస్తుంది.

ఎవరైనా విదేశాలకి వెళ్లి 20 ఏళ్ళు బాగా డబ్బు సంపాదించి బ్యాంకులో వేసుకుని మళ్లీ స్వదేశం వచ్చి ఆ డబ్బంతా పెట్టి భూములు, మంచి మంచి బిల్డింగులు కడతారు, ఎంతో సుఖంగా జీవిస్తారు. నేను ఇతర దేశానికి వెళ్లి బాగా సంపాదించుకుని రావడం వల్లే ఇంత బాగా ఇప్పుడు ఉండగలుగుతున్నాను అని భావిస్తారు.

అలాగే పైలోకాల నుంచి క్రింది లోకం అయినటువంటి ఈ భూమి మీదకి వచ్చి జ్ఞానాన్ని సంపాదించుకుని మళ్లీ ఆ పైలోకాలలో ఉన్నత లోకానికి చేరుకుని, నేను జ్ఞానం సంపాదించుకొనడం వల్లే ఇంత గొప్ప లోకానికి చేరుకున్నానని భావిస్తారు.


ఈ విషయాలన్నీ మరణించిన తర్వాత జరిగేది ముందే తెలుసుకుంటే **“అంతా వేరు వేరు కాదు అంతా నేనే అన్న విషయం తెలుసుకుంటారు”.** ఈ అవగాహన ఉంటే అందరి పట్ల ఈర్ష్య, ద్వేషం, అసూయ ఉండదు. అందరినీ ప్రేమిస్తారు, అంతా ఒకటిగానే జీవిస్తారు. ఎవరైనా సరే ఆ స్థాయికి రావాలి.

అంతా ఒకటైనప్పుడు ఒకటిగా జీవించాలి కానీ వేరే అనుకుంటే ఎలా?

ఇక్కడ స్త్రీ లేదు, పురుషుడు లేదు, ఆ కులం లేదు, ఈ కులం లేదు. అందరూ అనుభవాలు పొందడం కోసం తీసుకున్న జన్మలే తప్ప ఇంకేమీ కాదు. ఇది అర్థం చేసుకోండి మళ్లీ మరుజన్మ వచ్చేసరికి అన్నీ మారిపోతాయి.

పత్రి గారు ఒకసారి అన్నారు, నువ్వు హిందువుగా భారతదేశంలో పుట్టి ముస్లిమ్స్‌ని ద్వేషిస్తే, పాకిస్తాన్ వాళ్ళని ద్వేషిస్తే, మరుజన్మలో మళ్లీ పాకిస్తాన్ లోనే ముస్లింగా పుడతావు. ఏ ముస్లింని నువ్వు ద్వేషించావో ఆ ముస్లిం గానే పుట్టవలసి వస్తుంది అన్నారు.

ఇక్కడ గమనిస్తే ముస్లింగా పుట్టి మరల నువ్వే మళ్లీ హిందునివులని ద్వేషిస్తావు. ఏ హిందువుగా నువ్వు హిందువులని ప్రేమించావో మళ్లీ ఆ హిందువుల్నే ద్వేషిస్తావు. ఇది చాలా విచిత్రంగా ఉంటుంది, అందుచేత మరణించిన తర్వాత ఏం జరుగుతుందో తెలుసుకుంటే వాళ్ళ ప్రవర్తన ఎంతో మారిపోతుంది. అంతా ఒకటే! అంతా నేనే అని తెలుస్తుంది.

## పత్రి గారి పుస్తకములు

| | | |
|---|---|---|
| 1) జ్ఞానరసగుళికలు (పత్రీజీ) | - | రూ.160/- |
| 2) పరమగురువుల ప్రబోధాలు (పత్రీజీ) | - | రూ.160/- |
| 3) యోగుల సందేశాలు | - | రూ.160/- |
| 4) జ్ఞాన సందేశాలు | - | రూ.160/- |
| 5) పత్రీజీ సందేశాలు | - | రూ.160/- |
| 6) విజ్ఞానసారం | - | రూ.160/- |
| 7) పరమయోగి కబీరు సందేశాలు | - | రూ.70/- |
| 8) ధ్యానం (పత్రీజీ) | - | రూ.60/- |

## మరణం తర్వాత తెలుసుకుంటే? "ఈ జీవితం ఒక కల లాంటిది" అని తెలుస్తుంది.

ఎవరైనా ప్రస్తుత జీవితం నిజం అనుకుంటారు. కానీ ఎప్పుడైతే మరణించకముందే మరణిస్తారో ఆ 60 సంవత్సరాలు లేదా 70 సంవత్సరాలు జీవించిన జీవితం ఒక కల అని అర్థమవుతుంది. అప్పటిదాకా నేను ఇంత సంపాదించాను, నాకు భార్య ఉంది, భర్త ఉన్నాడు, పిల్లలు ఉన్నారు, బంధువులు ఉన్నారు అన్నవి నిజం అనుకుంటారు.

మరణించిన తర్వాత జరిగేది తెలుసుకున్నప్పుడు ఇన్నాళ్ళు ఇది నిజం అనుకున్నాను, వాళ్లంతా నా వాళ్ళు అనుకున్నాను, వాళ్ళ కోసం ఎన్నో తప్పులు, పాపాలు చేశాను, ఎంతో వర్రీ పడ్డాను ఇదంతా కలా? అని ఆశ్చర్యపోతాడు.

కొంచెం ఆలోచించండి! కల అంటే ఏమిటి? ఆ కల కంటున్నంతసేపు అంతా నిజమని అనిపిస్తుంది, జరుగుతున్నట్టుగానే ఉంటుంది, మెలుకువ రాగానే ఏమి ఉండదు. అప్పుడు ఏమిటి ఇదంతా కలా? అని అనుకుంటారు. కలలో ఎన్నో ఉన్నాయి, ఇప్పుడు ఒక్కటీ ఉండదు.

కొన్ని కొన్ని కలలు సంవత్సరాలే గడిచిపోతాయి, ఆశ్చర్యమేస్తుంది. కొన్ని మంచి కలలు వస్తాయి అవన్నీ నిజం అనుకుంటారు. కానీ మెలకువ వస్తే అవన్నీ పోతాయి.

అలాగే ఇప్పుడు ఉన్న పరిచయాలు కానీ ఇప్పుడు ఉన్నవి కానీ, జరుగుతున్నది కానీ, ఏది నిజం కాదు అన్నది అర్థమవుతుంది. ఎందుచేతనంటే ఇప్పుడున్న భార్య కలలో భార్య, ఇప్పుడున్న భర్త కలలో భర్త, కొడుకు కూడా కలలో కొడుకే అని తెలుసుకున్నపుడు ఆనందంగా ఉంటారు, లేకపోతే వారికి ఏదన్నా అయితే కంగారు పడిపోతారు.

రాత్రి కలకంటూ ఉన్నప్పుడు నిజమనుకుంటారు. మెలకువ రాగానే

అంటే కళ్ళు తెరవగానే కల అన్నది అర్థమవుతుంది. కానీ పగలు జరిగేది చనిపోగానే, లేదా మరణించక ముందే మరణిస్తేనో, లేదా మూడో కన్ను తెరుచుకోగానే కల అని అర్థమవుతుంది. కలలాంటి ఈ జీవితాన్ని నిజం అనుకోవడం వల్లే తప్పులు చేస్తున్నారు, ఫలితంగా దుఃఖ పడుతున్నారు.

చాలామంది ఎంతో సంపాదించాను అనుకుంటారు. కానీ ఇది కలలో సంపాదన అని తెలిస్తే అధర్మంగా సంపాదించరు. ఎందుచేతనంటే? వచ్చినప్పుడు బాగానే ఉంటుంది, పోయినప్పుడే మర్చిపోలేనంత దుఃఖం. ఎవరైతే ఈ జీవితం కల లాంటిదే అని, ఉన్నదానితో సంతృప్తిపడి, అవసరాలకు పరిమితమై జీవిస్తే జీవితంలో దుఃఖమే ఉండదు. ఇదంతా నిజం అనుకోవడం వల్ల, ఈ మమకారాల వల్ల దుఃఖం వస్తుంది. ఎప్పుడూ నేను కల కంటున్నాను, ఇదంతా కలే కానీ నిజం కాదు అన్న భావంతో జీవిస్తే, ఎంతో రిలాక్స్ అయిపోతారు.

సహజంగా మరణించిన మరుక్షణం సహాయకులు వచ్చి వెళ్ళిపోదాం నడు అంటారు. అప్పుడు నా కుటుంబాన్ని, నా సంపదల్ని అన్నీ వదిలేయాలా? అంటాడు. వాళ్ళతో నీకేం సంబంధంలేదు, రా అంటారు. వారు మమకారం వల్ల భార్యని, పిల్లల్ని వదలలేక నేను రాను అంటారు. అప్పుడు ఆ సహాయకులు వారికి ఇంకా అనుభవం రాలేదు, ఇదంతా వారు నిజం అనుకుంటున్నారు అని చెప్పి సర్లే నాయనా ఆ భ్రమలోనే ఉండు మేము వెళ్ళిపోతాము అని వెళ్ళిపోతారు.

కానీ ఇదంతా కల అని అర్థం చేసుకుని వెళ్ళిపోతే గొడవ ఉండదు. వెళ్లకుండా అక్కడే ఉండిపోతే ప్రేతాత్మ అయిపోతారు. ఇంటికి వెళ్ళి భార్యని, పిల్లల్ని, స్నేహితుల్ని పలకరిస్తారు కానీ వాళ్ళు పట్టించుకోరు. అలా కొన్నాళ్లకి దేనితోటి నాకు సంబంధం లేదని తెలుస్తుంది. అప్పుడు అర్థమవుతుంది. ఇదంతా కలలా వుందే అని.

ఈ జీవితం కలలాంటిది అని జీవించి ఉండగానే తెలుసుకున్నవాడు

జ్ఞానాన్ని సంపాదిస్తాడు, జ్ఞానం మీద దృష్టి పెడతాడు. కల లాంటిది అంటే ఇదంతా ఉన్నట్టుగా ఉంటుంది కానీ ఏది ఉండదు. అలా అని పెళ్ళాం, పిల్లల్ని వదిలేయమని కాదు. బాధ్యత బాధ్యతే. కానీ ఇది ఒక కలలాంటిదే అని మర్చిపోకూడదు. ఏదీ శాశ్వతం కాదు అని తెలుసుకోవాలి.

## కలలు ఎందుకు వస్తాయి?

అందరూ కలలు కంటూ ఉంటారు. కొన్ని కలలు ఆనందం కలిగిస్తాయి, కొన్ని కలలు దుఃఖం కలిగిస్తాయి, కొన్ని కలలు భయభ్రాంతులకు గురి చేస్తాయి. మూఢ నమ్మకాలు ఉన్నవాళ్ళకి కొన్ని చెడు కలలు వస్తే అవి వాళ్ళలో ఎంతో ఆందోళన కలిగిస్తాయి. ఏమో ఈ కల వచ్చింది ఏం జరుగుతుందో? అనుకుంటారు. ఒక పంది కలలోకి వస్తే అశుభం అని, దైవం కనిపిస్తే మంచి సూచన అని అనుకుంటారు.

అందుచేత అసలు ఈ కలలంటే ఏమిటి? అవి ఎందుకు వస్తాయి? అన్నది కొంత అవగాహన చేసుకుందాం. జాగ్రదావస్థలో శరీరం, ఇంద్రియాలు పనిచేస్తాయి. స్వప్నావస్థలో శరీరము, ఇంద్రియాలు పనిచేయవు, మనసు పనిచేస్తూ ఉంటుంది. జాగ్రదావస్థలో జరిగిన సంఘటనల్ని నిద్రపోయినప్పుడు మనస్సు పునశ్చరణ చేసుకుంటూ ఉంటుంది అంటే కల్పనలు చేస్తూ ఉంటుంది, వాటినే కలలు అంటారు.

కలలు కనడం అనేది ప్రకృతిలో ఉన్నటువంటి ఏర్పాటు. ఎందుకు మరి ప్రకృతి ఇలాంటి ఏర్పాటు చేసిందంటే? దీనికి కారణం లేకుండా లేదు. ప్రకృతి ఏది ఏర్పాటు చేసినా మన మంచికే, మన లాభానికే. పత్రిగారు ప్రకృతి మనకి కలల ద్వారా ఎంతో ఉపకారం చేస్తుంది అన్నారు. ప్రకృతి మనకు ముఖ్యంగా కలల ద్వారా రెండు జీవిత పాఠాలు బోధిస్తుంది అన్నారు.

1) పచ్చి నిజం, 2) పరమ సత్యం

**1) పచ్చి నిజం :** అంటే "జరుగుతున్న జీవితమంతా కల లాంటిదే" అని మనకు తెలియజేస్తుంది. ఇదంతా నిజం అనుకొన్న వారు ఎంతో బాధపడిపోతూ

ఉంటారు, ఎంతో సంతోషపడిపోతూ ఉంటారు.

చూడండి పిల్లలు బాగా చదివితే పొంగిపోతారు. సరిగ్గా చదవక మార్కులు రాకపోతే కృంగిపోతారు. వాడు ఫెయిల్ అయితే వీరే ఫెయిల్ అయినట్టు ఫీల్ అవుతారు, వాడు కలలో ఫెయిల్ అయ్యాడు, అది కల అని అర్థం చేసుకున్నప్పుడు ఓహో వాడు ఏదో పాఠం నేర్చుకోవడానికి వచ్చాడు నేర్చుకుంటున్నాడు అనుకుంటారు.

కొంతమంది పిల్లలకి తండ్రి బాగా సంపాదించి ఇస్తాడు, వాళ్ళు పెద్ద వాళ్ళు అయిన తర్వాత అందులో ఒకడు ఆ సంపదని ఇంకా బాగా వృద్ధి చేసి బాగా పెంచుకుంటాడు. ఇంకొకడు దెబ్బ తిని, ఉన్నవి కూడా పోగొట్టుకొంటాడు. తల్లిదండ్రులు పోగొట్టే వాడి గురించి చెప్తూ... వాడి జీవితం ఇలా అయిపోయిందని బాధపడిపోతూ ఉంటారు.

ఇది ఒక కలలో జరుగుతున్నదే కానీ వాస్తవం కాదు అన్న విషయం తెలియదు, ఇవన్నీ తెలుసుకోవడమే జ్ఞానం. జ్ఞానం సంపాదించుకోవడం వల్ల దుఃఖపడరు, సంబర పడరు, వాటి ద్వారా పాఠం నేర్చుకుంటారు.

కొంతమంది తేలిగ్గా సంపాదించేద్దాం అని డబ్బుని బిట్ కాయిన్స్‌లో, షేర్స్‌లో పెడతారు. డబ్బు పోగొట్టుకుని అప్పులు చేస్తారు, అప్పు తీర్చలేక ఆస్తులు అమ్ముతారు. కొంతమంది అప్పు పుట్టేదాకా చేస్తూనే ఉంటారు, బంగారాలు అమ్మేస్తారు, ఇంట్లో ఇంకేమన్నా విలువైనవి ఉంటే అన్నీ అమ్మేస్తారు.

కొంతమంది దురలవాట్ల వల్ల అంటే త్రాగుడు, వ్యభిచారం, పేకాటలలో పోగొట్టుకొని ఆస్తులు అమ్ముకుంటారు. అసలు ఊరికే ఎందుకు పోతాయి? తండ్రి కోట్ల ఆస్తి ఇస్తే ఆస్తులు అమ్ముకోవాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? అంటే వాళ్ళు చేసే పనుల వల్లే. ఈ మధ్యే ఎలక్షన్లో కోట్లు పందెం కాసి బికారులై ఆస్తులు అమ్ముకున్నవారు వున్నారు

అలా ఆస్తులు పోగొట్టుకున్నా, అన్నీ పోయి అప్పుల పాలైనా తిండి లేక మరణిస్తారా అంటే? మరణించరు. ఇబ్బందులు ఉంటే ఉండొచ్చు కానీ తిండికి లోటు ఉండదు. అంటే ప్రకృతి పాఠాలు నేర్పుతుంది కానీ తిండి లేని

పరిస్థితులు కలగ చేయదు. ఏదో రకంగా వాళ్ళకి అవసరాలు సమకూరతాయి. లోకులు అనుకుంటారు రాజాలా బ్రతికేవాడు ఎలాంటి దుర్భర పరిస్థితి వచ్చింది అని. వాడికి ఆ పరిస్థితి ఎందుకు వచ్చింది? పాఠం నేర్చుకోడానికి. అంతకు ముందు ఎవరికో అన్యాయం చేశాడు, వీడు చేసిన పని వల్ల వాడు ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. మరి తాను పడాలిగా? అందుకే ఇప్పుడు పడుతున్నాడు. ఇంక నేను ఇలా ఎవరికీ అన్యాయం చేయకూడదు అని పాఠం నేర్చుకుంటాడు. కనుక ఎంత కష్టం వచ్చినా అది ఆత్మ ఎదుగుదలకి ఎంతో ఉపయోగపడుతుంది అన్నది తెలుసుకోవాలి.

నీకు ఒక కల వచ్చింది, ఆ కలలో మూడేళ్ళో, ఆరేళ్ళో జైలు శిక్ష పడింది, అది అనుభవిస్తు ఉండగా జైల్లో ఏదో గొడవ జరిగింది, ఎవడో రౌడీ షీటర్ నిన్ను తన్నుతున్నాడు, అలాగే పోలీసులు కూడా బాధ పెడుతూ ఉంటారు. ఏమిటి ఈ నరకం నా జీవితం ఇలా అయిపోయింది అని ఎంతో బాధపడుతూ ఉంటే ఈ లోపల మెలుకువ వస్తుంది. వెంటనే ఏమనుకుంటారు? అరె ఇదంతా కలా? నాకేమి శిక్ష పడలేదా? నేనేమి కష్టాలు అనుభవించలేదా? అని అనుకుంటారు.

ప్రస్తుత జీవితంలో మీరు పడే బాధలు, కష్టాలు ఇవన్నీ కూడా కలలాంటివే అని తెలియపరచడానికే పకృతి ఈ కలలను ఏర్పాటు చేసింది. అందుకే "జరుగుతున్నదంతా కలలాంటిదే" అని తెలుసుకోవాలి. అందుకే కష్టాలకు కృంగిపోవద్దు, భోగాలకు పొంగిపోవద్దు అదీ కలే, ఇదీ కలే.

ప్రకృతి బోధించే పచ్చి నిజం ఇది. ఇది ఎప్పుడు తెలుస్తుంది అంటే? మరణించక ముందే మరణించిన వారికి తెలుస్తుంది, ఆ జ్ఞానం ఉన్నవారికి తెలుస్తుంది. లేకపోతే సహజంగా మరణించిన తర్వాత తెలుస్తుంది, లేకపోతే మూడో కన్ను సంపాదించుకున్న వారికి తెలుస్తుంది.

జీవితంలో ఎన్నో జరుగుతుంటాయి, కానీ అన్నీ కలలోనివే. ఇది అర్థమైతే ఏం జరిగినా మీరు బాధపడరు, దుఃఖపడరు. కొంతమంది ఏమ నుకుంటారంటే? ఇది కల అని అనుకోమంటున్నారు బాగానే ఉంది కానీ

ఇప్పుడు ఆ కష్టాలు భరించలేక పోతున్నాను అని అంటారు. చూడండి కలగన్నప్పుడు కష్టాలు వచ్చినా కూడా మీరు భరించలేరు, నిజంగా అనుభవిస్తున్నట్టుగానే ఫీల్ అవుతూ ఉంటారు. కళ్ళు తెరిచాక అనుకుంటారు. ఏంటిది? ఇది అంతా ఉత్తిదేనా? నేనేమి బాధ పడలేదా? ఏమి అనుభవించ లేదా? నాకేమి కష్టాలు రాలేదా? అని.

అలాగే జీవితంలో కష్టాలు వచ్చినా చనిపోయిన తర్వాత తెలుస్తుంది ఇవన్ని ఉత్తిదే అని. ఒకడికి జీవిత ఖైదు పడింది, జీవిత ఖైదు అంటే 18 ఏళ్ళు శిక్ష అనుభవించాలని చెప్తారు. వాడు రెండేళ్ళకే చనిపోయాడు. మిగతా 16 ఏళ్ళు రద్దు అయిపోయినట్టేగా. కోటి రూపాయలు అప్పు చేశాడు చనిపోయాడు, ఇంకేం తీరుస్తాడు తీర్చాల్సిన పనిలేదు. కలలో ఇంకేం తీరుస్తాడు? ఆ శిక్షలు ఉండవు, ఏది ఉండదు.

కల కంటున్నప్పుడు మెలుకువ రాగానే ఏదీ ఎలా ఉండదో, ఈ పగటి కలలో కూడా చనిపోగానే జరిగేది ఏది ఉండదు. ఇది ఒక కల అని మీకు అవగాహన అవుతుంది.

అందుకే ఇది తెలుసుకున్న జ్ఞాని కష్టాలకు కృంగిపోడు, భోగాలకి పొంగిపోడు. అలా ప్రకృతి చేసిన ఏర్పాటులో తెలుసుకోవాల్సినవి ఎన్నో ఉన్నాయి. ఆ పూర్ణాత్మ, మూలాత్మ మనల్ని సృష్టించి గాలికి వదిలేయలేదు. మనం నేర్చుకోవలసినవి ఎన్నో విషయాలు ఎన్నో రకాలుగా ప్రకృతి ద్వారా, కలల ద్వారా, సంఘటనల ద్వారా, గురువుల ద్వారా పుస్తకాల ద్వారా సందేశాల ద్వారా అన్నీ తెలియజేస్తుంది.

కానీ ఇదంతా నిజం అనుకుంటూ, ఎంతసేపు భోగాలు సుఖాలు అనుభవించాలని అనుకుంటూ చెయ్యకూడని పనులు చేసి దుఃఖానికి లోనవుతున్నారు. ఇది నిజం కాదని తెలిసినప్పుడు పాపాలు చెయ్యరు, ఇదంతా ఉత్తికల అని తెలిసినప్పుడు వాడు ఎంతో గొప్ప వాడు, నేను సంపాదించ లేకపోయాను, వాడు మేడ కట్టాడు. నేను మేడ కట్టలేకపోయాను అనుకుని బాధపడరు, అదీ కలే–ఇదీ కలే అని తెలుసుకుంటారు.

**2) పరమ సత్యము:** ఉపనిషత్తులో "యదృశ్యం తన్నస్యం" అని చెప్పబడింది అంటే ఏది కనిపిస్తుందో అదంతా నశించిపోయేదే అన్న విషయాన్ని బోధిస్తుంది. చూడండి కలలో ఎన్నో కనిపిస్తాయి, కళ్ళు తెరవగానే ఒకటీ ఉండదు. ఈ సృష్టిలోని ఈ రహస్యాన్ని కలల ద్వారా ప్రకృతి మనకి బోధిస్తుంది.

ఏది కనిపిస్తుందో అదంతా నశించిపోయేదే, ఏది శాశ్వతం కాదు. 84 లక్షల రకాల జీవరాశులు అన్నీ పుడుతున్నాయి, పెరుగుతున్నాయి, చివరి నశించిపోతున్నాయి. ఆ 84 లక్షల రకాల జీవరాశుల్లో మానవజాతి కూడా ఉంది. కాబట్టి మీ తండ్రుల్ని, మీ తాతల్ని, ముత్తాతల్ని చూస్తే ఇది మీకు అర్థమవుతుంది. ఎవరున్నారు? అందరూ అదృశ్యమైపోయారు. ఒకప్పుడు కనిపించారు, ఇప్పుడు లేరు.

అలా జీవిస్తూ ఉండగానే భార్యని కోల్పోయిన వాళ్ళు, భర్తని కోల్పోయిన వాళ్ళు, పిల్లల్ని కోల్పోయిన వాళ్ళు ఎంతమంది లేరు? నిన్నటిదాకా ఉన్నారు ఇవాళ లేరు. ఈ పాఠం ప్రకృతి ఎందుకు నేర్పుతుంది ? ఇవన్నీ కూడా ఉంటాయి అనే భ్రమలో ఉంటారు. ఇవన్నీ శాశ్వతం, ఇవన్ని నావి, మావి, నావాళ్ళు, మావాళ్ళు అంటారు, కాని ఏది ఉండదు.

కొంతమంది ఏమంటారంటే? సరే ఉండదు, వున్నంత కాలం ఉంటాం కదా? అని అంటారు. ఉండండి తప్పేమి లేదు, అనుభవించండి కానీ వాటి కోసం తప్పులు, పాపాలు చేయకండి, అధర్మంగా, సృష్టి విరుద్ధంగా వ్యవహరించకండి, కానీ లోకంలో ఇది అర్థం కాక అధర్మంగా సంపాదిస్తున్నారు, తర్వాత దాని ఫలితాలు దారుణంగా అనుభవిస్తున్నారు.

శాశ్వతంగా ఉండే దాని కోసం ఎంత కష్టపడినా పర్వాలేదు. కానీ అదృశ్యమైపోయే వాటి గురించి ఎందుకు అధర్మంగా సంపాదించడం? ఎందుకు పాపాలు మూట కట్టుకోవడం? ఉండే దాని గురించి ఆలోచించండి. నశించి పోయే శరీరాన్ని ఉండే వాటిని తెలుసుకోవడానికి, ఉండే దాన్ని పొందడానికి ఉపయోగించండి. మరి వుండేది ఏది? ఉండేది ఆత్మ, ఉండేది జ్ఞానం ఇది తెలుసుకోవడానికే ఈ కలలు.

పత్రి గారు సృష్టిలో ఉన్నటువంటి పచ్చి నిజాన్ని, పరమ సత్యాన్ని బోధించడానికే ఈ కలలు అన్నవి ఏర్పాటు చేయబడ్డాయి అని స్పష్టంగా చెప్పారు. ఎందుచేతనంటే మూర్ఖ మానవులు, బుద్ధి లేని మానవులు ఇదంతా నిజం అనుకుంటూ, శాశ్వతం అనుకుంటూ, నేనేదో శాశ్వతంగా ఉంటాను అనుకుంటూ, ఇవి నావీ నావీ అనుకుంటూ, వీళ్ళంతా నా వాళ్ళు అనుకుంటూ, వాళ్ళు వేరు, వీళ్ళు వేరు, ఆ జంతువులు వేరు, ఆ కోళ్ళు వేరు, ఆ మేకలు వేరు అనుకుంటూ ఎన్నో చేయకూడని పనులు చేస్తున్నారు.

ఈ కలలు పుట్టినప్పటి నుంచి వస్తాయి. కానీ ఈ జరుగుతున్నదంతా కలలాంటిదే అనే పచ్చి నిజాన్ని, ఏది కనిపిస్తుందో అదంతా నశించిపోయేదే అన్న పరమ సత్యాన్ని తెలుసుకోలేక పోతున్నారు. మానవుల బుద్ధి ఎంత బాగా పనిచేస్తుందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. అందుకే బుద్ధి వికసింప చేసుకోవాలి, జ్ఞానం ఉదయింప చేసుకోవాలి అని చెప్పుతూ ఉంటాము. అలా ఎవరైతే ఈ ప్రయత్నం చేస్తారో వారు గొప్పవారు.

లక్షలు, కోట్లు సంపాదించినవాడు గొప్పవాడు కాదు, జీవితంలో ఈ రెండు అవగాహన చేసుకుని దానికి అనుగుణంగా జీవించేవాడు గొప్పవాడు. అలాంటివాడు చాలా గొప్ప స్థితి పొందుతాడు, జీవితంలో తెలుసుకోవాల్సింది తెలుసుకున్న వాడు అవుతాడు, సాధించవలసింది సాధించినవాడు అవుతాడు. ప్రకృతి ప్రతిదీ  బోధించడానికి, నేర్పడానికి, తెలియ చెప్పడానికి ఎన్నో రకాలుగా ప్రయత్నిస్తూ ఉంటుంది. అందుచేత ఎన్నింటి నుంచో నేర్చుకోవచ్చు.

పత్రిగారు చాలా సందర్భాల్లో పిల్లల నుంచి నేర్చుకోవచ్చు, ప్రకృతి నుంచి నేర్చుకోవచ్చు, సమస్త జీవరాశుల నుంచి నేర్చుకోవచ్చు, పల్లెటూరు వాళ్ళ నుంచి నేర్చుకోవచ్చని చెప్పారు. దత్తాత్రేయుల వారు 24 మంది గురువుల నుంచి నేర్చుకున్నాను అని చెప్పారు. అంటే ప్రకృతిలోని 24 రకాల జీవుల నుంచి నేర్చుకున్నారు.

మీకు వచ్చే కష్టం నుంచి, నష్టం నుంచి, అవమానాల నుంచి పాఠాలు నేర్చుకోవాలి. ఎన్ని పాఠాలు నేర్చుకుంటే అంత ఎదుగుతారు. అలా

నేర్చుకుంటేనే ఒక మానవుడు మాధవుడు కాగలడు. మాధవుడు అంటే సృష్టికి ప్రతి సృష్టి చేయగలిగినవాడు. దానికి ఎంతో అనుభవం ఉండాలి.

ఒక సెల్ ఫోన్ తయారు చేయాలంటేనే ఎంతో టెక్నాలజీ తెలిసి ఉండాలి? ఎన్నో నేర్చుకోవాలి? మరి సృష్టికి ప్రతి సృష్టి చేయాలి అంటే ఎంత మేధస్సు ఉండాలి? ఒక మానవ శరీరాన్ని సృష్టి చేయాలి అంటే మాటలా? చెవులతో బయట నుంచి వచ్చిన శబ్దాన్ని రిసీవ్ చేసుకుంటున్నాం, కళ్ళతో బయట ఉన్న వస్తువుల్ని చూడగలగుతున్నాం, ముక్కుతో వాసనల్ని గ్రహించగలుగుతున్నాం, నోటితో మాట్లాడగలగుతున్నాం ఎంత టెక్నాలజీ ఇదంతా!

మానవుడు చిన్న పిల్లవాడిగా పుట్టి, సంవత్సరాలు గడిచేకొద్ది ఎదుగుతూ ఉంటాడు, ఎన్నో మార్పులు వస్తూ ఉంటాయి. యుక్త వయసు వచ్చాక సంభోగించడం తర్వాత పిల్లల్ని కనడం ఇంత ప్రాసెస్ జరుగుతుంది. కానీ మానవుడు తయారు చేసిన బొమ్మ ఇవన్నీ చేయగలదా? చెయ్యలేదు. ఏ సైజు బొమ్మ చేస్తే ఆ సైజు బొమ్మే ఉంటుంది. బాలుడి రోబోట్ చేస్తే బాలుడి రాబోట్టే పర్మనెంట్ గా ఉంటుంది. ఈ మార్పులన్నీ రావు కదా?

బొమ్మకు క్రాఫ్ చేస్తే జుట్టు ఎదుగుతుందా? ఎదగదు. అదే మానవుడికి గుండు చేయించినా మళ్ళీ ఎదుగుతుంది. ప్రకృతిలో వున్న టెక్నాలజీ ఎంత ఆశ్చర్యం? అటువంటి 84 లక్షల జీవరాసులని సృష్టించగలిగే స్థాయికి ఎదగడమే పూర్ణాత్మ కావడం. అప్పటిదాకా జన్మలు తీసుకుంటూనే వుండాలి అంటే ఎన్ని నేర్చుకోవాలి?

మనం నేర్చుకున్నదే ఎక్కువైపోయింది అనుకుంటాం. కానీ నేర్చుకున్నది ఎక్కడ సరిపోతుంది? ఎంత నేర్చుకున్నా ఇంకా నేర్చుకోవాల్సింది ఉంటూనే ఉంటుంది. అద్భుతమైన సృష్టి ఇది. అందుచేత బుద్ధి, జ్ఞానం రెండు ఉండవలసిందే. అందుకే ధ్యానం మానొద్దు, భీమవరం రావడం మానొద్దు, దొరికిన గొప్ప అవకాశాన్ని ఉపయోగించుకోండి అంటాను.

అందరి గొడవ మనకు అనవసరం. ఆత్మలమైన మనం ఇంకా

ఎదగడానికే ఈ జన్మ తీసుకున్నాం. తీసుకున్న తర్వాత పాఠాలు నేర్చుకుంటాం, నేర్చుకోవాలి కూడా. అందుచేత నా వాళ్ళు అనుకున్న వాళ్ళకి సలహా ఇవ్వండి, అంతేకాని ఒత్తిడి చేయొద్దు, బలవంతం పెట్టొద్దు. ఇంకో 50 జన్మలకో, 100 జన్మలకో వాళ్ళే నేర్చుకుంటారు.

మన దృష్టి తెలుసుకోవడం మీద, నేర్చుకోవడం మీద పెట్టాలి. ఈ మాయలో పడిపోయి ఈ సంసారం నాది, ఈ ఆస్తులు నావి, ఈ సంపదలు నావి ఈ పదవులు నావి, ఈ ఉద్యోగం నాది అనుకుంటూ, అదే జీవితం.. అదే గొప్ప అనుకుంటూ వాటిలోనే మునిగిపోకూడదు. కానీ నీకు ఏవి కనిపిస్తున్నాయో అవన్ని అదృశ్యమైపోయేవే. వాటి వెనకాల పరిగెత్తకు అని తెలియపరచడానికే ఈ కలలు.

కలల ద్వారా ప్రకృతి ఇంకొక ఉపకారం చేస్తుంది. ఏమిటంటే?

**3) "కలల ద్వారా ప్రకృతి తీరని కోరికలు తీరుస్తుంది":** జీవితంలో తీరని కోరికలు ఎన్నో ఉంటాయి. డబ్బు లేదనో, కారు లేదనో, సరైన ఉద్యోగం లేదనో, లేకపోతే అందమైన భార్య లేదనో, మంచి మొగుడు లేడనో, ఎన్నో సుఖాలు లేవనో, నగలు లేవనో, వాళ్లకు ఉన్నాయి నాకు లేవనో, వాడికి మంచి పదవి ఉంది నాకు లేదనో, అవార్డులు రాలేదనో బాధపడుతూ ఉంటారు. ఎంతో నిరుత్సాహ పడతారు. అవన్నీ ఉంటే బాగుంటుంది అనే కోరికలు ఉంటాయి, కానీ అందరికీ తీరవు.

అందుచేత ప్రకృతి ఏమి చేసిందంటే ఇలాంటి తీరని కోరికలతో బాధపడేవారికి ఈ కలల ద్వారా అవి తీరుస్తూ కాస్త ఉపశమనం కలిగిస్తుంది. మీరు అనుకోవచ్చు కలలో కాసేపే కదండి అని. మీరు నిజ జీవితం చాలా ఎక్కువ అనుకుంటున్నారు. కానీ కల ఎలా కాసేపో, నిజ జీవితం కూడా కాసేపు జీవితమే, ఎక్కువేమి కాదు.

నేను ఒకసారి పత్రి గారితో మాట్లాడుతున్నప్పుడు, పత్రిగారు బుద్ధుడు 2500 సంవత్సరాల క్రితం జన్మించాడు. నేను బుద్ధుడి దగ్గర ఆనందుడిగా ఉన్నాను. ఇప్పుడు పత్రిగా బ్రాహ్మణ కుటుంబంలో జన్మ తీసుకున్నాను.

అప్పటినుంచి ఇప్పటివరకు మొత్తం ఐదు జన్మలు తీసుకున్నాను అన్నారు.

అప్పుడు నేను అన్నాను 2500 సంవత్సరాలకి ఐదు జన్మలు ఏమిటి? ఇంకా చాలా జన్మలు తీసుకుని ఉండాలి? కదా అని అన్నాను. అప్పుడు ఆయన మనకి ఇక్కడ 2500 సంవత్సరాలు అంటే ఎక్కువ, కానీ పైలోకాల్లో అది సముద్రంలో కాకి రెట్ట కింద లెక్క అన్నారు.

అందుచేత ఇక్కడ తెలుసుకోవాల్సింది ఏమిటంటే కల అంటే కాసేపే కదా! నిజ జీవితం చాలా ఎక్కువ అనుకుంటారు. కానీ ఈ నిజ జీవితం కూడా కాసేపే. **"అది రాత్రి కల – ఇది పగటి కల".**

మనమంతా ఆ మూలాత్మ నుంచి, ఆ పూర్ణాత్మ నుంచి విడివడినటు వంటి అంశాత్మలం. అంటే వారిలో భాగమే. ఒక రకంగా చెప్పాలంటే వారే మనం, మనమేమి వేరు కాదు. మనం **"దివి నుండి భువికి దివ్య అనుభవాల కోసం వచ్చిన మానవులం కాదు. మానవ అనుభవాల కోసం వచ్చిన దివ్యులం"** అన్నారు పత్రి గారు. అంటే అంతా తానే కదా? తనని తాను ఎందుకు బాధించుకుంటాడు? మిమ్మల్ని మీరు బాధించుకుంటారా?

ఆ తీరని కోరికలతో మధన పడుతూ వుంటే, బాధ పడుతూ ఉంటే కాస్త ఉపశమనం కలిగించడానికే సృష్టిలో ఈ ఏర్పాటు చేయబడింది.

## "కలలు ఎలాకంటారు?

మరి ఈ కలలు ఎలా కంటారు? అన్నది తెలుసుకుందాం. కలలు కనడం అన్నది మనసుకు సహజమైన స్థితి. అది మెలుకువ, గాఢ నిద్రల మధ్య స్థితి. ఇంద్రియాలు వాటి గ్రహణ శక్తిని వాడుకోవడానికి ఆటంకం వచ్చినప్పుడు, మనసు దాని లోతులలో నిద్రాణంగా ఉన్న జ్ఞాపకాలను, తీరని కోరికలను పునఃస్మరణ చేసుకుంటుంది. వాటినే కలలు అంటారు.

అంటే జ్ఞానేంద్రియాలు, బాహ్యా ప్రపంచంలో జరుగుతున్నది గ్రహించలేని స్థితిలో ఉన్నప్పుడు, స్మారక మనసు సేద తీసుకుంటూ ఉన్నప్పుడు, మనసులో దాగి ఉన్న కోరికలు పునఃస్మరణ చేసుకోవడం వల్ల ఆ కోరికలు వెనక్కి వస్తూ ఉంటాయి. వాటినే కలలు అంటారు.

తీరని కోరికలు మనసులో దాగి ఉంటాయి. అంటే మనసు లోతుల్లో, సబ్కాన్షియస్ స్టేట్ లో ఉండిపోతాయి, అవి ఎక్కడికి పోవు. అవి ఏం చేస్తాయంటే? నెరవేరే అవకాశం కోసం వేచి ఉంటాయి. ఉదాహరణకు ఒకడికి కారు కొనాలని ఉంటుంది, కానీ అంత డబ్బు లేదు. ఆ కోరిక లోపల ఉండిపోతుంది, రోజూ గుర్తుకు రాకపోయినా మధ్య మధ్యలో గుర్తొస్తుంది.

నిద్రపోయినప్పుడు స్మారక మనసు అంటే కాన్షియస్ మైండ్ రిలాక్స్ అవుతూ ఉన్నప్పుడు, అపస్మారక మనసులో అంటే సబ్కాన్షియస్ మైండ్ లో ఉన్నటువంటి కోరికలు స్వప్నావస్థలో వెనక్కి వస్తూ ఉంటాయి. వాటిని మీరు పునఃస్మరణ చేసుకుంటూ ఉంటారు. ఆ టైంలో అవన్నీ నిజంగా జరుగుతున్నట్టు అనిపిస్తాయి, వాటినే కలలు అంటారు.

అంటే పాపం వాడు జీవితంలో ఇంకా అంత డబ్బు సంపాదించలేడు, అలాంటి కార్లు కొనలేడు, అలాంటి బిల్డింగులు కట్టలేడు, అలాంటి వ్యాపారాలు చేయలేడు, అలాంటి పదవులు సంపాదించలేడు, కానీ అన్నీ ఉంటే బాగుంటుంది అని బాధపడే వాళ్ళకి తాత్కాలికంగా ఈ కలల ద్వారా ఇవన్నీ నెరవేరే ఏర్పాటు ప్రకృతి చేసింది. అవి కంటున్నప్పుడు ఎంతో రిలాక్స్ అవుతారు. ప్రకృతి చేసిన ఎంత గొప్ప ఏర్పాటు చేసింది? ఎంత ఉపకారం ఇది?

నువ్వు అనుభవించడం కోసం కొన్ని కర్మలు తెచ్చుకున్నావు, అలాంటి జీవితం వచ్చింది. ఇంకా వాటితో బాధపడుతూ కూర్చుంటే నువ్వు చేయవలసిన పని చేయవు, నువ్వు పొందవలసిన జ్ఞానం పొందలేవు. కోరికలు తీరలేదని దానికోసం డబ్బు సంపాదించాలనుకునే వాళ్ళు ఎంతోమంది రాత్రీ పగలు కూడా కష్టపడుతున్నారు. కోరిక తీరకపోయేసరికి తప్పులు, పాపాలు, చేయకూడని పనులు చేస్తున్నారు. అలాంటి వారందరి కోసమే, తీరని కోరికలు తీర్చుకోవడం కోసమే ప్రకృతి కలల ద్వారా ఈ ఏర్పాటు చేసింది.

## "కలల్లో రకాలు"

ఈ కలల్లో చాలా రకాలు ఉంటాయి. మనం సామాన్యంగా పొందే మంచి, చెడు కలలే కాకుండా ఇంకా రెండు రకాల కలలు ఉన్నాయి.

**1) భవిష్యత్తులో జరిగేవి సూచించేవి:** చాలామంది అంటూ ఉంటారు నాకు కొంచెం ముందే తెలుస్తున్నాయి అని. అప్పుడప్పుడు భవిష్యత్తును తెలిపే కలలు మనకు మార్గదర్శకం అవుతాయి.

**2) విశేష భయాన్ని కలిగించేవి:** ఆశాభంగం వల్ల కానీ, విపరీతమైన బాధ, భయం వల్ల కానీ, భయంకర కలలు రావచ్చు. అలాగే మనిషి బాగా అలసి పోయినా, బాగా అజీర్తితో వున్నా భయానక కలలు రావచ్చంటారు పెద్దలు.

అందుకే కలల్లో మీకు మంచి విషయాలు ఏమన్నా తెలిసినప్పుడు వాటిని తీసుకోండి తప్పేమి లేదు, వాటిని ఆచరించవచ్చు కూడా. వీటికి కొంచెం బుద్ధి కూడా వుండాలి. అందుచేత ఈ కలలన్నవి మానవుడికి లాభం చేకూర్చేవే కానీ నష్టం కలిగించేవి కాదు, వాటి నుంచి కూడా నేర్చుకోవాలి.

కనుక 1) జరుగుతున్నదంతా కల లాంటిదే, 2) ఏదైతే కనిపిస్తుందో అదంతా నశించిపోయేదే అన్న విషయాన్ని ఈ కలలు బోధిస్తాయి. అలాగే 3) ఏవో కొన్ని తీరని కోరికలు కూడా ఈ కలల ద్వారా తీరుతూ ఉంటాయి. నిజంగా బయట అనుభవించలేకపోయినా కలలో అయినా అనుభవిస్తారు.

ఈ జీవితం కల లాంటిదే అన్న విషయం చనిపోయాక తెలుసు కోవడం వల్ల ఉపయోగం ఏమీ లేదు. అలాగే వెంటనే అందరూ జ్ఞానం సంపాదించుకోలేరు. జ్ఞానం సంపాదించాలంటే చాలా అకుంఠిత మైన దీక్ష, పట్టుదల, కృషి, ఎంతో శ్రద్ధ ఉండాలి. అప్పుడే జ్ఞానం సంపాదించుకుంటారు. మూడో కన్ను రావాలన్నా అంత తేలికేం కాదు. ఒక ఆంజనేయ స్వామి స్థాయికి ఎదగగలగాలి. అంత గొప్ప స్థాయికి ఎదిగిన వాళ్ళకే మూడో కన్ను వస్తుంది.

ఎవరైతే మరణించక ముందే మరణిస్తారో వారు **"జరిగేదంతా నీటిమీద రాతలా ఉంది"** అని తెలుసుకుంటారు. నీటి మీద రాత ఎలా ఉంటుంది? కాసేపటికి రాసినదంతా పోతుంది. అలాగే జీవితంలో జరిగేవన్నీ ఉండవు పోతాయి. అందుచేత దీన్ని బట్టి అర్థం చేసుకోండి జరిగేదంతా కలే కానీ నిజం కాదు.

ఈ నిజం కాని జీవితం గురించి తప్పులు, పాపాలు చేయకూడదు, ధర్మం తప్పకూడదు. మనం పుడుతున్నాం, జీవితంలో రాత్రి పగలు కష్టపడి ఎన్నో చేస్తూ రకరకాలుగా సంపాదిస్తున్నాం. ఎన్ని చేయనివ్వండి చివరికి ప్రతి ఒక్కడు నిష్క్రమిస్తారు. అంటే ఇదంతా కూడా కలే. చిన్నప్పుడు జరిగినవి ఇప్పుడు చూపించగలమా? అంటే చూపించలేము కదా? అలాగే ఇప్పుడు చూసేది, చేసేది కూడా చనిపోయిన తర్వాత కలే అని తెలుస్తుంది.

నిద్రలో నుంచి మేలుకోగానే ఏమీ ఉండదు. అంతా కలేనా? అంటారు. అలాగే ఆత్మజ్ఞానం పొందగానే జరుగుతున్న జీవితమంతా కల అని తెలుసుకుంటారు. లేకపోతే మూడో కన్ను తెరుచుకోగానే జరుగు తున్నదంతా కల అని తెలుస్తుంది. అందుచేత ఆత్మజ్ఞానికి జీవితమంతా నీటి మీద రాత లాంటిదే అని తెలుస్తుంది. ఈ పచ్చి నిజం అర్థమవుతుంది.

ఇక్కడ "చచ్చినా చావమన్నదే" వేదాంతం. "యదృశ్యం తన్నస్యం" అన్నదే వేదాంతం. పత్రి గారు చచ్చినా చావమని ఎన్నో సార్లు చెప్పారు. మనం చనిపోయాం అనుకుంటాం కాని చనిపోయినా కూడా ఉంటాం. ఇది అర్థమైతే ఎవరికీ దుఃఖం ఉండదు. అందుచేత గుర్తుపెట్టుకోండి కలలో ఆనందం ఉంది, జీవితంలో ఆనందం ఉంది. ఈ కల లాంటి జీవితం కోసం తప్పులు పాపాలు చేయకూడదు, జీవితాన్ని నష్టపరుచుకోకూడదు అని తెలుసుకోవాలి. కూడా వచ్చే జ్ఞానాన్ని సంపాదించు కోవాలని ప్రకృతి మనల్ని హెచ్చరిస్తుంది.

**మరణించిన తర్వాత జరిగేది తెలుసుకుంటే? "ఈ ప్రపంచమంతా ఒక నాటక రంగం" అని అర్థమవుతుంది.**

మీరు ఆలోచిస్తే ఈ ప్రపంచమంతా ఒక నాటక రంగం అని అర్థమవుతుంది. ఈ నాటక రంగంలో మనమంతా నటులం. నాటకం అయిపోగానే నటులు ఎలా నిష్క్రమిస్తారో మనం కూడా ఈ ప్రపంచం నుండి చనిపోగానే నిష్క్రమిస్తాం. ఈ విషయమే షేక్స్పియర్ చెప్పాడు. ఆయన ఏమన్నాడంటే? "All the world is a stage. we are all mere actors, destrut and fume, do our part and then depart".

అంటే ఈ ప్రపంచాన్ని ఒక నాటక రంగంతో పోల్చాడు షేక్స్పియర్. ఈ నాటక రంగంలో మనం పాత్రదారులం. ఒక్కొక్కళ్ళం ఒక్కొక్క పాత్ర పోషిస్తున్నాం. భార్య పాత్ర, భర్త పాత్ర, ధనవంతుడి పాత్ర, పేదవాడి పాత్ర, రాజకీయ నాయకుడి పాత్ర, పనివాడి పాత్ర, అలా ఒక్కొక్కళ్ళు ఒక్కో పాత్ర పోషిస్తున్నాం. ఏదో హడావిడి చేస్తాం, ఏవేవో పనులు చేస్తాం, మొత్తం మీద ఎవరి పాత్ర వారు పోషించి మెల్లిగా ఆ నాటక రంగంలో నుంచి నిష్క్రమిస్తారు.

కొంతమంది గెస్ట్ ఆర్టిస్టులు ఉంటారు. వూరికే మధ్యలో వస్తారు, మధ్యలో వెళ్ళిపోతూ ఉంటారు. అలాగే జీవితంలో కూడా పుట్టిన తర్వాత పోయేవాళ్ళు ఉంటారు, కొంచెం ఎదిగిన తర్వాత పోయేవాళ్ళు ఉంటారు, బాగా పెద్దయ్యాక పోయేవాళ్ళు ఉంటారు, పెళ్లి అయిన తర్వాత కూడా వెంటనే పోయేవాళ్ళు ఉంటారు. అలా రకరకాలుగా నిష్క్రమిస్తారు.

నాటకంలో అన్ని రకాల పాత్రలు ఎలా ఉంటాయో, జీవితంలో ప్రతి ఒక్కళ్ళు కూడా అలాంటి రకరకాల పాత్రలు ఎంచుకొని వస్తారు. ఈ విషయం తెలియక ఎంతో దుఃఖ పడతారు. ఇప్పుడు మీరు భార్య అయితే

భార్య పాత్ర పోషిస్తున్నారు. భర్త అయితే పురుషుడిగా జన్మ తీసుకుని భర్త పాత్ర పోషిస్తున్నారు. అంతే తప్ప నిజమైన భర్త కాదు, నిజమైన భార్య కాదు.

కానీ ఒక్కొక్కసారి ఆ నాటకంలో నటించే వాళ్ళు చూసే వాళ్ళకి కన్నీళ్లు కూడా తెప్పించగలుగుతారు. అంతలా నాటకంలో వాళ్ళ పాత్ర వాళ్లు పోషిస్తూ ఉంటారు. మీరు కూడా మీ పాత్రలు ఇది నాటకం అనుకుంటూ.. అలాగే పోషించాలి.

వీడు నా మొగుడు కాదు అని సరిగ్గా పోషించకపోతే ఆ డైరెక్టర్ తీసేస్తాడు. అందుచేత ఆ నాటకంలో స్టేజ్ మీద ఉన్నంతసేపు ఆ పాత్రలతో జీవించాలి. భార్య భార్యలాగే ఉండాలి, భర్త భర్తలాగే ఉండాలి, పాత్రకు న్యాయం చేయాలి. అందుచేత ఆ రకంగా ఎవరి నాటకాన్ని వారు పోషించాలి. నా పాత్ర అయిపోతుందే అని బాధపడవలసిన పనేమి లేదు. మళ్లీ ఇంకో నాటకంలో ఇంకో పాత్ర వస్తుంది.

అలాగే జీవితం అయిపోతుంది అని ఏడవ వలసిన పనేమీ లేదు. పత్రిగారు చెప్పారు కదా "చచ్చినా చావమని". అంతేకాదు "పుట్టుకా సంబరమే, చావు సంబరమే" అంటారు. పుట్టుక సంబరం అన్నది ప్రతి ఒక్కరికి తెలుసు, సంబరం చేసుకుంటారు కూడా. చావు ఎలా సంబరం అవుతుంది? అన్నది చాలామందికి అర్థం కాదు, కానీ చావు కూడా సంబరమే.

ఎందుచేతంటే నువ్వు జీవితంలో కొన్ని సాధించడానికి జన్మించావు. ఏవైతే నువ్వు అనుకున్నావో అవి సాధించావు. ఆ పాత్రతో నువ్వు చేయవలసినదంతా చేశావు. ఇంకెందుకు? దాని పని అయిపోయింది. అందుచేత నువ్వు మళ్ళీ కొత్త పాత్ర తీసుకొని మళ్లీ ఈ నాటక రంగంలోకి, అంటే ఈ  ప్రపంచంలోకి వస్తావు, దానికి బాధపడేదేంటి?

ఓహో ఈ సారి ఇంకో వెరైటీ పాత్ర వేస్తానన్నమాట అనుకోండి. అంతే కాదు ఇంకా మీరు ఆలోచించండి! చేయవలసిందంతా చేశాక వృద్ధాప్యం

వచ్చిందనుకోండి ఏమి చేయలేరు కదా? ఇంద్రియాలన్నీ శక్తి కోల్పోతాయి కదా? నీ శరీరంలో ఉన్న పట్టు తగ్గిపోతుంది కదా? అటువంటి శరీరాన్ని ఉంచుకుంటే ఏం చేయగలరు?

ఇంకా చాలా మంది ముసలి వాళ్ళని చూస్తే మంచానికే పరిమితం అవుతారు, ఒకళ్ళ మీద ఆధారపడతారు, ఇతరులు పెడితేనే వాళ్ళకి గడిచే పరిస్థితి. అలాంటి దుర్భరమైన జీవితం జీవించే కంటే నిష్క్రమిస్తే మళ్లీ కొత్త శరీరం వస్తుంది. అప్పుడు చూడండి ఎంత వైభవంగా ఉంటుందో! ఆ తల్లి ఎంత బాగా చూసుకుంటుందో! వాడికి కావలసినవన్నీ సమకూరుస్తుంది. అడగకుండానే అన్నీ చేస్తూ ఉంటుంది.

అంత గొప్ప జీవితం మళ్లీ వస్తున్నప్పుడు ఇటువంటి జీవితం వదిలేయడానికి బాధపడకూడదు. ఇది తెలుసుకున్నవాడు ఇక్కడితో పోవడం కాదు, ఇంకా గొప్ప జీవితం మంచి జీవితం వస్తుందని అర్థమైనవాడు అది సంబరంగానే భావిస్తాడు. అందుకే పత్రి గారు చావు సంబరమే అన్నారు.

ఏది ఏమైనా ఖచ్చితంగా ఈ జీవితమంతా ఒక నాటకం లాంటిదే అని మర్చిపోకూడదు. ఇది గుర్తుంటే ఎంతో రిలాక్స్ అవుతారు, ఎటువంటి కష్టాన్నైనా ఎదుర్కొంటారు, దేనికి దుఃఖపడరు, బాధపడరు. ఇదంతా మరణించిన తర్వాత జరిగేది తెలుసుకుంటే! తెలుస్తుంది.

**మరణించిన తర్వాత జరిగేది తెలుసుకుంటే "భూలోకం రాత్రి, పైలోకం పగలు అని తెలుస్తుంది".**

మరణించిన తర్వాత జరిగేది తెలుసుకోకుండా భూమిమీద జీవిస్తున్న వారు ఒక రకంగా చెప్పాలంటే సృష్టికి భిన్నంగా అంటే సృష్టి విరుద్ధంగా జీవిస్తున్నట్టే లెక్క.

ఎందుచేతనంటే మరణించిన తర్వాత జరిగేది తెలుసుకున్న వారికి "భూలోకం రాత్రి, పైలోకం పగలు అని తెలుస్తుంది". ఇది కొంచెం ఆశ్చర్యంగానే ఉంటుంది. భూలోకం రాత్రి ఏమిటి? అని అనుకుంటాం. ఎందుచేతనంటే ఉన్న వస్తువు కనిపించకపోతే అది రాత్రి, ఉన్న వస్తువు కనిపిస్తే అది పగలు. భూమి మీద వెలుగు ఉన్నా కూడా ఆత్మను తెలుసుకోలేకపోతే వారికి అది రాత్రే, ఎందుచేతనంటే ఆత్మ ఉన్నా కూడా తెలుసుకోలేకపోతున్నారు కాబట్టి వారు చీకట్లో ఉన్నట్టే. ఒక రకంగా చెప్పాలంటే భూమ్మీద అంతా రాత్రిలో ఉన్నట్టే.

శరీరంలో ఉన్న ఆత్మను ఎలా చూస్తాం? అని మీరు అడగొచ్చు. శరీరంలో ఉన్న ఆత్మ మీరు చూడలేకపోయినా మానవులు చనిపోయినప్పుడు శరీరంలో నుంచి ఆత్మ బయటికి వస్తుంది, కానీ కనిపించదు. ఆ ఆత్మను తీసుకు వెళ్ళడానికి పైలోకాల నుంచి సహాయకులు వస్తారు వాళ్ళు కనిపించరు, వాళ్ళ సంభాషణ వినిపించదు.

మీ ప్రక్కనే వాళ్ళు ఉన్నా మీకు తెలియదు. మరి ఉన్నా ఎందుకు చూడలేకపోతున్నారు? అంటే చీకటి కాబట్టి. అలాగే పత్రి గారు చెప్తూ ఉంటారు రాత్రి ఎవరైతే గాఢ నిద్రలోకి వెళ్తారో వారి శరీరంలో నుంచి ఆత్మ బయటకి

రావడం, సంచరించడము, మళ్లీ శరీరంలో ప్రవేశించడం జరుగుతుందని. అలా ఆత్మలు ప్రతిరోజు బయటికి వస్తూనే ఉంటాయి, సేద తీరుతూ ఉంటాయి అంటారు. రాత్రి మేలుకునే వాళ్ళు కూడా ఉన్నారు వాళ్ళెవరికైనా కనిపిస్తున్నాయా అంటే? లేదు కదా?

అలాగే పైలోకాలకి వీళ్ళు చేరుకున్నప్పుడు అక్కడ ఎంతో మంది ఉంటారు. చనిపోయిన తర్వాత పైలోకాలకి వెళ్తే అప్పుడు ఆ లోకాలు కనిపిస్తాయి, ఆ లోకాల్లో ఏమున్నాయో కనిపిస్తాయి, ఎవరున్నారో కనిపిస్తారు. కానీ అలాంటివి ఏవీ భూమిమీద కనిపించవు. అందుచేత భూలోకం రాత్రి, పైలోకాల్లో ఇవన్నీ తెలుస్తాయి కాబట్టి అవి పగలు క్రింద లెక్క.

మనమంతా వెలుగులో జీవిస్తున్నామని అనుకుంటున్నాం. కానీ ఎప్పుడైతే నేను ఆత్మ అనే అవగాహన వస్తుందో అప్పుడు తెలుస్తుంది ఇప్పటి దాకా చీకట్లోనే ఉన్నామని. అంతే కాదు మూడో కన్ను తెరుచుకున్నప్పుడు వాళ్ళు ఆత్మను తెలుసుకోగలుగుతారు. అందుచేత వారికి భూమ్మీద కూడా పగల్లాగే ఉంటుంది.

మరణించిన తర్వాత జరిగేది తెలుసుకుంటే అంతా రివర్స్ గానే అర్థమవుతుంది. ఎందుచేతంటే ఏమీ కనిపించకపోవడం వల్ల, ఇవేమీ తెలియకపోవడం వల్ల భూమి మీద కనిపించేవే నిజం అనుకుంటూ వాటికే ప్రాముఖ్యం ఇస్తూ వాటి కోసం చేయకూడని పనులు చేస్తూ, అవే శాశ్వతం అనుకుంటూ జీవిస్తున్నారు. అలా జీవించే జీవితం అంతా చీకటి జీవితమే.

ఈ సృష్టిలో కనిపించనివి తెలుసుకోవాలి అంటే ఈ భౌతికమైన కళ్ళకి ఆ శక్తి లేదు. అందుచేతే అవన్నీ తెలుసుకోవాలి అంటే తీవ్ర సాధన చేసి దివ్య నేత్రం అంటే మూడో కన్ను సంపాదించుకోవాలి, లేదా శరీరం వదలాలి, లేదా జ్ఞానమైనా సంపాదించుకోవాలి. లేదంటే బుద్ధి అయినా బాగా

వికసింప చేసుకోవాలి. ఏమీ లేకపోతే ఏమీ అర్థం కాదు. జీవితంలో మార్పు రాదు.

నా మటుకు నేను వ్యాపారం చేసి బాగా డబ్బు సంపాదిస్తూ ఏదో చాలా గొప్ప పనులు చేస్తున్నానని భావించే వాడిని. పత్రిగారు పరిచయం అయ్యాక ఆయన నువ్వు ఆత్మవయ్యా అని చెప్పారు. చాలామంది ఈ మాట చెప్పినా పట్టించుకోరు, నమ్మరు, చూపెట్టు అంటారు.

కానీ నేను అంత తేలిగ్గా వదిలేయలేదు, అన్నీ అధ్యయనం చేశాను. ఉపనిషత్తులు, భగవద్గీత, పురాణాలు, ఇంకా కొన్ని గొప్పవాళ్ళ, యోగీశ్వరుల గ్రంథాలు అధ్యయనం చేసిన తర్వాత పత్రి గారు చెప్పింది సత్యము అన్నది అర్థమైంది. న్యాయంగా అప్పటికి అంత ధ్యానం కూడా  చేయలేదు కాని బుద్ధి పని చేసింది. పత్రి గారు చెప్పినవన్నీ నేను బాగా అర్థం చేసుకున్నాను వెంటనే నా జీవితం మారిపోయింది.

అప్పటిదాకా దేహం కోసం ధనం సంపాదించాను. ఇది తెలిసిన వెంటనే ధన సంపాదన ఆపేసి జ్ఞాన సంపాదన మొదలుపెట్టాను. ఆత్మకు లాభం కలిగించే పనులన్నీ చేయడం మొదలుపెట్టాను, దేహానికి ప్రాముఖ్యం ఇవ్వడం మానేశాను, పదవులు వదిలేశాను, స్నేహితులని పక్కన పెట్టేశాను. కుటుంబ సభ్యులను బయటికి పంపేశాను.

అప్పటిదాకా దేహ సేవలు చేసేవాళ్ళం. హోమియోపతీ హాస్పిటల్ నడిపేవాడిని అది మూసేశాను, మా మేడం 200 మంది మహిళలకు ఉచితంగా చేతివృత్తులు నేర్పేవారు అదీ ఆపేశాం. మా ఇద్దరికీ అర్థమైంది మేము దేహాలం కాదు ఆత్మలమని. ఈ సేవలన్నీ దేహానికి లాభిస్తాయి కానీ ఆత్మకు లాభించవు అని. అందుకే మా సమయాన్ని, మాకున్న వనరుల్ని, వాక్కుని, శక్తిని ఆత్మ కోసమే వినియోగించడం మొదలు పెట్టాము. ఇంత మార్పు ఎందుకు వచ్చింది?

బుద్ధి బాగా పని చేయడం వల్లే.

మీరు బుద్ధి ఉపయోగించి ఆ గొప్పవాళ్ళ సందేశాలు వింటూ ఉంటే వాటి నుంచి ఎన్నో గ్రహిస్తారు. అందుకే పత్రిగారు సాధనే కాదు స్వాధ్యాయం, సాంగత్యం రెండు ఉండాలి అంటారు. ఆయన ఏమంటారంటే? నేను ఐదు జన్మల నుంచి ఎన్లైటెన్ అయ్యి, ఎన్నో తెలుసుకుని, ఎన్నో పుస్తకాలు వ్రాసాను అన్నారు.

ఆయన యొక్క ఉద్దేశ్యం ఈ సృష్టిలో ఉన్న జ్ఞానం అనంతం. శివుడే ఇంకా ధ్యానం చేస్తూ ఉంటే మనమేదో గొప్పవాళ్ళు అయిపోయినట్టు, అన్ని తెలిసినట్టు భావిస్తే ఎలా? అలా అనంతంగా తెలుసుకుంటూనే ఉండాలి అన్నారు.

అందుచేత తెలుసుకోండి పైకి వెళ్ళాక తెలుస్తుంది. ఏమిటి భూమ్మీద ఉన్నప్పుడు ఏమి కనిపించలేదు? ఇన్ని లోకాలు ఉన్నాయా? ఇన్ని లోకాల్లో ఇంతమంది ఉన్నారా? ఇన్ని రకాల వాళ్ళు ఉన్నారా? అని ఆశ్చర్యపోతారు. చీకట్లో ఎలా కనిపిస్తారు? కనిపించరు. అజ్ఞాని ఇవేమి తెలుసుకోలేదు, తెలియవు కూడా... అదే జ్ఞాని అయితే ఇవన్నీ తెలుసుకుంటాడు. అందుకే జ్ఞానాన్ని వెలుగుతో పోలుస్తారు, అజ్ఞానాన్ని చీకటితో పోలుస్తారు.

జ్ఞానం సంపాదించుకోండి జ్ఞానం చాలా చాలా ముఖ్యం అని చెప్తూ ఉంటే చాలా మందికి ఎక్కదు. ఏం చేసుకుంటాం జ్ఞానం? అంటారు. కానీ ఆత్మజ్ఞాని మరణించకముందే మరణిస్తాడు అంటే మరణించిన తర్వాత జరిగేవన్నీ తెలుసుకుంటాడు.

వున్నా కనపడకపోతే అది రాత్రే, కనబడితే అది పగలు. అందుచేత భూలోకం రాత్రి పైలోకం పగలు అని మరణించకముందే మరణించిన వారికి తెలుస్తుంది.



# श्री तटवर्ती वीर राघवराव के हिन्दी किताब

1. आत्म शास्त्र । .......... Rs.200/-
2. ध्यान विद्या । .......... Rs.160/-
3. भगवद् गीता का सार । .......... Rs.160/-
4. सत्य मार्ग । .......... Rs.160/-
5. मरने से पहले मरना है। .......... Rs.130/-
6. गाईडिंग ध्यान क्यों नहीं ? .......... Rs.120/-
7. भगवान कौन है। .......... Rs.120/-
8. कर्म सिद्धांत । .......... Rs.120/-
9. विज्ञान का अर्थ - निहितार्थ । .......... Rs.120/-
10. ब्रह्म ज्ञान । .......... Rs.100/-
11. यह जीवन क्यों है ? .......... Rs.100/-
12. मेहरी बाबा का संदेश । .......... Rs.100/-
13. मरने के बाद, साथ में आने वाले विषयों । .......... Rs.80/-
14. भगवत के दृश्यों का अर्थ । .......... Rs.80/-
15. आत्म हंता कौन होता है । .......... Rs.70/-
16. दुख निवारण का मार्ग .......... Rs.75/-
17. उत्तम पुरूष .......... Rs.60/-
18. आर्थिक स्थिति बढाना है तो ? .......... Rs.60/-
19. निर्वाण मार्ग .......... Rs.60/-
20. सत्य .......... Rs.50/-
21. क्या हम इस लोक के वासी हैं या परलोक के वासी हैं ? .......... Rs.50/-
22. गुरू को पहचानना कैसे ? .......... Rs.50/-
23. विद्यार्थियों के विकास के लिए ध्यान विद्या .......... Rs.50/-
24. शाकाहार ही मानव का आहार है! .......... Rs.50/-

**For Books Contact : TATAVARTHY VEERA RAGHAVARAO**

Tatavarthyvari Street, BHIMAVARAM-534201. W.G.Dist., A.P. Ph: 94403 09812

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం -రూ.160/-
9) మరణించకముందే మరణించాలి - రూ.130/-
10) జీవిత సూక్ష్మాలు - రూ.130/-
11) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
12) గీతాసందేశం - రూ.120/-
13) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) కర్మ సిద్ధాంతం - రూ.80/-
19) ధ్యానమంటే ? - రూ.80/-
20) త్రివిధాలు - రూ.80/-
21) ఉత్తమ పురుషుడు - రూ.80/-
22) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
23) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
24) జ్ఞాన జ్యోతి - రూ.70/-
25) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
26) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
27) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
28) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
29) బుద్ధుని సందేశాలు - రూ.70/-
30) భూతదయే దైవత్వం - రూ.70/-
31) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
32) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
33) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
34) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
35) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
36) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
37) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
38) అతీంద్రియ శక్తులు - రూ.60/-
39) ఆలోచించండి - రూ.60/-
40) నిర్వాణ మార్గం - రూ.60/-
41) ధ్యానులకు సూచనలు - రూ.60/-
42) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
43) సంకల్పమంటే? - రూ.50/-
44) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
45) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
46) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.50/-
47) మహాత్ముల సందేశాలు - రూ.40/-
48) సత్యం - రూ.40/-
49) చక్రాలు - రూ.40/-
50) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
51) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
51) మౌన ధ్యానం - రూ.40/-
53) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా?-రూ.20/-
54) శాకాహారమే మానవాహారం - రూ.15/-
55) అహింస మరియు శాఖాహారం- రూ.15/-

పుస్తకముల కొరకు : **తటవర్తి వీర రాఘవరావు**, తటవర్తివారి వీధి,
భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్: 9440309812,



## మరణించిన తరువాత జరిగేది తెలుసుకుంటే?

- నేను మరణించను, నాకు చావు లేదన్నది స్పష్టంగా అర్థమవుతుంది.
- "తాను దేహం కాదు ఆత్మ అని తెలుస్తుంది".
- "సమయాన్ని పూర్తిగా ఆత్మ లాభం కోసం వినియోగిస్తారు".
- "భూమ్మీద ఈ జీవితం చాలా స్వల్పం అన్నది అర్థమవుతుంది".
- "తాను చేసిన కర్మలను బట్టే తాను వెళ్ళే లోకాలు వుంటాయని తెలుస్తుంది".
- "దేహంకోసం చేసే చాలా ఖర్చులు వృధా అని తెలుస్తుంది".
- "తాను సంపాదించుకున్నవి ఏవీ మరణించిన తర్వాత కూడా రావని తెలుస్తుంది".
- "మీరు సంపాదించుకున్న జ్ఞానమే మీకు లాభిస్తుందని తెలుస్తుంది".
- "చనిపోయాక చేసే కర్మకాండల వల్ల ప్రయోజనం లేదని తెలుస్తుంది".
- "మీ జీవిత ప్రణాళిక ఏమిటో తెలుస్తుంది".
- "దేహ బంధువులకంటే ఆత్మ బంధువులతో గడపడానికే ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు"
- "ఈ జీవితం ఒక కల లాంటిది" అని తెలుస్తుంది.
- "ఈ ప్రపంచమంతా ఒక నాటక రంగం" అని అర్థమవుతుంది.

రూ.100/-

– తటవర్తి వీరరాఘవరావు